Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 9398191920.

సంపుటి : 01 సంచిక : 87 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ శుక్రవారం 28-3-2025 పేజీలు : 12 వెల : 2/-

- డ్రోన్ ఎగరవేస్తే డిటెన్షన్ సెల్‌లో పెట్టారు
- నక్సల్స్, ఐఎస్ఐ ఉగ్రవాదులు ఉండే సెల్‌లో వేశారు నా బిడ్డ లగ్గం ఉంటే..
- లగ్న పత్రిక కూడా రాసుకోనియ్యలేదు
- 16 రోజులు నిద్ర పోలేదు ఫామ్‌హౌస్‌ల కోసమే ప్రాజెక్టులు కట్టారు
- నిజ నిర్ధారణ కమిటీ వేద్దామా?
- బిఆర్ఎస్‌కు సిఎం సవాల్

# కక్ష సాధింపే ఉంటే మీరంతా జైలులోనే



2

హైదరాబాద్: గత 15 నెలల కాంగ్రెస్ ప్రభుత్వంలో కక్షసాధింపు చర్యలకు పాల్పడలేదని, మేం నిజంగా కక్ష సాధింపు చర్యలకు పాల్పడితే వాళ్లు అక్కడ కూర్చుని నోటికొచ్చినట్లు మాట్లాడేవారు కాదు, మీ కుటుంబమంతా చర్లపల్లి, చెంచల్‌గూడ జైల్లో ఉండేవారు కానీ, ఆ పని నేను చేయలేదు, ప్రజలు అధికారం ఇచ్చింది నా కక్ష తీర్చుకోవడానికి కాదని నేను విజ్ఞత ప్రదర్శించానని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలిపారు. నా మీద కక్ష చూపిన వారిని దేవుడే ఆసుపత్రిపాలు చేశాడు అని అన్నారు. గురువారం శాసనసభలో బిఆర్ఎస్ సభ్యుడు కె.టి.రామారావు కు సిఎం కౌంటర్ ఇస్తూ సలహాలు, సూచనలు ఎదుటివారికి ఇవ్వడానికే కానీ పాటించడానికి కాదు అన్నట్లుగా కెటిఆర్ వైఖరి ఉందన్నారు.

## భూముల వేలం ప్రక్రియను వెంటనే ఆపాలి: కిషన్ రెడ్డి



హైదరాబాద్: జిహెచ్ఎంసి పరిధిలో ప్రభుత్వ భూముల వేలం ప్రక్రియను వెంటనే ఆపాలని సిఎం రేవంత్ రెడ్డిని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కోరారు. తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి లేఖ రాశారు. రంగారెడ్డి జిల్లా కంచ గచ్చిబౌలిలో 400 ఎకరాల భూమిని వేలం వేయవద్దని సూచించారు. వనరుల పేరిట పర్యావరణాన్ని నాశనం చేయడం మంచిది కాదని హితువు పలికారు. హెచ్‌సియులో 400 ఎకరాల భూమిని జాతీయ ఉద్యానవనంగా ప్రకటించాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. జీవ వైవిధ్యంతో కూడిన ప్రాంతాన్ని కాంక్రీట్ జంగిల్‌లా మార్చవద్దని కిషన్ రెడ్డి కోరారు.

గతంలో ప్రభుత్వ భూముల విక్రయాన్ని రేవంత్ రెడ్డి వ్యతిరేకించిన విషయాన్ని కిషన్ రెడ్డి గుర్తు చేశారు.

## నేషనల్ హైవేలపై 1,000 రెస్టు హౌస్‌ల నిర్మాణం



న్యూఢిల్లీ: భారతదేశం అత్యంత వేగంగా పురోగమిస్తోందని, తన ప్రభుత్వం మూడవ పర్యాయం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఆవిర్భవించనున్నదని ప్రధాని నరేంద్ర మోడీ ప్రకటించారు. మరో రెండు, మూడు నెలల్లో సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి. శుక్రవారం నాడిక్కడ భారత్ బొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పోలో ప్రధాని మోడీ ప్రసంగిస్తూ ట్రకు, ట్యాక్సీ డ్రైవర్ల కోసం జాతీయ రహదారుల పొడవునా తొలి దశలో 1,000 అధునాతన విశ్రాంతి గృహాలను నిర్మిస్తామని ప్రకటించారు. 2014కు ముందు పదేళ్లలో సుమారు 12 కోట్ల వాహనాలు దేశంలో విక్రయించగా 2014 నుంచి ఇప్పటివరకు దేశంలో 21 కోట్లకు పైగా వాహనాల విక్రయాలు జరిగాయని ప్రధాని తెలిపారు. 2014కు ముందు దేశంలో సుమారు 2,000 ఎలెక్ట్రిక్ వాహనాలు విక్రయించగా గత పదేళ్లలో 12 లక్షల ఎలెక్ట్రిక్ వాహనాల విక్రయాలు జరిగాయని ఆయన చెప్పారు. పాసింజర్ వాహనాలలో దాదాపు 60 శాతం ప్రగతి నమోదైందని ఆయన చెప్పారు. మైలిక

మిగతా 2లో



## ప్రతీకార రాజకీయాలు తగదు

- మాపై కక్షతో రాష్ట్ర ప్రతిష్టను దెబ్బతీస్తున్న
- ప్రభుత్వం సిఎం రేవంత్ స్వాతంత్ర్య
- ఉద్యమంలో జైలుకు వెళ్లారా? తెలంగాణ
- ఉద్యమంలో నేను జైలుకు వెళ్లా జూబ్లీహిల్స్
- ప్యాలెస్‌పైకి ప్రైవేట్ వ్యక్తి డ్రోన్ పంపిస్తే మీరు
- ఊరుకుంటారా? రుణమాఫీపై రుజువుకు సిద్ధమా? సిఎంకు కెటిఆర్ సవాల్

హైదరాబాద్: ప్రతీకార రాజకీయాలతో రాష్ట్ర ప్రతిష్టతను ప్రభుత్వం దెబ్బతీస్తుందని బిఆర్ఎస్ ఎమ్మెల్యే కె.టి.రామారావు ఆరోపించారు. మీరు ఎన్నితిట్లు తిట్టినా మాకు ఏమికాదు, మీ తిట్లు మాకు అశీర్వాదాలు, మీరు ఎంత మాట్లాడితే మాకు అంత మంచిది అని అన్నారు. ఆయన స్వాతంత్ర ఉద్యమం చేసి జైలుకు పోయిండా, మేము పోలేదా, తెలంగాణ ఉద్యమంలో వరంగల్ జైలుకు మేము కూడా పోయామని కెటిఆర్ తెలిపారు. జూబ్లీహిల్స్ ప్యాలేస్ మీదికి ప్రైవేటు వ్యక్తి డ్రోన్ పంపిస్తే మీరు ఊరుకుంటారా? అక్కడ మీ బిడ్డనో, భార్యనో ఫోటో తీస్తే ఊరుకుంటారా.. ఎవరింట్ల పడితే వారిట్ల పడతా జోరపడుతా, నా ఇష్టం ఉన్నట్లు జేస్తా అం టే ఊరుకుంటారా? అరాచకం చేస్తా అంటే ఊరుకుంటారా ? ఇది పద్ధతేనా అని కెటిఆర్ నిలదీశారు. మీకాడికి వచ్చేవరకు కుటుంబాలు, మీకే భార్యాపిల్లలు, వేరేవాళ్ళకు లేరా భార్యాపిల్లలు, ఆనాడు మీరు ఇష్టం

మిగతా 2లో

## సిఎం రేవంత్‌కు టిఫిన్ బాక్సు ఇచ్చిన కొండా సురేఖ

హైదరాబాద్: తెలంగాణలో ఎవరూ ప్లాస్టిక్ వాడొద్దని పర్యావరణాన్ని నష్టపరచొద్దని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు. అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క చేతుల మీదుగా ప్లాస్టిక్ వినియోగం ప్రమాద ఘంటికలు పుస్తకాన్ని గురువారం ఆవిష్కరించారు. పర్యావరణ పరిరక్షణకు సే నో టూ ప్లాస్టిక్ నినాదాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్ళాలని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ శాసనసభ సభ్యులు, శాసనమండలి సభ్యులకు జూట్ బ్యాగు, పుస్తకం, కాపర్ బాటిల్, స్టీల్ టిఫిన్ బాక్సు, బట్ట సంచులను మంత్రి కొండా సురేఖ అందజేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖతో పాటు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు(పిసిబి) మెంబర్ సెక్రటరీ గుగులోత్ రవి ఉన్నారు. ఈ సందర్భంగా సురేఖ మాట్లాడుతూ%ొ% ప్రతి సంవత్సరం 5,00,000,00,00,000 (5 లక్షల కోట్లు) కంటే ఎక్కువ ప్లాస్టిక్ సంచులు వాడి పారేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి నిమిషం 10,00,000 (10 లక్షలు) వాటర్ బాటిళ్లు కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. ఇప్పటివరకు ప్రపంచవ్యాప్తంగా ఉత్పత్తి అయిన మొత్తం ప్లాస్టిక్ వ్యర్థాలు 630 కోట్ల టన్నులు అని, వీటిలో 79 శాతం ప్లాస్టిక్ వ్యర్థాలను సముద్రాలు, నీటి వనరులలో పారేస్తున్నారని పేర్కొన్నారు. మిగిలిన 12 శాతం ప్లాస్టిక్ వ్యర్థాలు భూమిపై



వదిలేస్తున్నారని, 9 శాతం మాత్రమే రీసైకిల్ చేయబడుతున్నాయని వివరించారు. ఈ ప్లాస్టిక్ వ్యర్థాలు మన కాల్వలు, సరస్సులు, నదీ ప్రవాహాలను అడ్డుకుంటున్నాయని, మొక్కలు, వృక్షాలు, జంతు జలాన్ని పర్యావరణాన్ని నాశనం చేస్తున్నాయని చెప్పారు. ప్లాస్టిక్ వ్యర్థాలను కాల్చడం వల్ల కాన్సర్ కారక

మిగతా 2లో



## మీవన్నీ కోతలే

- ఘనం.. ఖర్చులు స్వల్పం
- భట్టి వాస్తవాలు చెబితే సిఎం బురిడీ కొట్టిస్తున్నారు
- సెంబ్లీలో బిఆర్ఎస్ ఎంఎల్ఏ హరీశ్‌రావు

హైదరాబాద్: బిఆర్ఎస్ హయాంలో అప్పు ఏటా 42 వేల కోట్లు మాత్రమే అని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏ డాదిలో చేసిన అప్పు 1 లక్షా 48 వేల కోట్లు అని బిఆర్ఎస్ ఎంఎల్ఏ హరీశ్‌రావు వెల్లడించారు. అసెంబ్లీలో గురువా రం రాత్రి ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడారు. రైతు భరోసాకు 15 వేల కోట్లు పెట్టారని, కేవలం 4500 కోట్లు ఖర్చు పెట్టారని చెప్పారు. అంటే 11వేల కోట్లు రైతు భరోసాలో కోత పెట్టారని ఆరోపించారు. రుణమాఫీకి బడ్జెట్‌లో 31 వేల కోట్లు ఇస్తామని చెప్పి, 20 వేల కోట్లు మాత్రమే ఇచ్చారని తెలిపారు. రుణమాఫీలో కూ డా ప్రభుత్వం రూ.11 వేల కోత పెట్టిందని పేర్కొన్నారు. ఫ సల్ భీమాకు 1300 కోట్లు పెట్టామని బడ్జెట్‌లో చెప్పారని, కానీ ఒక్క రూపాయి ఇవ్వలేదని అన్నారు. రైతులకే గత బడ్జెటట్‌లో 23 వేల కోట్లు కోతపెట్టి, రైతుల ఉసురు పోసుకున్నారని మండపడ్డారు. ఐదేండ్లలో లక్ష కోట్లకు కోత పెడతారని పేర్కొన్నారు. నియోజకవర్గానికి 3500 ఇండ్ల చొప్పున 4 లక్షల 50 వేల ఇండ్లు కడుతామని గత బడ్జెట్‌లో చెప్పారని, 22500 కోట్లలో

మిగతా 2లో



## ఉత్తర కొరియా మరో 3000 మంది సైనికులను రష్యాకు పంపింది: దక్షిణ కొరియా

హైదరాబాద్: ఉక్రెయిన్‌పై యుద్ధం చేస్తున్న రష్యాకు మద్దతుగా జనవరి, ఫిబ్రవరి నెలల్లో దాదాపు 3000 మంది సైనికులను ఉత్తర కొరియా పంపిందని దక్షిణ కొరియా మిలిటరీ గురువారం తన తాజా అంచనాలతో తెలిపింది. ఉత్తర కొరియా మరిన్ని క్షిపణులు, ఆయుధాలను, మందుగుండు సామాగ్రిని రష్యాకు పంపుతోందని కూడా ఆరోపించింది. కాగా పరిమిత కాల్పుల విరమణ విషయంలో రష్యా, ఉక్రెయిన్ ఇటీవల ఓ ఒప్పందానికి వచ్చాయి. అయితే అవి కాల్పుల విరమణను ఉల్లంఘిస్తున్నారంటూ పరస్పరం ఆరోపణలు చేసుకుంటున్నాయి. స్వల్ప శ్రేణి ఖండాంతర క్షిపణులు, 170 మిమీ. స్వయం చోదక హెూవిట్జర్లు, 240 మిమీ. మల్టీపుల్ రాకెట్ లాంఛర్లు 220 యూనిట్లను ఉత్తర కొరియా రష్యాకు

మిగతా 2లో

## రూ.10 లక్షల కోట్లతో నాలుగు లైన్లుగా 25 వేల కిమీ రోడ్లు : గడ్కరీ



దేశంలో 25 వేల కిలోమీటర్ల మేర రెండు లైన్ల జాతీయ రహదారులను నాలుగు లైన్లుగా మారుస్తామని కేంద్ర ఉపరితల రవాణాశాఖ మంత్రి నితిన్ గడ్కరీ పేర్కొన్నారు. రూ.10 లక్షల కోట్లతో ఈ పనులు చేపడతామని, తద్వారా రోడ్డు ప్రమాదాలు గణనీయంగా తగ్గుముఖం పడతాయన్నారు. లోక్‌సభలో మాట్లాడుతూ రూ. 6 లక్షల కోట్లతో 16 వేల కిమీ జాతీయ రహదారులను ఆరు లైన్లుగా మార్చుతామన్నారు. 'వీటికి సంబంధించి డీపీఆర్‌లు సిద్ధమవుతున్నాయి. రెండేళ్లలో పనులు పూర్తవుతాయని భావిస్తున్నాం' అని చెప్పారు.మరోవైపు దేశంలో ఏటా 4.80 లక్షల ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని ఇటీవల గడ్కరీ వెల్లడించారు. వీటిలో 18 నుంచి 45 ఏళ్ల వయసు కలిగిన 1.88 లక్షల మంది ప్రాణాలు కోల్పోతున్నారని చెప్పారు. ఈ ప్రమాదాల కారణంగా దేశ జీడీపీ ఏటా 3 శాతం నష్టపోతోందన్నారు. 2030 నాటికి ఈ ప్రమాదాల సంఖ్యను సగానికి తగ్గించే లక్ష్యంతో ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. మోడీ ప్రభుత్వం

మిగతా 2లో

# కక్ష సాధింపే ఉంటే మీరంతా జైలులోనే

**డ్రోన్ ఎగురవేస్తే రూ.500 ఫైన్...**
ఎవరైనా డ్రోన్ ఎగురవేస్తే రూ.500 ఫైన్ వేస్తారు.. కానీ ఆనాడు వాళ్లు అధికారాన్ని అడ్డుపెట్టుకుని ఎంపీగా ఉన్న తనను అరెస్టు చేసి చర్లపల్లి జైలుకు పంపి నక్సలైట్లు ఉండే కాంపౌండ్‌లో 16 రోజుల పాటు డిటెన్షన్ సెల్‌లో పెట్టినా ఆకోపాన్ని దిగమింగుకుని పనిచేస్తున్నానని తెలిపారు.
కరుడు గట్టిన నేరస్తున్ని బంధించినట్లు ఒక పార్లమెంట్ సభ్యుడిగా ఉన్న నన్ను బంధించారు, ఒక చిన్న సెల్, పడుకునేందుకు అందులో గద్దె మాత్రమే ఉంది, అందులో రాత్రిపూట ట్యూబ్ లైట్ వెలుతురు దగ్గరకు లైటుపురుగుల కోసం పదికి మించి పెద్దపెద్ద బల్లులు వచ్చేవి ఆ పదహారు రోజులు నిద్రలేని రాత్రులు గడిపాను. ట్యూబ్‌లైట్ స్విచ్ బయట ఉండేది, ఆ పదహారు రోజులు పగటిపూట చెట్టుకింద పడుకున్నాను, ఇప్పుడు ముఖ్యమంత్రిగా హోం మంత్రిత్వశాఖ తన వద్దే ఉంది, మంత్రులు, ఎమ్మెల్యేలను ఆ జైలును చూపిస్తాను అని తెలిపారు. నా మీద కక్ష చూపిన వారిని దేవుడే ఆసుపత్రిపాలు చేశాడు అని సిఎం వ్యాఖ్యానించారు.

**లగ్నపత్రికకు అడ్డుపడ్డారు..**
నా బిడ్డ పెళ్లికి ముందు లగ్నపత్రిక రాసుకోవడానికి కూడా వెళ్లనీయకుండా అడ్డుకున్నారని, నా బిడ్డ పెండ్లికి మధ్యంతర బెయిల్‌పై వెళ్లి వచ్చానని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. రాజకీయ కక్ష సాధింపులంటే మీవి కదా ! అయినా నేను కక్షసాధింపు చర్యలకు పాల్పడలేదు, సొంతపార్టీ ఆఫీసులో కూలిపైసలు ఇచ్చి కిరాయి మనుషులతో నా మీద బూతులు మాట్లాడించి రికార్డు చేయించి ప్రసారం చేయించారు, చెంపలు పగులగొట్టే శక్తి ఉన్నా నేను సంయమనం పాటించాను, ముఖ్యమంత్రిగా నాకు విశేష అధికారాలు ఉన్నాయి. ఎవరివి కక్ష సాధింపు చర్యలో తెలంగాణ సమాజం ఇదంతా గమనిస్తోందని అన్నారు. కేటీఆర్, కేసీఆర్‌కు జైలులో డబుల్‌బెడ్‌రూమ్ ఇల్లు కట్టించి ఇస్తానని ఎన్నికల సమయంలో ప్రజలకుల హామీ కూడా ఇచ్చానని, దానికి ఇప్పటి వరకు నెరవేర్చలేదు, ఆహామీని కూడా అమలుచేసేందుకు సమయం వస్తుందని తెలిపారు. కేటీఆర్, కేసీఆర్‌ను జైలులో వేయాలని చాలామంది మమ్మల్ని అడుగుతున్నారని అన్నారని తెలిపారు.
డీలిమిటేషన్‌పై కేంద్ర ప్రభు త్వం రాష్ట్రాల అభిప్రాయాలు తీసుకోకపోవడాన్ని అసెంబ్లీ తీ వ్రంగా ఖండిస్తోందని సిఎం రేవంత్‌రెడ్డి అన్నారు. డీలిమిటేషన్ సౌత్‌కు లిమిటేషన్‌గా మారే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. 1971 నుంచి జనాభా నియంత్ర ణ విధానాలను దక్షిణాది రాష్ట్రాలు సమర్థవంతంగా అమలు చేశాయని, కానీ ఉత్తరాది రాష్ట్రాల్లో జనాభా నియంత్రణ జరగలేదని ఆయన ఆరోపించారు. నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియలో లోక్‌సభ సీట్ల సంఖ్యను యధాతథంగా కొనసాగించడంతో పాటు రాష్ట్రాన్ని యూనిట్‌గా తీసుకొని ప్ర స్తుత సరిహద్దులను మార్పు చేయాలని కోరుతూ ముఖ్యమం త్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన తీర్మానాన్ని శాసనసభ గురువా రం ఆమోదించింది.
డీలిమిటేషన్ అమల్లోకి వస్తే ప్రజలకు కలిగే నష్టాలను అసెంబ్లీ వేదికగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ సందర్భంగా వెల్లడించారు. సిఎం రేవంత్‌రెడ్డి మాట్లాడు తూ రాష్ట్రాల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా కేంద్రం ఇష్టానుసారంగా డీలిమిటేషన్ విధానంపై నిర్ణయం తీసుకుంటుందని, దీనిని దక్షిణాది రాష్ట్రాలు తొలినుంచి తీ వ్రంగా వ్యతిరేకిస్తూ వస్తున్నాయని ఆయన అన్నారు. మొద ట ఈ అంశంపై తమిళనాడు సిఎం స్టాలిన్ పోరాటం మొదలుపెట్టారని ఆయన తెలిపారు. డీలిమిటేషన్‌పై నష్టాన్ని ఇం దిరాగాంధీ 50 ఏళ్ల క్రితమే గుర్తించారని, దీంతో రాష్ట్రాలకు అంతరం రావొద్దన్న ఉద్దేశ్యంతో మాజీ ప్రధాని ఇందిర రా జ్యాంగ సవరణ చేశారని, వాజ్‌పేయి కూడా పునర్విభజనను 25 ఏళ్లు వాయిదా వేశారని ముఖ్యమంత్రి రేవంత్ తెలిపారు.
జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన చేయాలన్న ఆలోచన సరికాదని సిఎం సూచించారు. కేంద్రమే దీనిపై నిర్ణయం తీసుకోలేదని కేంద్ర మంత్రి అంటున్నారని, అందులో భాగంగా కేంద్రానికి తెలంగాణ సభ నుంచి తీర్మానం చేసి పంపాలని నిర్ణయం తీసుకున్నామని సిఎం రేవంత్ తెలిపారు.
డీలిమిటేషన్‌పై కేంద్ర మంత్రుల వాదనలు అర్థరహితమని సిఎం అన్నారు. లోక్‌సభలో సౌత్ రాష్ట్రాల ప్రాతినిధ్యం 24 శాతంగా ఉందని, డీలిమిటేషన్ చేస్తే సౌత్ రాష్ట్రాల ప్రాతినిధ్యం 19 శాతానికి చేరుతుందని ఆయన తెలిపారు. 24 శాతం ఎంపిలున్న సౌత్ కేంద్రానికి 36 శాతం పన్నులు కడుతుందని అయినా మనకు దక్కేది తక్కువ అని ఆయన వాపోయారు.
కేంద్రానికి మనం ఒక్క రూపాయి చెల్లిస్తే మనకు 40 పైసలే చెల్లిస్తుందని, బీహార్ కేంద్రానికి ఒక్క రూపాయి చెల్లిస్తే 6 రూపాయలు ఇస్తోందని ఆయన అన్నారు. మనకు జరిగే అన్యాయంపై కేంద్రంతో కలిసి పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు.
డీలిమిటేషన్ అనేది లిమిటేషన్ ఫర్ సౌత్ గా మారుతుందని, డీలిమిటేషన్‌తో సౌత్ రాష్ట్రాల హక్కులు కోల్పోయే ప్రమాదం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధాని మోడీ సౌత్‌కు జరిగే అన్యాయాన్ని గుర్తించడం లేదని ఆయన వాపోయారు.

**తాజా జనాభా లెక్కలకు అనుగుణంగా సీట్లను పెంచాలి..**
నియోజకవర్గాల పునర్విభజనకు సంబంధించిన కసరత్తు పారదర్శకంగా ఉండాలని, అన్ని రాష్ట్రాలు, రాజకీయ పార్టీలతో సంప్రదింపులు జరపాలని ఈ తీర్మానంలో సిఎం కోరారు. కేంద్ర ప్రభుత్వానికి తమ అభిమతాన్ని తెలియజేయాలన్న ఉద్దేశంతో శాసనసభ
తీర్మానం ప్రతిపాదించినట్టు ముఖ్యమంత్రి వివరించారు. అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు, అన్ని రాజకీయ పార్టీలు, భాగస్వామ్య పక్షాలతో విస్తృతమైన సంప్రదింపుల తర్వాత పునర్విభజన కసరత్తును కేంద్రం పారదర్శకంగా చేపట్టాలని ఆయన సూచించారు. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా జనాభా నియంత్రణ కార్యక్రమాన్ని సమర్ధవంతంగా అమలు చేసిన రాష్ట్రాలకు జనాభా ఒక్కటే ప్రామాణికం కాకూడదని, పార్లమెంట్ సీట్ల సంఖ్యను కూడా యధాతథంగా కొనసాగించాలని ఆయన సూచించారు. తాజా జనాభా లెక్కలకు అనుగుణంగా ఎస్సీ, ఎస్టీ సీట్లను పెంచాలని, మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలని ఆయన సూచించారు.

**119 నుంచి 153 అసెంబ్లీ నియోజకవర్గాలకు పెంచాలి**
ప్రాతినిథ్య ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి, తాజా జనాభా లెక్కల ప్రకారం, ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం- 2014లో నిర్దేశించిన మేరకు తెలంగాణలో ప్రస్తుతం ఉన్న 119 అసెంబ్లీ నియోజకవర్గాలను 153 వరకు తక్షణమే పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. అందుకు అవసరమైన రాజ్యాంగ సవరణలను ప్రవేశ పెట్టాలని ఆయన కేంద్రాన్ని కోరారు. 2026 జనాభా లెక్కల ప్రకారం పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన చేయవద్దని ప్రతిపాదిత నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ వల్ల దక్షిణాది రాష్ట్రాలకు నష్టం వాటిల్లుతుందని ఆయన తెలిపారు. పునర్విభజన కోసం గతంలో అనుసరించిన విధానాలను సభలో ఆయన వివరించారు. జమ్మూ కశ్మీర్ రాష్ట్రంలో నియోజకవర్గాల పునర్విభజన చేసిన తీరు, సిక్కింలో జరిగిన ప్రక్రియ గురించి సిఎం రేవంత్ పేర్కొన్నారు.
ప్రస్తుతం ప్రతిపాదిత పునర్విభజన దక్షిణాది రాష్ట్రాలకు ఏమాత్రం మంచిది కాదని, క్షేమకరం కాదని, అందుకే రాజకీయాలకు అతీతంగా ఈ తీర్మానం ప్రవేశపెట్టినట్టు ముఖ్యమంత్రి వివరించారు. పునర్విభజన శాపంగా మారకూడదని, జాతీయ జనాభా స్థిరీకరణ ఉద్దేశ్యంతో చేపట్టిన 42, 84, 87వ రాజ్యాంగ సవరణల లక్ష్యాలు ఇంకా నెరవేరలేదని ఆయన అన్నారు.
జనాభా నియంత్రణ అమలు చేయటం ద్వారా జనాభా వాటా తగ్గిన రాష్ట్రాలు నష్టపోకూడదని ఆయన పేర్కొన్నారు. రాజ కీయాలకు అతీతంగా ఈ తీర్మానానికి ఆమోదం తెలపాలని, రాజకీయ ప్రయోజనాలు వదులుకోవడానికి సిద్ధంగా లేమని ఆయన తెలిపారు. మనందరం కలిసికట్టుగా ఉన్నామన్న సంకేతాన్ని కేంద్రానికి పంపాలని, సీట్లు తగ్గితే సౌత్ మద్దతు లేకుండానే కేంద్రంలో ప్రభుత్వం ఏర్పడుతుం దని ఆయన పేర్కొన్నారు. కర్ణాటక, ఎపి, కేరళ, పుదుచ్చేరి, తమిళనాడులో అన్ని సంఘాలతో చర్చలు జరిపామని సిఎం తెలిపారు.

# మీవన్నీ కోతలే

ఒక్క రూపాయి ఖర్చు పెట్టలేదని ఆరోపించారు. దీన్ని బట్టి చూస్తే ఎస్‌సి, ఎస్‌టి, బిసిలకు 22,500 కోట్లు నష్టం చేశారని వ్యాఖ్యానించారు. మైనారిటీలకు 3000 కోట్ల బడ్జెట్ పెట్టారని, ఇచ్చింది 1100 కోట్లు మాత్రమే అని, 1900 కోట్లు కోత పెట్టారని అన్నారు. ఎస్‌సి,ఎస్‌టి సబ్ ప్లాన్‌లో కూడా 60 శాతానికి మించి ఖర్చు పెట్టలేదని పేర్కొన్నారు.
వానకాలం ఇవ్వాల్సిన రైతుబంధు 8 వేల కోట్లు ఎగ్గొట్టారని, యాసంగిలో 8వేల కోట్లు ఇవ్వాల్సి ఉంటే 3500 కోట్లు ఇచ్చి, 4500 కోట్లు ఎగ్గొట్టారని చెప్పారు. అంటే 8+4 = 12 వేల కోట్ల రూపాయలు రైతుభరోసా ఎగ్గొట్టారని, అవే డబ్బులు రుణమాఫీలో కలిపారని ఆరోపించారు. 20 వేల కోట్లలో 12 వేల కోట్లు తీసేస్తే, ప్రభుత్వం ఇచ్చిన రుణమాఫీ కేవలం 8 వేల కోట్లు మాత్రమే అని, చెప్పింది 31 వేల కోట్లు.. చేసింది 8 వేల కోట్లు అని పేర్కొన్నారు.

**సిఎం చెప్పింది తప్పు అని చెప్పినందుకు భట్టికి ధన్యవాదాలు**
16 నెలల కాంగ్రెస్ పాలనా కాలంలో అప్పులు కట్టడానికి 88,564 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టామని మంత్రి భట్టి విక్రమార్క 7 గంటల 44 నిమిషాలకు చెప్పారని, సిఎం రేవంత్‌రెడ్డి ఇదే విషయమై 3.58 నిమిషాలు అసెంబ్లీలో ఏం చెప్పారని తెలిపారు. తాము 1,53,359 కోట్లు అప్పులు, మిత్తీల కింద చెల్లించామని చెప్పారని, అంటే నాలుగు గంటల్లోనే ఎంత మారిపోయిందో చూడాలని కోరారు. భట్టి విక్రమార్క ఆర్థిక శాఖ మంత్రిగా వాస్తవం చెప్పారని, సిఎం బురిడీ కొట్టించి కార్పొరేషన్ అప్పులు కూడా కలిపి చెప్పారని విమర్శించారు.అసెంబ్లీలో పెట్టిన కాగ్ రిపోర్టు 12వ పేజీలో కూడా అదే చెప్పారని వివరించారు. మొత్తానికి సిఎం చెప్పింది తప్పు అని భట్టి విక్రమార్క చెప్పినందుకు హరీశ్‌రావు ధన్యవాదాలు తెలిపారు.
ఫామ్ బీ -5 ప్రకారం, కాగ్ రిపోర్టు ప్రకారంగా బిఆర్‌ఎస్ హయాంలో చేసిన అప్పు 5 లక్షల 17 వేల కోట్లు అని తేలిందని, అందులో ప్రభుత్వం కట్టని కార్పొరేషన్ అప్పులు, గత ప్రభుత్వ అప్పులు తీసేస్తే 4 లక్షల 18 వేల 284 కోట్లు మాత్రమే (ఎప్‌ఆర్బీఎం, కాళేశ్వరం, మిషన్ భగీరథ కలిపి) అని తెలిపారు. మంత్రి భట్టి విక్రమార్క పెట్టిన బడ్జెట్ ప్రకారం చూసినా అప్పు 4,22,674 కోట్లు మాత్రమే తెలిపారు.

# బీ అలర్ట్.. హైదరాబాద్‌లో సాయంత్రం 4 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు

**హైదరాబాద్ :** రంజాన్ మాసంలో ఇవాళే చివరి శుక్రవారం. ఈ నేపథ్యంలో చార్మినార్ వద్ద ఉన్న మక్కా మసీదులో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించనున్నారు. ఈ ప్రార్థనలకు భారీ సంఖ్యలో ముస్లింలు హాజరు కానున్నారు. చార్మినార్ నుంచి మదీనా వరకు ముస్లింలు ప్రార్థన కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఈ క్రమంలో చార్మి నార్, మదీనా, శాలిబండ పరిసర ప్రాంతాల్లో పోలీసులు ట్రాఫిక్ ఆంక్షలు విధించారు. శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉంటాయని పోలీసులు తెలిపారు. వాహనదారులు సహకరించాలని కోరారు.

**ట్రాఫిక్ ఆంక్షలు ఇలా..**
నాగుల్‌చింత, శాలిబండ వైపు నుంచి చార్మినార్ వచ్చే వాహనాలను హిమ్మత్‌పురా జంక్షన్ వద్ద మళ్లించి హరిబౌలి, వోల్గా హోటల్ టీ జంక్షన్ వైపు మళ్లించనున్నారు.చౌక్ మైదాన్ నుంచి చార్మినార్ వైపునకు వచ్చే వాహనాలను కోట్ల అలిజా లేదా మొఘల్‌పురా వద్ద మళ్లించనున్నారు.మూసాబౌలి నుంచి చార్మినార్ వైపునకు వచ్చే వాహనాలను మోతిగల్లీ వద్ద మళ్లించి ఖిలావత్ గ్రౌండ్, రాజేశ్ మెడికల్ హాల్, ఫతే దర్వాజా రోడ్డు వైపు మళ్లించనున్నారు.
ఈతేబర్ చౌక్ పరిసర ప్రాంతాల నుంచి గుల్జార్ హౌజ్‌కు వచ్చే




వాహనాలను మండి మీరాలం మార్కెట్ లేదా బీబీ బజార్ వైపు మళ్లించనున్నారు.

**పార్కింగ్ ప్రదేశాలు ఇవే..**
గుల్జార్ ఫంక్షన్ హాల్ – మదీనా, పత్తర్‌ఘటి వైపు నుంచి వచ్చే వారు గుల్జార్ ఫంక్షన్ హాల్ వద్ద తమ వాహనాలను పార్కింగ్ చేసుకోవాలి. ముఫీద్ ఉల్ ఆనం గ్రౌండ్ పార్కింగ్ -యాకుత్‌పురా, నూర్‌ఖాన్ బజార్, తలాబ్ కట్టా, డబీర్‌పురా నుంచి వచ్చే వారు ముఫీద్ ఉల్ ఆనం గ్రౌండ్‌లో పార్కింగ్ చేసుకోవాలి.
చార్మినార్ బస్సు టెర్మినల్ పార్కింగ్ - చాంద్రయణగుట్ట, ఫలక్‌నుమా నుంచి వచ్చే వారు చార్మినార్ బస్సు టెర్మినల్ వద్ద వాహనాలు పార్కింగ్ చేసుకోవాలి. ఏయూ హాస్పిటల్ పార్కింగ్– సంతోష్ నగర్, తలాబ్ కట్ట, మోఘల్‌పుర నుంచి వచ్చే వారు ఏయూ హాస్పిటల్ పార్కింగ్‌లో వాహనాలను నిలుపుకోవాలి.ఖిలావత్ గ్రౌండ్ పార్కింగ్ - మిస్రిగంజ్, ఫతే దర్వాజా, హుస్సేనీ ఆలం, పురానాపూల్ నుంచి వచ్చే వారు.. ఖిలావత్ గ్రౌండ్‌లో తమ వాహనాలను పార్కింగ్ చేసుకోవాలి.

**ఆర్టీసీ బస్సుల మళ్లింపు..**
చార్మినార్‌కు వైపునకు వెళ్లే బస్సులను అఫ్జల్‌గంజ్ వరకే అనుమతించనున్నారు. ఇక జిల్లాలకు వెళ్లే ఆర్టీసీ బస్సులను నయాపూల్ మీదుగా అనుమతించనున్నారు.
ఎంజీబీఎస్ నుంచి మదీనా మీదుగా జిల్లాలకు వెళ్లే ఆర్టీసీ బస్సులను.. చాదర్‌ఘాట్ రోటరీ, నల్లగొండ ఎక్స్ రోడ్, చంచల్‌గూడ, సైదాబాద్ టీ జంక్షన్, ఐఎస్ సదన్, డీఎంఆర్‌ఎల్ జంక్షన్, మిధాని జంక్షన్, ఎంబీఎన్‌ఆర్ ఫ్లై ఓవర్, బండ్లగూడ మీదుగా ఆరాంఘర్ వైపునకు అనుమతించనున్నారు.

# నకిలీ డాక్టర్లు..అర్హత లేకున్నా వైద్య సేవలు

- పేదల ప్రాణాలతో చెలగాటం
- 400 మందిపై కేసు నమోదు
- దాడులు నిర్వహిస్తున్న టీజీఎంసీ
- అయినా తీరు మారని వైనం

ప్రస్తుత సమాజంలో తెల్లకోటు దొంగలు అధికమవుతున్నారు. కనీస అర్హత లేకున్నా నాడీ పట్టి కాసులు గుంజుతుండ్రు. ప్రస్తుత రోజుల్లో వైద్యం మరింత ఖిరం కావడంతో వృత్తిపేరు చెప్పుకొని నకిలీ దందాకు తెరలేపారు. వైద్యాన్ని వ్యాపారంగా మార్చి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. తెలంగాణ మెడికల్ కౌన్సిల్ వరుస దాడులు చేసినా, కేసులు పెట్టినా బెదరకుండా దాందా సాగిస్తూ, అమాయకుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు.

**ఎన్ఎంసీ అనుమతిస్తేనే..** %ఇటీవల కాలంలో హైదరాబాద్ ప్రాంతంలోని జీడిమెట్ల, మియాపూర్, దుండిగల్, ఎల్బీనగర్, సరూర్‌నగర్, రామంతాపూర్, బీరప్పగూడ, ఉప్పల్, చింతల్, షాపూర్, ఐడీపీఎల్ మొదలైన ప్రాంతాల్లో తెలంగాణ మెడికల్ కౌన్సిల్ దాడులు నిర్వహించి నకిలీ వైద్యులను గుర్తించి కేసులు పెట్టారు. కేవలం ఫిబ్రవరి నెలలోనే జీడిమెట్ల, మియాపూర్ ప్రాంతాల్లోనే 10మంది నకిలీ వైద్యులపై కేసులు పెట్టారు. వీళ్లంతా కూడా ఫేక్ ధ్రువపత్రాలతో అర్హత లేని చదువులతో వైద్య రంగంలోకి ప్రవేశించారు. వాస్తవానికి మనదేశంలో వైద్యసేవలందించాలంటే కచ్చితంగా నేషనల్ మెడికల్ కమిషన్(ఎన్ఎంసీ)అనుమతులు తప్పనిసరిగా ఉండాలి. కచ్చితంగా వైద్యుడుకాదలచినవారు ఎన్ఎంసీ గుర్తింపు పొందిన మెడికల్ కళాశాలనుంచి ఎంబీబీఎస్ పూర్తిచేయాలి. విదేశాల్లో ఎంబీబీఎస్ చేసినవారంతా ఫారెన్ మెడికల్ గ్రాడ్యుయేట్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించాలి.
ఆ తరువాత ఏడాది పాటు కండీషనల్ ఇంటర్న్‌షిప్ తప్పనిసరిగా చేయాలి. ఎన్ఎంసీ లేదా ఎస్ఎంసీలో ప్రాక్టిస్ చేయాలంటే రిజిస్ట్రేషన్( డీఆర్ఎన్) తప్పనిసరిగా చేసుకోవాలి. అప్పుడే ప్రజలకు వైద్యం అందిచేందుకు అర్హత లభిస్తుంది. కానీ అవేవి పట్టించుకోవకుండా ప్రస్తుతం ఎవరు పడితే వారే డాక్టర్లమంటూ చెప్పుకు తిరుగుతూ నకిలీవైద్యమం దిస్తున్నారు. మెడికల్ కౌన్సిల్ జాబితాలో సుమారు 50,000 మంది వైద్యులు మాత్రమే రిజిస్టర్ చేసుకున్నారు. బయట మాత్రం గల్లీకో ఆసుపత్రి మనకు దర్శనమిస్తుండటం గమనార్హం.



**చర్యల్లో వేగం పెంచాలి..** నకిలీ వైద్యుల కట్టడిలో తెలంగాణ మెడికల్ కౌన్సిల్ మరింత వేగం పెంచాల్సిన అవసరం ఉంది. సామాన్యులు ఫిర్యాదులు చేస్తే తప్ప మెడికల్ కౌన్సిల్ దాడులు నిర్వహించడంలేదనే వాదన వినిపిస్తుంది. కేసులు పెట్టినా, చాలా ప్రాంతాల్లో దొంగ చాటు వైద్యసేవలు సాగుతూనే ఉన్నాయి. మెడికల్ కౌన్సిల్ గత కొన్నినెలల నుంచి రాష్ట్ర వ్యాప్తంగా 400 మంది నకిలీ వైద్యులను గుర్తించి కేసులు పెట్టింది. ఇందులో అధికశాతం మంది రాజధాని సమీప ప్రాంతాల్లోనే ఉంటున్నారు. వీరు వైద్యం చేయడమేకాకుండా పేరుమోసిన పలు కార్పొరేట్ ఆసుపత్రులకు రిఫర్ చేస్తున్నారు. ఆ ఆసుత్రులిచ్చే కమీషన్లు తీసుకుంటూ వైద్యాన్ని వ్యాపారం చేస్తున్నారు. ఈ లెక్కప్రకారం కంటికి కనబడకుండా అర్హతలేని నకిలీలు ఎంతమంది ఉన్నారో చెప్పనక్కరలేదు. మెడికల్ కౌన్సిల్ దృష్టిసారించి చర్యలు వేగవంతం చేస్తేనే నాణ్యమైన వైద్యం సామాన్యులకు అందించిన వారవుతారు.

# నేషనల్ హైవేలపై 1,000 రెస్టు హౌస్‌ల నిర్మాణం

సదుపాయాల కల్పనా రంగంలో భారతదేశంలో సాధించిన అభివృద్ధిని గురించి కూడా ఆయన వివరించారు. సముద్రాలను, పర్వతాలను కూడా సవాలు చేస్తున్నామని, రికార్డు కాలంలో ఇంజనీరింగ్ అద్భుతాలను సృష్టిస్తున్నామని ఆయన చెప్పారు. అటల్ టన్నెల్ నుంచి అటల్ సేతు వరకు భారతదేశ మౌలిక సదుపాయాల అభివృద్ధి కొత్త రికార్డులను సృష్టిస్తోందని, గత పదేళ్లలో 75 కొత్త విమానాశ్రయాలు, దాదాపు 4 లక్షల గ్రామీణ రోడ్ల నిర్మాణం జరిగిందని ప్రధాని చెప్పారు. స్థానికంగా లభించే ముడి సరకులను ఉపయోగించి బ్యాటరీలను తయారుచేసేందుకు పరిశోధనలు చేయాలని ఆయన పరిశ్రమలకు పిలుపునిచ్చారు.

# సిఎం రేవంత్‌కు టిఫిన్ బాక్సు ఇచ్చిన కొండా సురేఖ

విషపూరిత వాయులు వెలువడుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. మైక్రో ప్లాస్టిక్‌లు జంతువులు, మానవ శరీరాల్లోకి చొరబడతాయని, అందుచేత ఎస్‌యుపి వద్దు%% సే నో టూ ఎస్‌యుపి నినాదంతో ముందుకు వెళ్ళాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ నిత్య జీవితంలో ఎస్‌యుపి వినియోగం పూర్తిగా నివారించి బయో డిగ్రెడబుల్ వస్తువులను వాడాలని కోరారు. ప్లాస్టిక్ కవర్లు నాన్ ఓవెన్ క్యారీ బ్యాగులు లాంటివి నివారించి జూట్, బట్ట సంచులను వాడాలని సూచించారు. జూట్ బ్యాగ్, బట్ట సంచులు, అలాగే ప్లాస్టిక్ బ్లాటిల్స్ వినియోగాన్ని నివారించి దానికి బదులుగా గ్లాస్ బాటిల్స్, స్టీల్ బాటిల్స్ ఉపయోగించాలని అన్నారు.

# ఉత్తర కొరియా మరో 3000 మంది సైనికులను రష్యాకు పంపింది: దక్షిణ కొరియా

అందించింది. అంతేకాక ఉక్రెయిన్‌తో పోరాడుతున్న రష్యాకు 11000 మిలిటరీ సిబ్బందిని కూడా ఉత్తర కొరియా అందించింది. 1950-53 కొరియా యుద్ధం తర్వాత ఇంత భారీ ఎత్తున ఉత్తర కొరియా పాల్గొనడం ఇదే మొదటిసారి. ఇదిలావుండగా డ్రోన్ల పనితీరుతో సంతృప్తి చెందిన ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్ మరిన్ని తయారు చేయడానికి ఆమోదం తెలిపారు. డ్రోన్లు, ఏఐకి ఆయన ప్రాధాన్యతను పెంచారు. ఆధునిక యుద్ధరీతికి అనుగుణంగా ఆయన తన సైన్యాన్ని తీర్చుదిద్దుతున్నారు అని కొరియన్ సెంట్రల్ న్యూస్ ఏజెన్సీ(కెసిఎన్ఏ) పేర్కొంది.

# ప్రతీకార రాజకీయాలు తగదు

ఉన్నట్లు మాట్లాడినప్పుడు, లేని రంకులు అంటగట్టినప్పుడు, ఇష్టమున్న సంబంధాలు మాట్లాడినప్పుడు లేవా నీతులు చివరకు మా ఇంట్లో మైనర్ పిల్లలను ఉద్దేశించి బూతులు మాట్లాడింది మీరు కాదా, మీరేదో సానుభూతి కోసం మాట్లాడితే సరిపోతదా అని అన్నారు.

**కోర్టులు రిమాండ్‌కు పంపిస్తాయి...**
జైలుకు ఎవరు పంపుతారు? ప్రభుత్వాలు కాదు, కోర్టు లు పంపుతాయి, కోర్టులో మీ లాయర్లు అడిగారు రిమాండ్‌కు పంపించవద్దని, కానీ కోర్టు మీరు రిమాండ్‌కు పోవాలని కోర్టు చెప్పింది. రిమాండ్‌కు పంపేది మీరు కాదు, మేము కాదు, కోర్టులు అనేది గుర్తించాలని ముఖ్యమంత్రికి సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హుంఖరిస్తున్నారు.
నేను అనుకుంటే అక్కడ ఎవ్వరూ మిగలరు అని మీరు ఏమి అనుకున్నా ఫరక్‌పడదూ.. మీరు ఏమిచేసుకున్నా ఫరక్ పడదూ, మీకు సిఎంపదవి శాశ్వతం అనుకుంటున్నారు కానీ, ఏదీ శాశ్వతం కాదు అని కెటిఆర్ ముఖ్యమంత్రికి హితవుపలికారు.

**సిఎంలో ఫ్రస్టేషన్..**
ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిలో ఫ్రస్టేషన్‌లో ఉన్నారు, సిఎంలో రాము, రెమో మాదిరిగా అపరిచితుడు కనిపిస్తున్నాడు, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను అరాచకం చేశారని అంటున్నారు, 14 ఏండ్లుగా ఆర్థిక శాఖలో రామకృష్ణరావు బడ్జెట్‌ను రూపొందిస్తున్నారు, మరి ఎందుకు అయన్నే కొనసాగిస్తున్నారని కెటిఆర్ ప్రశ్నించారు. రుణమాఫీపై కొడంగ

# రూ.10 లక్షల కోట్లతో నాలుగు లైన్లుగా 25 వేల కిమీ రోడ్లు : గడ్కరీ

జమ్ముకశ్మీర్, ఈశాన్య రాష్ట్రాలు, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ వంటి కొండ ప్రాంతాల్లో జాతీయ రహదార్ల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. జమ్ముకశ్మీర్‌లో రూ. 2 లక్షల కోట్లతో రోడ్డు పనులు జరుగుతున్నాయని, సులువుగా ప్రయాణం సాగేందుకు వీలుగా 105 సొరంగాలు నిర్మాణమవుతున్నాయని పేర్కొన్నారు. ఆసియా లోనే చాలా పొడవైన సొరంగం జీరో కన్నా తక్కువ ఉష్ణోగ్రత ఉండే జోజిలాలో నిర్మాణమవుతోందని, మొదట ఈ సొరంగం నిర్మాణానికి రూ.12,000 కోట్లు ఖర్చవుతాయని అంచనా వేయగా, ఇప్పుడు కేవలం రూ. 5500 కోట్ల తోనే నిర్మాణం పూర్తవుతోందని చెప్పారు. జమ్ము శ్రీనగర్ జాతీయ రహదారిలో 36 సొరంగాలు నిర్మాణం కానున్నాయని వీటిలో 22 సొరంగాలు నిర్మాణం పూర్తి కావస్తోందని తెలిపారు. ఇది పూర్తయితే జమ్ముశ్రీనగర్ జాతీయ రహదారి మధ్య ప్రయాణ సమయం మూడు నుంచి మూడున్నర గంటలకు తగ్గుతుందని, ప్రస్తుతం ఏడుగంటలు పడుతోందని తెలిపారు. ఢిల్లీ ఖాత్రా ఎక్స్‌ప్రెస్ వే పనుల పురోగతిని వివరిస్తూ ఈ మార్గంలో ప్రస్తుతం ప్రయాణానికి 12 గంటలు పడుతుండగా, పనులు పూర్తయితే సగానికి సమయం తగ్గుతుందన్నారు.

# జింక్ లోపం.. ఆరోగ్యానికి శాపం



రోగ నిరోధక శక్తి, ఆరోగ్యకరమైన జీవక్రియలు, గాయాలు మానడం, శరీర ఆరోగ్యానికి దోహదపడే మినరల్స్‌లో జింక్ ప్రధానమైంది. చాలామందికి తమలో జింక్ లోపం ఉన్నదనే సంగతి తెలియదు. దీన్ని పసిగట్టడానికి కొన్ని లక్షణాలను గమనించాలి.తరచుగా జలుబు, ఇన్ఫెక్షన్లు బాధిస్తున్నాయంటే జింక్ లోపం కావచ్చు. తెల్ల రక్తకణాల పనితీరును మెరుగుపరచడం ద్వారా శరీర రోగ నిరోధక శక్తిని జింక్ బలోపేతం చేస్తుంది. ఇది లోపిస్తే జబ్బుపడే అవకాశాలు ఎక్కువ.శరీరంలో కండరాలు, కణాల పెరుగుదలకు జింక్ అత్యవసరం. ఒకవేళ మీకు గాయాలు నెమ్మదిగా మానుతుంటే జింక్ లోపం వల్లేమో అని అనుమానించాలి. జింక్ స్థాయులు తక్కువగా ఉంటే శరీరంలో కొలాజెన్ అంతగా ఏర్పడదు. దీంతో చర్మం పూడుకుపోవడం ఆలస్యం అవుతుంది. గాయాలు మానడం మందగిస్తుంది.రుచి, వాసన గ్రాహకాలు సక్రమంగా పనిచేయడానికి జింక్ కీలకం. ఇది లోపిస్తే రుచి, వాసన గ్రాహకాలు స్పందించడం తగ్గుతుంది. తిండి రుచించడం లేదంటే జింక్ తక్కువగా ఉందనడానికి సంకేతం కావచ్చు. మాడుపై జుట్టు కుదుళ్ల ఆరోగ్యానికి జింక్ అండగా నిలుస్తుంది. దీని లోపం వల్ల వెంట్రుకల నిర్మాణం బలహీనపడుతుంది. జుట్టు రాలడం, పల్చబడటానికి దారితీస్తుంది. మామూలు కంటే ఎక్కువగా జుట్టు రాలిపోతుంటే భోజనంలో జింక్ అధికంగా లభించే పదార్థాలను చేర్చుకోవాలి. జింక్ లోపం వల్ల మొటిమలు, దద్దుర్లు లాంటి చర్మ సమస్యలు తలెత్తుతాయి. చర్మంలో ఇన్‌ఫ్లమేషన్, తైలం ఉత్పత్తిని జింక్ నియంత్రిస్తుంది. తగినంతగా అందకపోతే చర్మం మంటగా అనిపిస్తుంది. ఇన్ఫెక్షన్లు బాధిస్తాయి. గోళ్లపై తెల్లమచ్చలు జింక్ లోపానికి సంకేతాలు. కణాల ఉత్పత్తిలో జింక్ ప్రధానపాత్ర పోషిస్తుంది. తగినంతగా అందకపోతే గోళ్లు బలహీనపడతాయి. పాలిపోతాయి. పెరుగుదల నెమ్మదిస్తుంది. గోళ్లు తేలిగ్గా విరిగిపోతుంటే జింక్ తీసుకోవడం పెరగాలని అర్థం.మన రుచి, జీర్ణక్రియ, జీవక్రియల సామర్థ్యాలను జింక్ ప్రభావితం చేస్తుంది. ఇది లోపించినప్పుడు ఆకలి తగ్గుతుంది. కాలక్రమంలో అవాంఛనీయ బరువు తగ్గుదల, అలసట, పోషక లోపాలకు దారితీస్తుంది. ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది.శరీరంలో తగినన్ని జింక్ నిల్వలు ఉంటేనే మెదడు సరిగ్గా పనిచేస్తుంది. లోపిస్తే బైర్లు కమ్మినట్టు ఉంటుంది. ఏకాగ్రత కుదరదు. జ్ఞాపకశక్తి సమస్యలు వస్తాయి. న్యూరో ట్రాన్స్‌మిటర్ పనితీరులో జింక్ పాత్ర కూడా ఉంటుంది.

## అక్రమంగా ఏర్పాటు చేసిన డబ్బలను తొలగిస్తాం

## రోడ్డు భవనాల శాఖ డీఈ రవీందర్



సత్యమేవ జయతే/హత్నూర: సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం పరిధిలోని కాసాల 12 వార్డులో ప్రధాన రహదారి పక్కన ఫుట్ పాత్ పై అక్రమంగా ఏర్పాటు చేసిన దుకాణ డబ్బలను తొలగిస్తామని రోడ్డు భవనాల శాఖ డీఈ రవీందర్ యజమానులకు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు మధ్యలో డివైడర్ ఏర్పాటు చేసి ఫుట్ పాత్ పై నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన డబ్బల యజమానుదారులకు నోటీసులు పంచాయతీ కార్యదర్శి ద్వారా ఇచ్చి తొలగిస్తామని ఆయన అన్నారు. అసలు డబ్బల యజమాందారులు కాకుండా కిరాయిలకు ఇచ్చి డబ్బులు సొమ్ము చేసుకోవడం సరైనది కాదని డబ్బల ముంగట సూచిక బోర్డులు కూలర్లు ప్రయాణికులకు ఇబ్బందికరంగా ఏర్పాటు చేయడం ద్వారా యాక్సిడెంట్లు జరిగే ప్రమాదం ఉందని ఏది ఏమైనా అక్రమంగా ఏర్పాటు చేసిన డబ్బాలను తొలగిస్తామని ఆయన హెచ్చరించారు.

## మురుగునీటి సమస్యకు

## శాశ్వత పరిష్కారం చూపాలి



సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని బన్సీలాల్‌పేట్‌లోని బండమైసమ్మ నగర్, డి క్లాస్ సేవా సమితి అధ్యక్షుడు బి. మోహన్ రావు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కొన్ని రోజులుగా తరచూ డ్రైనేజీలు నిండిపోయి మురుగునీరు తాగునీటి పైప్‌లైన్‌లలో కలవడం వల్ల బస్తీ వాసులు రోగాల బారిన పడుతున్నారని పేర్కొన్నారు. ఈ సమస్యపై జలమండలి అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేశామన్నారు.

జలమండలి సిబ్బంది వచ్చి తాత్కాలిక చర్యలు తీసుకున్నప్పటికీ ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీల్లో మోరీలు నిండిపోయి డ్రైనేజీ నీళ్లు ఇళ్లల్లోకి వస్తున్నాయన్నారు. తాగునీరు పట్టుకోవాలంటే మహిళలు భయపడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం బస్తీ కమిటీ నాయకులు రంగారావు, జగదీష్ సమస్య ఉన్న ఇళ్లల్లోకి వెళ్లి పరిశీలించారు. జలమండలి అధికారులు వెంటనే స్పందించి శాశ్వత పరిష్కార చర్యలు తీసుకోవాలన్నారు.

## కర్ణాటకలో పాల ధరలు పెంపు.. లీటరుపై

## ఎంతంటే..?




సత్యమేవ జయతే – కర్ణాటక కర్ణాటక : కర్ణాటక ప్రభుత్వం ప్రజలకు షాకిచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా నందిని పాల ధరలను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. లీటరుపై ఏకంగా రూ.4 పెంచుతున్నట్లు ప్రకటించింది. కర్ణాటక మిల్క్ ఫెడరేషన్ , రైతు సంఘాల డిమాండ్ మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు సిద్ధరామయ్య ప్రభుత్వం తెలిపింది. కాగా, పాల ధరలను లీటరుపై రూ.5 పెంచాలని ప్రతిపాదన రాగా.. ప్రభుత్వం లీటరుపై 4 పెంచాలని నిర్ణయించింది. ప్రభుత్వ నిర్ణయంతో రూ.44గా ఉన్న ఒక లీటరు నందిని పాల ప్యాకెట్ ధర రూ.48కి పెరగనుంది.

కాగా, నందిని పాల ధరలను కేఎమ్ఎఫ్ ఏటా పెంచుతూ వస్తున్న విషయం తెలిసిందే. చివరిసారిగా జూన్ 2024లో నందిని పాల ధరలను పెంచిన విషయం తెలిసిందే. అప్పుడు లీటరుపై రూ.2 పెంచింది. అంతకు ముందు జులై 2023లో నందిని పాల ధరలను లీటరుపై రూ.3 పెంచింది. ఇప్పుడే ఏకంగా రూ.4 పెంచుతూ ప్రభుత్వం నిర్ణయించడం గమనార్హం.

ఇక కాఫీ బ్రూవర్ల సంఘం ఇటీవలే మార్చి నాటికి కాఫీ పౌడర్ ధరలను కిలోకు రూ.200 పెంచనున్నట్లు ప్రకటించింది. ఇక బీయంటీసీ బస్సులు, నమ్మ మెట్రో టికెట్ ఛార్జీలు పెరిగాయి. దీనికి తోడు రాష్ట్ర ప్రభుత్వం నీటి సుంకాన్ని పెంచేందుకు పరిశీలన చేస్తోంది. ఇంతలో, విద్యుత్తు వినియోగదారులపై భారం పడనున్నది. ఏప్రిల్ 1 నుంచి ప్రతి యూనిట్‌కు అదనంగా 36 పైసల చొప్పున సర్‌చార్జి చెల్లించాల్సి ఉంటుంది. ప్రభుత్వం చెల్లించాల్సిన పెన్షన్, గ్రాట్యుటీ(పీ అండ్ జీ) వాటాను విద్యుత్తు వినియోగదారుల నుంచి రాబట్టాలని విద్యుత్తు సరఫరా కంపెనీలను (ఎస్కామ్స్) కర్ణాటక విద్యుత్తు నియంత్రణ కమిషన్(కేఈఆర్సీ) ఆదేశించిన దరిమిలా ఈ నిర్ణయం వెలువడింది. ఇలా.. నిత్యావసర వస్తువుల నుంచి నీరు, బస్సు ఛార్జీలు, విద్యుత్ ఛార్జీల పెరుగుదలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న క్రమంలో పాల ధరలు పెంపు మరింత భారం కానుంది.

# స్పామ్ కాల్స్‌కు చెక్.. 'ట్రూకాలర్' అవసరం ఇక తీరిపోయినట్టే!

న్యూఢిల్లీ : కాలర్ ఐడీ సదుపాయాన్ని తీసుకొస్తున్న సర్వీస్ ప్రొవైడర్లుతొలుత సేమ్ నెట్‌వర్క్ మధ్య కాలర్ ఐడీ సదుపాయం రంగం సిద్ధం చేస్తున్న జియో, ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియా 'ట్రూ కాలర్' వంటి థర్డ్ పార్టీ యాప్ అవసరం లేకుండానే మోసపూరిత, అవాంఛిత (స్పామ్) కాల్స్‌కు అడ్డుకట్ట వేసేందుకు టెలికం నియంత్రణ సంస్థ ట్రాయ్ నడుం బిగించింది. ట్రాయ్ తీసుకున్న చర్యలతో ఇకపై ఆయా టెలికం సంస్థలే కాలర్ ఐడీ సేవలను తీసుకురానున్నాయి. అంటే ఎవరైనా కాల్ చేసినప్పుడు ఎలాంటి యాప్ సాయం లేకుండానే స్క్రీన్‌పై కాలర్ పేరు కనిపిస్తుంది. ఇందుకోసం జియో, ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియా




కంపెనీలు రంగం సిద్ధం చేశాయి. ఇందులో భాగంగా హెచ్‌పీ, డెల్, ఎరిక్‌సన్, నోకియా వంటి సంస్థలతో ఒప్పందం చేసుకుంటున్నాయి.దశల వారీగా ఈ సేవలు అందుబాటులోకి రానుండగా, తొలుత ఏ నెట్‌వర్క్ యూజర్‌కు అదే నెట్‌వర్క్ నుంచి వచ్చే కాల్స్‌కు మాత్రమే ఈ సేవలు అందుబాటులోకి రానున్నాయి. జియో యూజర్‌కు ఎయిర్‌టెల్ నుంచి కానీ, వొడాఫోన్ నుంచి కానీ వచ్చే కాల్స్‌కు ఇది వర్తించదు. అయితే, టెలికం కంపెనీలు తమ వద్ద ఉన్న సమాచారాన్ని పరస్పరం పంచుకునేందుకు అంగీకరిస్తే అప్పుడు ఏ నెట్‌వర్క్ నుంచి ఎవరు ఫోన్ చేసినా కాలర్ ఐడీ సదుపాయం అందుబాటులోకి వస్తుంది. ఈ సేవలు అందుబాటులోకి వస్తే స్పామ్ కాల్స్‌కు చెక్ పడినట్టే.

# సీఎంవో కొత్త డైవర్షన్ డ్రామా.. కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతిని ప్రశ్నిస్తున్నందునే కత్తిగట్టిన రేవంత్ సర్కారు: కొణతం దిలీప్

**వ్యక్తిగత విదేశీ పర్యటనకు 18 కోట్ల ప్రభుత్వ సొమ్ము ఖర్చు చేశాననడం పచ్చి అబద్ధం**

**- ఆయా మీడియాలకు డిఫమేషన్ నోటీసులిస్త**

**- నాటి ఐటీ మంత్రి కేటీఆర్ బృందంతో కలిపి డిజిటల్ మీడియా డైరెక్టర్‌గా విదేశాలకు వెళ్లాం**

**- పర్యటనల ఖర్చు అంతా ఐటీశాఖ చెల్లించింది**

**- ఇందులో డిజిటల్ మీడియా నిధులు వాడలేదు**

**- కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతిని ప్రశ్నిస్తున్నందునే 15 నెలల పాలనలో 11 అక్రమ కేసులు పెట్టారు**

**- ఇప్పుడు వ్యక్తిత్వ హననానికి దిగారు: కొణతం దిలీప్**



సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : కాంగ్రెస్ అవినీతి, అరాచక పాలనను ప్రశ్నిస్తున్నందునే తనపై రేవంత్ సర్కారు కత్తిగట్టి వేధింపులకు పాల్పడుతున్నదని ప్రభుత్వ డిజిటల్ మీడియా మాజీ డైరెక్టర్ దిలీప్ కొణతం ఆరోపించారు. ఇప్పటికే 11 అక్రమ కేసులు పెట్టి, అరెస్టులు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం.. ఇప్పుడు వ్యక్తిత్వ హననానికి దిగిందని మండిపడ్డారు. తన వ్యక్తిగత విదేశీ పర్యటనలకు సుమారు రూ.18 కోట్ల ప్రభుత్వ సొమ్ము ఖర్చు చేసినట్టు కొత్త డైవర్షన్ డ్రామాకు సీఎం కార్యాలయం తెరలేపిందని ఆరోపించారు. ఆ వార్త పచ్చి అబద్ధమని, తనపై కొన్ని మీడియా సంస్థలు తప్పుడు వార్తను ప్రచురించాయని ఆక్షేపించారు. వాటికి పరువు నష్టం కింద నోటీసులు పంపించనున్నట్టు తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో డిజిటల్ మీడియా డైరెక్టర్‌గా నాటి ఐటీ మంత్రి కేటీఆర్ బృందంతో కలిసి పదేండ్లలో (2014-2023) తొమ్మిదిసార్లు విదేశాలకు వెళ్లామని, అవన్నీ పెట్టుబడుల ఆకర్షణ కోసం జరిగిన అధికారిక పర్యటనలేనని, ఒకటి కూడా వ్యక్తిగతమైనది కాదని స్పష్టంచేశారు. ఈ పర్యటనలకు అయిన ఖర్చు అంతా ఐటీశాఖ అధికారికంగానే చెల్లించిందని, ఇందులో డిజిటల్ మీడియా నిధులు ఒకపైసా కూడా వినియోగించలేదని బుధవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. నాటి ఐటీ మంత్రి కేటీఆర్ అధికారిక విదేశీ పర్యటనల వివరాలు ప్రజాబాహుళ్యంలోనే ఉన్నాయని, వివరాలు, ఫొటోలు ఎప్పటికప్పుడు కేటీఆర్ సోషల్ మీడియా ఖాతాల్లో పోస్టు అయ్యాయని, ప్రజలకు తెలిసిన సమాచారాన్ని ఏదో కొత్తగా కనుగొన్నట్టు కొన్ని పత్రికలు వార్తగా ప్రచురించడం శోచనీయమని మండిపడ్డారు.

ఉద్దేశపూర్వకంగా అల్లిన కథనం

'1) కొణతం దిలీప్ విదేశీ పర్యటనల వి వరాలు 2) గత ప్రభుత్వ డిజిటల్ మీడియా విభాగం మొదటి నుంచి పెట్టిన ఖర్చు వివరాలు విడివిడిగా ఇవ్వాలని 2024 నవంబర్‌లో కాంగ్రెస్ కార్యకర్త ఆర్టీఐ పిటిషన్‌లో కోరారు. ఆగస్టు 2016 నుంచి డిసెంబర్ 2023 వరకు డిజిటల్ మీడియా విభాగానికి ప్రభుత్వం పెట్టిన ఖర్చు సుమారు రూ.18 కోట్లు అని తెలంగాణ ఐటీశాఖ జవాబు ఇచ్చింది. డిజిటల్ మీడియా విభాగం చేసిన అన్ని పనులకు చెల్లించిన సొమ్ము, జీతభత్యాలు, ఇతర ఖర్చులు అన్నీ కలిపితే సుమారు రూ.18 కోట్లు. కానీ, ఎలాంటి సంబంధం లేని అధికారిక విదేశీ పర్యటనలకు, డిజిటల్ మీడియా మొత్తం ఖర్చుకు లింక్ పెట్టి కొన్ని పత్రికలు తప్పుడు వార్తలు ప్రచురించాయి. ఆర్టీఐ పిటిషనర్‌కు ఇచ్చిన సమాధానంలో దిలీప్ విదేశీ పర్యటనల ఖర్చును డిజిటల్ మీడియా వింగ్ భరించలేదని స్పష్టంగా ఉన్నది. కానీ, కొన్ని పత్రికలు ప్రజలను తప్పుదోవ పట్టించేలా అబద్ధపు వార్తను ప్రచురించాయి. ఓ పత్రిక అయితే, ఒక్క బ్రిటన్ పర్యటనకే రూ.13.85 కోట్లు దిలీప్ ఖర్చు చేసినట్టు, వాస్తవాన్ని నిర్ధారించుకోకుండా కథనం అచ్చేసింది. డిజిటల్ మీడియా విభాగానికి 2023లో అత్యధిక మొత్తం ఖర్చు కావడానికి ప్రత్యేక కారణం ఉన్నది. మే 2023లో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని అప్పటి తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు అనుగుణంగా వివిధ శాఖలు పదేండ్లలో సాధించిన విజయాలను ప్రధాన స్రవంతి మీడియా, డిజిటల్ మీడియాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. డిజిటల్ మీడియా విభాగం నుంచి ప్రత్యేక వీడియోల రూపకల్పన, వెబ్‌సైట్, మొబైల్ యాప్, ఇంకా డిజిటల్ మీడియా సంస్థలకు ప్రకటనలు ఇవ్వడం, డజన్ల కొద్దీ ప్రత్యేక వీడియోలు, డాక్యుమెంటరీలు రూపొందించారు. ఇందుకు రాష్ట్ర ప్రభుత్వ సమాచార, పౌర సంబంధాలశాఖ ప్రత్యేక బడ్జెట్ కూడా కేటాయించింది. అందువల్లే 2023లో డిజిటల్ మీడియా విభాగానికి అధిక నిధులు ఖర్చయ్యాయి. 'ఈ దశాబ్ది ఉత్సవాల నిధుల విడుదల, వ్యయానికి సంబంధించిన అన్ని ఫైళ్ల పరిశీలన, ఆమోదం ఇద్దరు సీనియర్ ఐఏఎస్ అధికారుల పర్యవేక్షణలో జరిగాయి. సదరు నిధుల వినియోగం గురించి ఈ ప్రభుత్వం ఎలాంటి దర్యాప్తుకు ఆదేశించినా ఎదురోవడానికి నేను సిద్ధమే' అని కొణతం దిలీప్ ఆ ప్రకటనలో స్పష్టంచేశారు.

శ్రీరాం కర్రిని ఏ హోదాలో తీసుకెళ్లారు?

జనవరి 2024లో సీఎం రేవంత్‌రెడ్డి తన వెంట ఎటువంటి ప్రభుత్వ హోదా లేని శ్రీరాం కర్రి అనే వ్యక్తిని ప్రభుత్వ సొమ్ముతో దావోస్‌తోపాటు ఇంకో మూడు దేశాలకు ఎందుకు తీసుకువెళ్లారు? అని ఒక పౌరుడు సమాచార హక్కు చట్టం (ఆర్టీఐ) కింద అడిగిన ప్రశ్నకు 14 నెలలు గడిచినా సమాధానం రాలేదు. ఆనాటికి ఒక ప్రైవేటు వ్యక్తి అయిన శ్రీరాం కర్రిని ఎందుకు ప్రభుత్వ ఖర్చుతో నాలుగు దేశాలు తిప్పారు? ఏం దాచటానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది? పదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం డిజిటల్ మీడియాకు ఖర్చు చేసిన దానికంటే రెట్టింపు ఖర్చు కేవలం ఏడాదిన్నరలో రేవంత్ ప్రభుత్వం ఖర్చు చేసిన మాట వాస్తవం కాదా? అని నెటిజన్లు ప్రశ్నిస్తున్నారు.

# నీ బిడ్డనో, నీ భార్యనో ఇష్టమొచ్చినట్టు ఫొటోలు తీస్తే ఊరుకుంటావా..? సీఎం రేవంత్‌పై కేటీఆర్

సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : శాసనసభలో సీఎం రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ మధ్య తీవ్ర మాటల యుద్ధం చోటు చేసుకుంది. ఓ ప్రయివేటు వ్యక్తితో నీ బిడ్డనో, నీ భార్యనో ఇష్టమొచ్చినట్టు ఫొటోలు తీస్తే ఊరుకుంటావా..? అని రేవంత్ రెడ్డిని కేటీఆర్ ప్రశ్నించారు.

శాసనసభలో కేటీఆర్ మాట్లాడుతూ.. ంవంత్ రెడ్డి ఏమైనా స్వాతంత్ర్య ఉద్యమం చేసి జైలుకు పోయిండా..? ఏం చేసి పోయిండు ఆయన జైలుకు..? సానుభూతి ఎందుకు..? మేం పోలేదా జైలుకు. తెలంగాణ ఉద్యమంలో వరంగల్ జైలుకు నేను కూడా పోయాను. బరాబర్ అక్కడ ఉన్నాం అని కేటీఆర్ తెలిపారు. నీ జూబ్లీహిల్స్ ప్యాలెస్ మీదికి ప్రయివేటోడు డ్రోన్ పంపితే ఊరుకుంటావా..? అక్కడ నీ బిడ్డనో, నీ వైఫో ఉంటే వాడు ఇష్టమొచ్చినట్టు ఫొటోలు తీస్తే ఊకుంటావా..? ఎవని ఇండ్లల అంటే వాని ఇండ్ల జొరబడుతా.. నా ఇష్టమున్నట్టు చేస్తా.. అరాచకం చేస్తా అంటే ఊకుంటావా..? ఇది పద్ధతేనా.. మీ కాడికి వచ్చే వరకే



కుటుంబాలు, భార్యాపిల్లలు. వేరే వాళ్లకు భార్యాపిల్లలు లేరా..? మీరు ఆనాడు ఇష్టమున్నట్టు మాట్లాడినప్పుడు, లేని రంకులు అంటగట్టినప్పుడు.. ఆ రోజులు నీతులు లేవా..? చివరకు మా ఇంట్లో పిల్లలను తిట్టింది మీరు కాదా..? మా ఇంట్లో మైనర్ పిల్లలను పట్టుకుని బూతులు మాట్లాడింది మీరు కాదా..? అని కేటీఆర్ ప్రశ్నించారు.

అసలు జైలుకు ఎవరు పంపుతారు..? ప్రభుత్వాలు పంపుతాయా..? కోర్టులు పంపుతాయి. కోర్టులో మీరు ఛాలెంజ్ చేశారు రిమాండ్‌కు పంపొద్దని. కాదు మీరు జైలుకే పోవాలని కోర్టు చెప్పింది. మేం ఏం చేస్తాం దానికి. రిమాండ్‌కు పంపేది మీరు కాదు మేం కాదు. ఇక ముఖ్యమంత్రి హుంకరిస్తున్నారు.. నేను అనుకుంటే మీరు ఎవరు అక్కడ మిగలరని. నువ్వు ఏం అనుకున్నా ఫరక్ పడదు. నువ్వేం చేసుకున్న ఫరక్ పడదు. నువ్వు అనుకుంటున్నావేమో పదవి అధికారం శాశ్వతం అని.. కానీ ఏది శాశ్వతం కాదు. ముఖ్యమంత్రికి అపరిమితమైన అధికారాలు ఉండవు. కోర్టుకు మాత్రమే ఉంటాయి. గోవిందా సినిమా పాత్ర సీఎంకే సూట్ అవుతుంది. అప్పుడే సీఎం, స్పీకర్, కోర్టు అయిపోతారు.. బహు పాత్రలు మీకే సాధ్యమవుతాయని సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి కేటీఆర్ వ్యాఖ్యానించారు.

# ఏ ఒక్క ఊరిలోనైనా 100 శాతం రుణమాఫీ జరిగితే.. శాశ్వతంగా రాజకీయాల నుంచి తప్పుకుంటా.. రేవంత్ రెడ్డికి కేటీఆర్ సవాల్

హైదరాబాద్ : ఏ ఒక్క ఊరిలోనైనా 100 శాతం రుణమాఫీ జరిగినట్లు నిరూపిస్తే.. శాశ్వతంగా రాజకీయాల నుంచి తప్పుకుంటానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ సవాల్ విసిరారు. శాసనసభలో రుణమాఫీ, రైతుబంధు సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలపై కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. అసెంబ్లీలో కేటీఆర్ మాట్లాడుతూ.. 18 గంటలు పని చేస్తున్నానని సీఎం చెబుతున్నాడు. ఒక్క రోజు సెలవు పెట్టకుండా బ్రహ్మాండంగా పని చేస్తున్నాను. 40 సార్లు కాకపోతే 400 సార్లు ఢిల్లీకి పోతా అంటున్నడు.. వెళ్లండి.. నిన్ను ఎవరు వద్దన్నరు. బ్రహ్మాండంగా తిరుగు. దావోస్ నుంచి పెట్టుబడులు తన్నుకు వస్తున్నాయి.. సంక్షేమం అద్భుతం.. ఐదు గ్యారెంటీలు అయిపోయాయి అని మాట్లాడుతున్నారు. మరి ఎందుకు 71 వేల కోట్ల అంచనాలు తగ్గిందని స్టేషన్ ఘన్‌పూర్‌లో మాట్లాడినవ్ రేవంత్ రెడ్డి అని కేటీఆర్ ప్రశ్నించారు.

ఆరు గ్యారెంటీలకు, ఉద్యోగులకు డీఏ, తులం బంగారానికి పైసల్లేవు. కానీ ఫ్యూచర్ సిటీ, మూసీ అభివృద్ధి ఇతరత్రా వాటికి పైసలు ఉంటాయి అంటున్నాడు. రుణమాఫీ రుణమాఫీ అంటున్నరు సీఎం. రుణమాఫీపై సీఎంను సూటిగా అడుగుతన్నా.. రేపు ఏ టైంలో అంటే ఆ టైంలో వెళ్దాం.. కొడంగల్, సిరిసిల్ల నియోజకవర్గంలో ఏ గ్రామానికైనా వెళ్దాం. ఏ ఒక్క ఊరిలోనైనా 100 శాతం రుణమాఫీ అయిందని చెబితే శాశ్వతంగా రాజకీయాల



నుంచి వెళ్లిపోతాను. ఇది నా ఛాలెంజ్. స్వీకరిస్తారా..? కొండారెడ్డిపల్లె కూడా పోదాం.. రైతులను రెచ్చగొట్టి 2 లక్షల రుణాలు తెచ్చుకోవాలన్నాడు. కానీ ఇంత వరకు రుణమాఫీ కాలేదు. దేవుళ్ల మీద ఒట్టు పెట్టారు.. దేవుళ్లు కూడా బాధపడే పరిస్థితి వచ్చింది అని కేటీఆర్ పేర్కొన్నారు.

రైతుబంధును ఆపిందే నాటి పీసీసీ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి. రూ. 7600 కోట్లు రేవంత్ రెడ్డి ఆపి హరీశ్‌రావు, కేసీఆర్ ఆపుతున్నాడని అన్నారు. ఉచిత కరెంట్ అంటే కాంగ్రెస్ అన్నారు. మా నాన్న చనిపోతే కరెంట్ లేదు చెప్పిందే రేవంత్ రెడ్డినే కదా..? 100 రోజులు ఆరు గ్యారెంటీలు అని చెప్పింది మీరే కదా..? ఎందుకు తులం బంగారం ఇస్తలేరు. గోల్డ్ అనుకున్నారు కానీ రోల్డ్ గోల్డ్ అని ప్రజలకు అర్థమైంది. ఆర్థిక అరాచకత్వం నిజమైతే.. అదే అధికారులను ఎందుకు కొనసాగిస్తున్నారు అని కేటీఆర్ ప్రశ్నించారు.

– ఈ ముఖ్యమంత్రిలో అపరిచితుడు ఉన్నాడు.. రేవంత్ రెడ్డిపై కేటీఆర్ సెటైర్లు..

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఈ ముఖ్యమంత్రిలో ఒక అపరిచితుడు ఉన్నాడని కేటీఆర్ పేర్కొన్నారు. ఒక్కో చోట ఒక్కో మాట మాట్లాడుతూ అపరిచితుడిలా తయారైపోయాడని విమర్శించారు. అసెంబ్లీలో కేటీఆర్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఫ్రస్టేషన్ పనికిరాదు. జీవితంలో అక్కడ కూర్చోవాలనుకున్నాడు.. కూర్చున్నాడు కాబట్టి కూల్ కావాలి.. ఎందుకింత ఫ్రస్టేషనో, ఎందుకింత నిస్పృహనో, ఎందుకింత ఆవేశమో మాకైతే అర్థం కావడం లేదు. ఈ ముఖ్యమంత్రిలో ఒక అపరిచితుడు ఉన్నాడు. మొన్న రవీంద్ర భారతిలో మాట్లాడుతూ.. మమ్మలన్ని ఎవరు నమ్ముతలేదు.. మనకు అప్పు పుడతలేదు.. దివాళ తీసినం.. అని మాట్లాడిండు. ఇక్కడ్నేమో రూ. లక్షా 58 వేల కోట్ల అప్పు చేశానని రొమ్ము విరుచుకుని చెబుతున్నాడు. ఆయన కరెక్టా.. ఈయన కరెక్టా.. రామునా.. రెమోనా.. ఎవరు కరెక్టో తెలుస్తలేదు అని కేటీఆర్ విమర్శించారు.

# పెరుగన్నం తింటే లాభమా నష్టమా.. ఎందుకు తినాలి



సత్యమేవ జయతే - ఆరోగ్య చిట్కాలు పెరుగన్నం ఆరోగ్యానికి శ్రేయస్కరం. కొంత మంది పెరుగన్నం అసలు దగ్గరకే రానివ్వరు. పెరుగు లేకుండా ఆహారం తీసుకోవడం వల్ల భవిష్యత్తులో తీవ్ర సమస్యలు ఎదురయ్యే అవకాశాలున్నాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. దక్షిణ భారతదేశంలోని ఆహారంలో పెరుగన్నం ఒక ముఖ్య భాగం. భోజనం చివరల్లో పెరుగన్నం తినే సంప్రదాయాన్ని మనం ప్రతి ఇంట చూస్తాం. అయితే పెరుగన్నాన్ని చాలా మంది తినకుండా లైట్ తీసుకుంటారు. భోజనం చేసేటప్పుడు పెరుగన్నం ఎందుకు తినాలి. తినకుంటే ఏమవుతుంది? ఎంత తినాలి. అంటే ఆరోగ్య నిపుణులు ఏం వివరిస్తున్నారంటే..

పెరుగన్నం ఎందుకు తినాలి?: పెరుగులో ప్రోబయోటిక్స్ (మంచి బ్యాక్టీరియా) ఉంటుంది. ఇవి జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. తీసుకున్న ఆహారంలో మసాలాలు, కారం ఎక్కువ ఉన్నప్పుడు..పెరుగన్నం తీసుకుంటే కడుపు చల్లబరుస్తుంది. ఇంకా ఆయుర్వేద నిపుణుల మాటల్లో చెప్పాలంటే.. ఇది శరీరంలో వాత,పిత్త,కఫ దోషాలను సమతుల్యం చేస్తుంది. ఇక ఓ అధ్యయనంలో.. రోజూ పెరుగు తినే వారిలో జీర్ణ సమస్యలు 30% తక్కువని తేలింది.తినకుంటే ఏమవుతోంది?..పెరుగు అన్నం తినకపోవడం వల్ల తక్షణ నష్టం ఉండదు. కానీ జీర్ణ వ్యవస్థ బలహీనపడే అవకాశం ఉంది.మసాలాతో కూడిన ఆహారం తిన్న అనంతరం పెరుగు లేకంటే..అసిడిటీ, గ్యాస్ సమస్యలు వస్తాయి. ఎక్కువ కాలం పెరుగు తినకుంటే.. పేగుల్లోని బ్యాక్టీరియా సమతుల్యత దెబ్బతిని రోగనిరోధక శక్తి తగ్గుతుంది. దీంతో సులభంగా అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశాలు అధికంగా ఉన్నాయి.ఆహారంలో పెరుగు ఎంత మోతాదులో తీసుకోవాలి? ఆరోగ్య నిపుణులు సూచన మేరకు ప్రతి రోజు..100-150 గ్రాముల పెరుగు తీసుకోవాలని సూచిస్తున్నారు. అన్నంతో కలిపి..భోజనం చివరిలో తీసుకోవడం అత్యుత్తమ. అయితే అధికంగా పెరుగు తీసుకుంటే.. ముఖ్యంగా చల్లని పెరుగు వల్ల కొందరిలో జలుబు, గొంతు సమస్యలు వచ్చే అవకాశముంది. లాక్టోస్ ఇంటాలరెన్స్ ఉన్న వారు మాత్రం మరింత తక్కువ (50-75 గ్రాములు)తీసుకోవాల్సి ఉంటుంది.పెరుగు తినడం వల్ల లాభాలు ఇవి? పెరుగన్నం జీర్ణక్రియను సులభతరం చేస్తుంది. శరీర ఉష్ణోగ్రతను నియంత్రిస్తుంది.కాల్షియం, ప్రోటీన్‌లను అందిస్తుంది.ఇది బరువు తగ్గడంతోపాటు గుండె ఆరోగ్యానికి సహాయపడుతుంది. 2025లో నిర్వహించిన ఓ ఆరోగ్య సర్వేలో..రోజూ పెరుగు తినే వారిలో రక్తపోటు సమస్యలు 20% తక్కువని తేలింది.పెరుగు తినడం వల్ల నష్టముందా? అతిగా పెరుగు తినడం వల్ల కొందరిలో అతిసారం, కడుపు ఉబ్బరం వచ్చే అవకాశముంది. విటమిన్ సి ఉన్న పండ్లు లేకుంటే మాంసంతో కలిపి తీసుకుంటే.. జీర్ణక్రియ దెబ్బతింటుంది. నిల్వ ఉంచిన పెరుగు తింటే ఆమ్లత్వం పెరుగుతుంది.పెరుగన్నం తెలుగు సంప్రదాయంలో ఓ భాగం మాత్రమే కాదు. ప్రతి రోజు సరిపడినంత పెరుగు తీసుకుంటే.. ఆరోగ్య ప్రయోజనాలు చేకూరతాయి. సరైన సమయంలో సరైన విధంగా పెరుగన్నం తీసుకోవడం వల్ల అనారోగ్య సమస్యలు దరి చేరవన్నది సుస్పష్టం. (నోట్ : ఇంటర్నెట్‌లో మరియు పుస్తకాల ఆధారంగా సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వివరాలు మీకు అందించటం జరిగింది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు 'సత్యమేవ జయతే' బాధ్యత వహించదు.)

# పుచ్చకాయ కొంటున్నారా..తియ్యగా, జ్యూసీగా ఉన్నవి



సత్యమేవ జయతే - ఆరోగ్య చిట్కాలు పుచ్చకాయ కొనేటప్పుడు ఇది తియ్యగా ఉంటుందో.. ఉండదో.. అనే సందేహాలు రావడం సహజం. అలాగే, కొన్న తర్వాత రుచి బాగుండదేమో.. కాయ మొత్తం తీనడానికి పనికిరాకుండా పోతే అనే అనుమానాలు చాలామందిలో ఉంటాయి. అయితే, ఇకపై ఈ చింత అక్కర్లేదు. ఈ సాధారణ చిట్కాలతో మంచి రుచికరమైన పుచ్చకాయను ఇట్టే కనిపెట్టేయవచ్చు.. సమ్మర్‌లో ఎంత నీరు తాగినా సరిపోదు. ఉక్కపోతకు చెమట కారిపోతూనే ఉంటుంది. బాడీ త్వరగా డీహైడ్రేట్ అయిపోవడం వల్ల పదే పదే నీరు తాగాల్సి వస్తుంది. ఎంత తాగినా దాహం తీరకపోవడంతో డైలీ కాసిన్ని పుచ్చకాయ ముక్కలు తింటుంటారు అంతా. అందుకోసం వారంలో రెండు మూడు సార్లయినా మార్కెట్‌కు వెళ్లి పుచ్చకాయ కొనుగోలు చేస్తుంటారు. తీరా ఇంటికి తెచ్చి పుచ్చకాయ కోసి చూస్తే తెల్లగా పాలిపోయినట్లుగానో లేకపోతే సగం పండి లేదా ఎండినట్లుగా కనిపిస్తే కచ్చితంగా నిరాశకు గురవుతాం. తినడానికి పనికిరాకుండా పోయిందే అనే బాధ ఎప్పటికీ మీకు కలగకూడదంటే.. పుచ్చకాయ కొనేటప్పుడు ఈ చిన్నపాటి చిట్కాలు అనుసరించండి.

1. గుండ్రని లేదా ఓవల్ ఆకారం

పుచ్చకాయ కొనేటప్పుడు సరైనది ఎంపిక చేసుకోవడం చాలా ముఖ్యం. పుచ్చకాయ ఆకారం కూడా రుచిని నిర్ణయించడంలో కీలకపాత్ర పోషిస్తుంది. మీకు ఎలాంటి కొనుక్కోవాలో అర్థంకాకపోతే గుండ్రని ఆకారంలో ఉన్న పుచ్చకాయను కొనుగోలు చేయండి. ఎందుకంటే ఇది తియ్యగా ఉంటుంది.పెద్దగా, బరువుగా ఉంది కదాని ఓవల్ లేదా గుడ్డు ఆకారంలో ఉన్నది తీసుకుంటే తప్పకుండా అందులో తీపి తక్కువగా ఉంటుంది.

2. పసుపు మచ్చలు

ప్రతి పుచ్చకాయ మీద చాలామంది గుర్తులు చూస్తారు. కానీ పైన పసుపు రంగు మచ్చలు ఉన్న పుచ్చకాయ చాలా తియ్యగా ఉంటుంది. పుచ్చకాయ పండినది అని చెప్పేందుకు ఇదో సూచన. ఎందుకంటే పుచ్చకాయ నేలపై ఉన్న ప్రదేశప్పుడు పసుపు లేదా లేత క్రీమీ రంగు మచ్చ ఏర్పడుతుంది. దీనిని ఫీల్డ్ స్పాట్ అంటారు. ఈ గుర్తు పుచ్చకాయ బాగా పండిందా లేదా అని చెబుతుంది.

3. మెష్ గుర్తులు

పుచ్చకాయ పై భాగంలో నెట్ లాంటి గుర్తులను జాగ్రత్తగా చూడండి. నల్లని గీతలు కనిపిస్తాయి. వీటిని వెబ్బింగ్ అంటారు. ఈ గీతలు ఒకదానికొకటి దగ్గరగా ఉంటే పుచ్చకాయ తీపిగా ఉందని అర్థం. తేనెటీగల ద్వారా పరాగసంపర్కం సమయంలో ఈ గుర్తులు ఏర్పడతాయంట.

4. బరువు

మీరు ప్రతిసారీ కోయకుండా తియ్యగా పండిన పుచ్చకాయను ఎంచుకోవాలనుకుంటే దాని బరువుపై కచ్చితంగా దృష్టి సారించండి. పుచ్చకాయలో దాదాపు 90% నీరు ఉంటుందని మనందరికీ తెలుసు. కాబట్టి అది పూర్తిగా పండి రసంతో నిండి ఉంటే దాని బరువు కూడా ఎక్కువగా ఉంటుంది. ఒకే పరిమాణంలో ఉన్న రెండు పుచ్చకాయలలో బరువైనది జ్యూసీగా, తియ్యగా ఉంటుంది. కాబట్టి మీరు పుచ్చకాయ కొన్నప్పుడల్లా దానిని రెండు చేతుల్లో పట్టుకుని బరువుగా అనిపించేదాన్నే తీసుకోండి.

5. సౌండ్‌మీరు పుచ్చకాయను తేలికగా తట్టినప్పుడు లేదా మీ వేళ్ళతో తట్టినప్పుడు వచ్చే శబ్దం పుచ్చకాయ లోపలి భాగం ఎలా ఉందో తెలియజేస్తుంది. పుచ్చకాయ నుంచి లోతైన ప్రతిధ్వని వస్తే జ్యూసీగా, తియ్యగా ఉంటుందనేందుకు సంకేతం. అలా కాకుండా పుచ్చకాయను చేత్తో తట్టినప్పుడు గట్టిగా శబ్దం వస్తే పచ్చిగా ఉండవచ్చు.

(నోట్ : ఇంటర్నెట్‌లో మరియు పుస్తకాల ఆధారంగా సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వివరాలు మీకు అందించటం జరిగింది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు 'సత్యమేవ జయతే' బాధ్యత వహించదు.)

# శక్తి యాప్‌తో మహిళలకు రక్షణ

## - ఒక్క రోజులోనే 300 మందితో రిజిస్ట్రేషన్



సత్యమేవ జయతే - శ్రీకాకుళం శ్రీకాకుళం : శక్తి యాప్‌తో మహిళ లు, విద్యార్థినులకు రక్షణ ఉంటుందని శక్తి బృందాలు తెలిపాయి. ఈ మేరకు బుధవారం శక్తి యాప్ ఆవశ్యకత, ప్రాధాన్యం, ఆత్మరక్షణలో శిక్షణపై డీఎస్పీ వివేకానంద ఆధ్వర్యంలో స్పెషల్‌డ్రైవ్ నిర్వహించారు. మునసబుపేటలోని గురజాడ, శ్రీకాకుళంలోని ప్ర భుత్వ మహిళా కళాశాల, అరసవిల్లిలోని ప్రభుత్వ హైస్కూల్ తోపాటు రిమ్స్ నర్సింగ్ కళాశాలలో విద్యార్థినులకు యాప్ ఆవశ్య కతపై అవగాహన కల్పించారు. ప్రతి మహిళ చేతిలో శక్తి యాప్ ఒక ఆయుధంగా నిలుస్తుం దని బృందాలు తెలిపాయి. కళాశాలల్లో మహిళ ల భద్రత కోసం ఏర్పాటు చేసిన డ్రాప్ బాక్స్‌ల ను మహిళా పోలీసు స్టేషన్ ఎస్‌ఐ చంద్రకళ పరిశీలించారు. ఈ స్పెషల్ డ్రైవ్ ద్వారా బుధవా రం ఒక్క రోజే రికార్డు స్థాయిలో 300 మంది విద్యార్థినులతో శక్తి యాప్ రిజిస్ట్రేషన్ చేయించారు. ఈ కార్యక్రమాల్లో ఎస్‌ఐలు రవి, వాసుదేవరావు, ఏఎస్‌ఐ అరుణ, శక్తి బృంద సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రూ.30వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డ విద్యుత్ ఏవో



సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : విద్యుత్ లైన్ మార్పిడి కోసం బాధితుడి నుంచి లంచం తీసుకున్న విద్యుత్ శాఖ ఏవో ను ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. హైదరాబాద్‌లోని జీడిమెట్ల డివిజన్‌లో ఏవోగా పనిచేస్తున్న ఎస్.సురేందర్ రెడ్డి గురువారం మధ్యాహ్నం తన కార్యాలయంలో బాధితుడి నుంచి రూ. 30వేలు తీసుకుంటుండగా పట్టుబడ్డారు. తన ఇంటిపై నుంచి వెళ్తున్న 11 కేవీ లైన్ కేబుళ్లను తొలగించాలని బాధితుడు ఏవోని సంప్రదించగా అందుకు లంచం డిమాండ్ చేశాడు. దీంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. గురువారం మధ్యాహ్నం మూడు గంటలకు కార్యాలయంలో లంచం డబ్బులు తీసుకుంటుండగా అక్కడే మాటు వేసిన ఏసీబీ అధికారులు దాడులు చేసి ఏవోని పట్టుకుని కేసు నమోదు చేశారు. అనంతరం అతడిని నాంపల్లి ఏసీబీ కోర్టులో హాజరు పరిచారు. ప్రభుత్వ ఉద్యోని ఎవరైనా లంచం డిమాండ్ చేసేప్త ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్ 1064 నంబర్‌కు సమాచారం అందించాలని ఏసీబీ ఉన్నతాధికారులు ప్రజలకు సూచించారు.

# శిశువుల ఐసీయూలో డాక్టర్, నర్సింగ్ సిబ్బంది మధ్య ఘర్షణ.. తర్వాత ఏం జరిగిందంటే?



సత్యమేవ జయతే - జైపూర్ జైపూర్ : ప్రభుత్వ ఆసుపత్రిలోని శిశువుల ఇంటెన్సివ్ కేర్ యూనిట్ (ఎన్ఐసీయూ)లో డాక్టర్, నర్సింగ్ సిబ్బంది మధ్య వాగ్వాదం జరిగింది. ఇది ఘర్షణకు దారి తీయడంతో వారి మధ్య కోట్లాట జరిగింది. సీసీటీవీలో రికార్డైన వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. రాజస్థాన్‌లోని అజ్మీర్‌లో ఈ సంఘటన జరిగింది. శుక్రవారం ఉదయం జవహర్‌లాల్ నెహ్రూ హాస్పిటల్‌లోని ఎన్ఐసీయూలో డాక్టర్ చంద్రప్రకాష్ డ్యూటీ నిర్వహించారు. మహిళా నర్సు మాస్క్ ధరించకుండా పని చేయడంపై మందలించారు. అలాగే నర్సింగ్ సిబ్బందికి కొన్ని పనులు అప్పగించారు. కాగా, డాక్టర్ చంద్రప్రకాష్ చెప్పిన పని చేసేందుకు మేల్ నర్సు సురేష్ నిరాకరించాడు. దీంతో అతడ్ని ప్రశ్నించడంతో వారిద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. ఈ నేపథ్యంలో సురేష్ దూకుడుగా ప్రవర్తించాడని, చెప్పు, ఐరన్ ప్లేట్‌తో తనను కొట్టాడని డాక్టర్ చంద్రప్రకాష్ ఆరోపించారు. తాను ప్రతిఘటించకుండా ఇతర నర్సింగ్ సిబ్బంది తనను అడ్డుకున్నట్లు ఫిర్యాదు చేశారు.

మరోవైపు డ్యూటీ అసైన్‌మెంట్ సమయంలో డాక్టర్ చంద్రప్రకాష్ దురుసుగా ప్రవర్తించారని, కొందరిని తిట్టినట్లు మేల్ నర్సు సురేష్ ఆరోపించాడు. ప్రతిగా ఆ డాక్టర్‌పై ఫిర్యాదు చేశాడు. దీంతో ఆసుపత్రి యాజమాన్యం ఈ సంఘటనపై స్పందించింది. ఇరు వర్గాల ఫిర్యాదులపై విచారణ కోసం సీనియర్ డాక్టర్ నేతృత్వంలో ఒక కమిటీని ఏర్పాటు చేసింది.

కాగా, ఆ కమిటీ ఏకపక్షంగా వ్యవహరిస్తే సమ్మెకు దిగుతామని నర్సింగ్ సూపరింటెండెంట్ హెచ్చరించారు. అయితే శిశువుల ఐసీయూలో డాక్టర్, నర్సింగ్ సిబ్బంది మధ్య జరిగిన ఘర్షణకు సంబంధించిన సీసీటీవీ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

# డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గారి విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే





సత్య మేవ జయతే మనూర్‌మనూర్ మండలం కమలాపూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న గౌరవ నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి.

మాజీ ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ..

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారు రాసిన రాజ్యాంగం వల్లనే భారత దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ నడుస్తుంది అని దీని ద్వారా దేశంలోని ప్రజలు అందరూ సమానమని అందరికీ ఓటు హక్కును కల్పించారు అని తెలిపారు.

బాబాసాహెబ్ అంబేద్కర్ గారు వెనుకబడిన తరగతుల వారికి రిజర్వేషన్లను కల్పించి వారిని ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేశారు.

ఈ కార్యక్రమంలో మనూర్ మండల పార్టీ అధ్యక్షులు విఠల్ రావు పటేల్, మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు సలీం,మాజీ జెడ్పిటిసి లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మాజీ సర్పంచ్ సంగప్ప,టిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు అంజాగౌడ్, కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు మల్గొండ, మండల పార్టీ ఉపాధ్యక్షులు నర్సింలు యాదవ్, మండల పార్టీ యువత అధ్యక్షులు మచ్చేందర్, చింటూ నరేష్, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు, యువకులు తదితరులు ఉన్నారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ బిఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ అజ్మత్ అలీ (అజ్జు)



సత్యమేవ జయతే/హత్నూర: సంగారెడ్డి జిల్లా హత్నూర మండల పరిధిలోని దౌల్తాబాద్ గ్రామానికి చెందిన బొల్లారం లక్ష్మి నరసమ్మ, ఆరోగ్యం బాగోలేక ప్రైవేట్ హాస్పిటల్ చికిత్స పొందగా హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం నర్సాపూర్ శాసనసభ్యురాలు సునీత లక్ష్మారెడ్డి సహకారంతో సీఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేసుకోగా స్పందించిన ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి సహాయ సహకారంతో 45000/-రూపాయల చెక్కును గురువారం దౌల్తాబాద్ బిఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ అజ్మత్ అలీ (అజ్జు) బాధ్యత కుటుంబ సభ్యులకు చెక్కును అందించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద కుటుంబాలకు ఆరోగ్యరీత్యా సీఎంఆర్ఎఫ్ రిలీఫ్ ఫండ్ ఎంతగానో ఉపయోగపడుతుందని అందుకు ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు పటేల్ కిషన్ గౌడ్. పిలముల యాదయ్య. నందు. పిలముల నవీన్. ప్రశాంత్. పవన్. సుధాకర్. తదితరులు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

సత్యమేవ జయతే



## పాముతో కాటు వేయించి.. భార్యను హత్య చేసేందుకు పోలీస్ యత్నం



సత్యమేవ జయతే – లక్నో లక్నో : పాముతో కాటు వేయించి భార్యను హత్య చేసేందుకు పోలీస్ కానిస్టేబుల్ ప్రయత్నించాడు. అయితే పాము కాటు నుంచి ఆ మహిళ ప్రాణాలతో బయటపడింది. దీని గురించి పోలీసులకు ఫిర్యాదు చేసింది. పట్టించుకోకపోవడంతో పోలీస్ ఉన్నతాధికారులను ఆశ్రయించింది. ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో ఈ సంఘటన జరిగింది. అనూజ్ పాల్, అన్షికకు నాలుగేళ్ల కిందట పరిచయం ఏర్పడింది. పెళ్లికి నిరాకరించడంతో తనపై అత్యాచారం చేసినట్లు తొలుత పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో కేసు నుంచి తప్పించుకునేందుకు అన్షికను గుడిలో పెళ్లి చేసుకున్నాడు. ఆ సమయంలో ఉద్యోగం లేకపోవడంతో భార్యను సోదరి ఇంట్లో ఉంచాడు. కాగా, కొన్నేళ్ల తర్వాత అనూజ్ పాల్‌కు పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగం వచ్చింది. అయితే అన్షికను భార్యను స్వీకరించేందుకు నిరాకరించాడు. దీంతో ఆమె మళ్లీ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ నేపథ్యంలో రాజీ కుదరడంతో అన్షికను తన ఇంటికి తీసుకొచ్చాడు.

మరోవైపు భర్త అనూజ్ నాటి నుంచి తనను వేధిస్తున్నట్లు భార్య అన్షిక ఆరోపించింది. ఫిబ్రవరి 19న పాములు పట్టేవారిని సంప్రదించి పాముతో తనను కాటు వేయించాడని పోలీసులకు ఫిర్యాదు చేసింది. తాను చనిపోయినట్లు భావించి ఇంటి నుంచి వెళ్లిపోయాడని చెప్పింది. అయితే స్పృహలోకి వచ్చిన తర్వాత తన పుట్టింటికి వెళ్లి చికిత్స పొందినట్లు ఫిర్యాదులో పేర్కొంది.

కాగా, స్థానిక పోలీసులు పట్టించుకోకపోవడంతో అన్షిక తన తండ్రితో కలిసి డీసీపీని కలిసింది. ఈ నేపథ్యంలో పోలీస్ కానిస్టేబుల్ అనూజ్ పాల్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయాలని ఆ అధికారి ఆదేశించారు.

### : భారత రాజ్యాంగ పరిరక్షణ పై ప్రత్యేక సమావేశం

### - గురువారం రోజు వేములవాడ పట్టణం లో పట్టణ, అర్బన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సమావేశం



సత్యమేవ జయతే – రాజన్న సిరిసిల్ల రాజన్న సిరిసిల్ల : అఖిలభారత కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ పిలుపుమేరకు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు ప్రభుత్వ విప్పు వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ గారి సూచన మేరకు గురువారం వేములవాడ పట్టణంలో జై బాబు జై భీమ్ జై సన్విధాన్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రతినిధి ఎండి అవేజ్, పట్టణ కోఆర్డినేటర్ చంద్రకళ అర్బన్ కోఆర్డినేటర్ దొబ్బేటి నరసయ్య పాల్గొని వారు మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణ అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారుల్లోకి వచ్చినప్పటి నుండి తాము చేసిన సంక్షేమ పథకాలను ఈనెల 29న నిర్వహించే పాదయాత్ర కోసం వేములవాడ పట్టణంలో అన్ని వార్డులను కలుపుకొని రోడ్డు మ్యాపును తయారు చేయాలని వారు సూచించారు ఆ కార్యక్రమంలో గత ప్రభుత్వ వైఫల్యం ఎండ కడుతూ ప్రజలకు వివరించాలని సూచించారు.

## శ్రీరామనవమి కళ్యాణానికి సీతారాముల వెండి విగ్రహాలు బహూకరణ





సత్యమేవ జయతే/హత్నూర: పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అంజిరెడ్డి విజయం సాధించడంతో రామచంద్రపుర్ పట్టణానికి చెందిన బిజెపి అభిమాని చిల్వేర నర్సింలు, సంగారెడ్డి జిల్లా హత్నూర మండల పరిధిలోని గోవింద్ రాజ్ పల్లి గ్రామంలో జరిగే శ్రీరామనవమి కళ్యాణ మహోత్సవానికి సీతారాముల వెండి విగ్రహాలను బిజెపి మండల అధ్యక్షులు నాగ ప్రభు గౌడ్, ఆధ్వర్యంలో ఉత్సవ కమిటీకి గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ప్రియతమ నాయకులు భారీ మెజార్టీతో గెలిచాడన్న అభిమానంతో సీతారాముల విగ్రహాలను ఇప్పించడం చాలా సంతోషకరంగా ఉందని విగ్రహాల దాతను ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా నాయకులు కృష్ణ, అంబల్ల వీరన్న, గోవిందరాజు పల్లి బూత్ అధ్యక్షులు మన్నే వెంకటేష్, సురేష్, పెంటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## స్నానానికి వెళ్లే ముందు



ఆరోగ్య చిట్కాలుముఖంపై మొటిమలు, మచ్చలు తొలగించడానికి స్నానానికి ముందు కొన్ని చిట్కాలు పాటిస్తే వేగంగా ఫలితాలు పొందవచ్చు. కలబంద గుజ్జు, పెరుగు, పసుపు, నిమ్మరసం, తేనె, శనగపిండి వంటి సహజ పదార్థాలతో చర్మంపై మచ్చలను పోగొట్టవచ్చు. ఈ చిట్కాలు చర్మం పొరలను శుభ్రం చేసి, కొత్త కణాలను పెంచుతాయి. వాతావరణ కాలుష్యం, పోషకాహార లోపం, హార్మోన్ల అసమతౌల్యం లాంటి పలు కారణాల వల్ల ముఖంపై మొటిమలు, వీటి నుంచి మచ్చలు ఏర్పడుతుంటాయి. స్నానానికి వెళ్లేముందు కొన్ని చిట్కాలు పాటిస్తే ఈ మచ్చలను త్వరగా పోగొట్టుకోవచ్చు.- రెండు చెంచాల కలబంద గుజ్జును తీసుకుని మంచి నీళ్లలో ముంచి కడగాలి. తరవాత దీన్ని ముఖమంతా పట్టించాలి. పావుగంటసేపు ఆరిన తరవాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. కలబంద గుజ్జులోని తేమ, యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు చర్మం పొరలను శుభ్రం చేస్తాయి. ఆరోగ్యవంతమైన నూతన చర్మ కణాలు పెరిగేందుకు తోడ్పడతాయి.

- ఒక గిన్నెలో రెండు చెంచాల పెరుగు, అర చెంచా పసుపు వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖమంతా పలుచగా పట్టించాలి. పది నిమిషాలు ఆరాక వేళ్లతో సున్నితంగా మర్దన చేస్తే చర్మం మీద ఉన్న మృతకణాలు తొలగిపోతాయి. పెరుగులోని లాక్టిక్ ఆమ్లం, పసుపులోని కర్కుమిన్ మూలకం కలిసి మచ్చలను పోగొడతాయి.

- ఒక గిన్నెలో ఒక చెంచా నిమ్మరసం తీసుకోవాలి. ఇందులో చూపుడు వేలుని ముంచి దానితో ముఖం మీద ఉన్న మచ్చలపై పూతలా రాయాలి. అయిదు నిమిషాల తరవాత నీళ్లతో కడిగేసుకోవాలి. నిమ్మరసంలోని సిట్రిక్ ఆమ్లం, బ్లీచింగ్ ఏజెంట్‌లా పనిచేసి మచ్చలను పోగొడుతుంది. చర్మాన్ని మెరిపిస్తుంది.

- ఒక చెంచా తేనెలో చిటికెడు దాల్చినచెక్క పొడి వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి పట్టించి సున్నితంగా మర్దన చేయాలి. పదినిమిషాల తరవాత నీటితో శుభ్రం చేసుకోవాలి. ఈ మిశ్రమం రాయడం వల్ల మొటిమలకు కారణమైన బ్యాక్టీరియా తొలగిపోతుంది. చర్మానికి రక్తప్రసరణ జరిగి మచ్చలు పోతాయి.

- ఒక గిన్నెలో రెండు చెంచాల శనగపిండి, మూడు చెంచాల గులాబీ నీళ్లు వేసి కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి పట్టించి పావుగంటసేపు ఆరనివ్వాలి. తరవాత ముఖంపై నీళ్లు చిలకరించుకుంటూ శుభ్రం చేసుకోవాలి. ఈ మిశ్రమం రాయడం వల్ల చర్మ రంధ్రాల్లో పేరుకున్న మురికి వదిలిపోతుంది. చర్మానికి తగినంత తేమ, ఆక్సిజన్ అంది మొటిమల బాధ తగ్గుతుంది. క్రమంగా చర్మం మృదువుగా మారుతుంది.

(నోట్ : ఇంటర్నెట్‌లో మరియు పుస్తకాల ఆధారంగా సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వివరాలు మీకు అందించటం జరిగింది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు 'సత్యమేవ జయతే' బాధ్యత వహించదు.)

## వాల్టా.. ఉల్టా.. వాణిజ్యావసరాల పేరుతో నీటి దుర్వినియోగం



సత్యమేవ జయతే - కరీంనగర్ కరీంనగర్ : మార్చిలోనే ఎండలు మండుతుండగా, పాతాలగంగ శరవేగంగా భూగర్భానికి పరుగులు తీస్తుంది. ప్రజలు తాగునీటికి సైతం తిప్పలు పడుతుండగా, కరీంనగర్ జిల్లాలో నీటి ఎద్దడి తీవ్రస్థాయికి చేరింది. వాణిజ్యపరమైన అవసరాల పేరిట కొందరు నీటిని దుర్వినియోగం చేస్తుండడంతో వేసవి ఆరంభంలోనే కరువు కరాళ నృత్యం చేస్తున్నది. వాల్టా చట్టాన్ని కఠినంగా అమలు చేయాల్సిన సర్కారు చోద్యం చూస్తున్నది. భూగర్భ జలాల పరిరక్షణ, నీటి దుర్వినియోగాన్ని అరికట్టేందుకు కమిటీలు వేసి చేతులు దులుపుకొన్నది. ఈ పరిస్థితుల్లో గుక్కెడు నీరూ కూడా లభించుడు గగన కుసుమం కావటంతో, నీటివనరుల పరిరక్షణపై చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం పట్ల ప్రజానీకం మండిపడుతున్నది. ఎండాకాలం ఆరంభంలోనే జిల్లాలో కరువు కరాళనృత్యం చేస్తుండగా, సాగునీటి సంగతి దేవుడెరుగు కనీసం తాగు నీరు సైతం దొరకని దుస్థితి నెలకొంది. ఈ పరిస్థితుల్లో ఉన్న నీటి వనరులు పొదుపుగా వినియోగించుకునేందుకు యంత్రఅంగం అవసరమైన చర్యలు చేపట్టాల్సి ఉన్నది. కానీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. భూగర్భ జలాల పరిరక్షణకు ప్రభుత్వం వాల్టా (వాటర్, ల్యాండ్ అండ్ ట్రీస్) చట్టాన్ని కఠినంగా అమలు చేసేందుకు ఆదనపు కలెక్టర్ తో పాటు మండలాల పరిధిలో తహసీల్దార్లు, సబ్డి విజనల్ పోలీసు అధికా రులు, స్టేషన్ హౌస్ ఆఫీసర్లు, జిల్లా స్థాయిలో జిల్లా గ్రామీణాభివృద్ధి. భూగర్భజలవనరుల శాఖాధికారులతో కమిటీలు ఏర్పాటు చేశారు. అయితే నిబంధనలకు విరుద్ధంగా బోర్లు వేస్తూ ఇష్టారాజ్యంగా నీటిని ఇతర అవసరాలకు తరలిస్తున్నా, ఈ కమిటీలు పట్టించుకోవడంలేదు. అత్యవసర సర్వీసులందించే గృహ, వ్యవసాయ, కేంద్ర పోలీసు, రక్షణ, నీటిపారుదల శాఖలు మినహా అన్ని విభాగాలు విధిగా అనుమ తులు తీసుకోవాలనే నిబంధనలను అమలు చేయడంలేదు.

వాల్టా ప్రకారం వాణిజ్య, వ్యవసాయ, ఇంటి అవసరాలకు నిర్దేశించిన లోతులో మాత్రమే బోర్లు వేయాల్సి ఉంటుంది. అయితే ఇందుకు విరుద్ధంగా కొద్ది రోజులుగా విచ్చలవిడిగా బోర్లు వేస్తు న్నారు. దీనిపై ఇబ్బడిముబ్బడిగా ఫిర్యా దులు రావడంతో జిల్లా అథారిటీ ద్వారా నామినేట్ చేసిన ప్రత్యేక విజిలెన్స్ బృందం నామమాత్రంగా తనిఖీలు నిర్వహిస్తోంది. ప్రధానంగా కార్పొరేట్ విద్యాసంస్థలు, సినిమా థియేటర్లు, హొటళ్లు, ఫంక్షన్హాళ్లు, పరిశ్రమలు, వాణిజ్యం, బల్క్ నీటి సరఫరా, అపార్ట్మెంట్లు, ప్యాకేజ్డ్ డ్రింకింగ్ వాటర్ యూనిట్లపై నిఘా ఉంచి, ఎప్పటికప్పుడూ తనిఖీలు చేయాల్సి ఉంటుంది. నిర్దేశించిన మేరకు నీటి వినియోగాన్ని తెలుసుకునేం దుకు డిజిటల్ ఫ్లో మీటర్లు కూడా ఏర్పాటు చేసుకునేలా అవగాహన కల్పించాలి. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఉత్తర్వుల మేరకు ప్రతి నెలా ఆయా సంస్థలు వినియోగించే నీటి వివరాలు కూడా సేకరించాలి. అయితే, ఇవేమి పట్టించుకోక పోవడంతో జిల్లా వ్యాప్తంగా ప్రతి రోజు కోట్లాది లీటర్ల నీటి దుర్వినియోగం జరుగుతున్నదని స్వచ్ఛంద నీటి పొదుపు సంఘాలు పేర్కొంటున్నాయి. ఇప్పటికైనా జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి నిర్వీర్యమవుతున్న వాల్టా చట్టాన్ని పటిష్టం చేయాల్సిన అవసరముందనే అభి ప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

## రాజన్న సిరిసిల్ల జిల్లాలో భవన నిర్మాణ ఇతర నిర్మాణ కార్మికులకు రక్షణ కల్పించాలి. శ్రమ దోపిడి నుండి కాపాడాలి.

### శ్రమ దోపిడి నుండి కాపాడాలి.

### - తెలంగాణ లేబర్ యూనియన్

### - రాష్ట్ర అధ్యక్షులు కుతాడి శివరాజ్ డిమాండ్



సత్యమేవ జయతే - రాజన్న సిరిసిల్ల రాజన్న సిరిసిల్ల : రాజన్న సిరిసిల్ల వ్యాప్తంగా భవన నిర్మాణ ఇతర నిర్మాణ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం రక్షణ కల్పించి రాష్ట్ర ప్రభుత్వం లేబర్ కార్డులను ఇవ్వాలని తెలంగాణ లేబర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కుతాడి శివరాజ్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. జిల్లాలో భవన నిర్మాణ ఇతర నిర్మాణ కార్మికులకు కార్మిక సంక్షేమ బోర్డు నుండి లేబర్ కార్డు గాని. సంక్షేమ పథకాలు కానీ అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా వ్యాప్తంగా భవన నిర్మాణ ఇతర నిర్మాణ రంగంలోనూ వలస కార్మికులు ఎక్కడపడితే అక్కడ ఉన్నారని వారిని అతి తక్కువ రేటుకు బడ వ్యాపారాలు మానవ రవాణా చేసి. బ్రోకరులాతో మాట్లాడుకుని జిల్లాకు తీసుకొని వచ్చి ఇక్కడ రాత్రి, పగలు పనిచేయుచుకుంటూ వారి శ్రమదోపిడిని దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం రాజన్న సిరిసిల్ల జిల్లాలో భవన నిర్మాణ ఇతర నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికులకు రక్షణ కల్పించి. కార్మిక సంక్షేమ బోర్డు నుండి సంక్షేమ పథకాలు అందివ్వాలని. దళారుల నుండి వారిని కాపాడాలని డిమాండ్ చేశారు.

లేకుంటే తెలంగాణ లేబర్ యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా కార్మికుల కోసం న్యాయ పోరాటం చేస్తామని ఒక ప్రకటనలో రాష్ట్ర అధ్యక్షులు కుతాడి శివరాజ్ హెచ్చరించారు...

## ఘనంగా స్వయం పరిపాల దినోత్సవం



సత్యమేవ జయతే/హత్నూర: సంగారెడ్డి జిల్లా హత్నూర మండల పరిధిలోని నస్తీపూర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు స్వయం పరిపాల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు లోకనాథం,పర్యవేక్షణలో ఐదవ తరగతి విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి క్రింది తరగతుల విద్యార్థులకు పాఠాలు బోధించారు. డి ఈ ఓ ఎంఈఓ తరగతులను పర్యవేక్షించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి విద్యార్థుల మై ఉండి విద్యా బోధనలు నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని ఉపాధ్యాయులైన విద్యార్థులు అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరేష్, ప్రవళిక, విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పకడ్బందీ గా చేయాలి

**ఎస్సీ, ఎస్టీ, చట్టాల అవగాహన కై సివిల్ రైట్స్ డే అమలు చేయాలి**

**క్షేత్రస్థాయిలో బాధితులకు సత్వరన్యాయం జరిగేల చర్యలు తీసుకుంటాం**

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**కలెక్టరేట్ లో ఎస్సీ, ఎస్టీ జిల్లా స్థాయి విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశం**




సత్యమేవ జయతే:మెదక్ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు న్యాయం అందించే విధంగా పకడ్బందీ చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ స్పష్టం చేశారు. షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో జిల్లాస్థాయి విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశం గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగింది.కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి, అదనపు కలెక్టర్ నగేష్, ఆర్డీవోలు రమాదేవి, మహిపాల్ రెడ్డి, జై చంద్రారెడ్డి, షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి శశికళ, గిరిజన సంక్షేమ అధికారి నీలిమ, డీఎస్పీ మెదక్ ప్రసన్నకుమార్, సంబంధిత విజిలెన్స్ కమిటీ సభ్యులతో అట్రాసిటీ కేసుల నమోదు, పురోగతి, బాధితులకు చెల్లించాల్సిన పరిహారం, తదితర అంశాలపై కమిటీ సభ్యులతో కలెక్టర్ చర్చించారు.నమోదైన అట్రాసిటీ కేసులు, పరిష్కరించిన కేసులు, బాధితులకు అందిన పరిహారం వివరాలను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ
సివిల్ రైట్స్ డే అమలు చేస్తున్నామని
క్షేత్రస్థాయిలో కేసు పూర్వపరాలు పరిశీలించి బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారని వివరించారు.ఎస్సీ ఎస్టీ చట్టాల గురించి అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలని బాధితులకు పరిహారం అందించే విషయంలో నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటామన్నారు.
సబ్ డివిజన్ స్థాయిలో విజిలెన్స్ మానిటరింగ్ సమావేశాలు జరగాలని తెలిపారు. జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, అట్రాసిటీ కేసుల విషయంలో శరవేగంగా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.ఈ సమావేశం లో జిల్లా ఎస్సి, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రణాళికాబద్ధంగా యాసంగి ధాన్యం కొనుగోళ్లు

**నాణ్యమైన ధాన్యాన్ని చివరి గింజ వరకు మద్దతు ధరకు కొనుగోలు చేస్తాం**

**తాలు లేకుండా శుభ్రపరిచిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించాలి**

**గన్ని బ్యాగులు, ప్యాడీ క్లీనర్, వెయింగ్ యంత్రాలు అందుబాటులో ఉంచాలి**

**ధాన్యం తూకంలో పారదర్శకంగా ఉండాలి**

**షెడ్యూల్ ప్రకారం రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని వచ్చేలా చర్యలు**

**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**





సత్యమేవ జయతే:మెదక్ యాసంగి 2024-25 వరి పంట కొనుగోలు నిమిత్తం ధాన్యము కొనుగోలు కేంద్రాలను ఏప్రిల్ మాసంలో అవసరానికి తగ్గట్టుగా కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా పౌర సరఫరా శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యాసంగి ధాన్యం కొనుగోలు పై అదనపు కలెక్టర్ నగేష్ తో కలిసి సంబంధిత అధికారులతో కలెక్టర్ రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో తప్పనిసరిగా తాగు నీరు, విద్యుత్ వసతి కల్పించాలని, టార్పాలిన్లు, ప్యాడీ క్లీనర్లు, తూకం వేసే యంత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. ధాన్యం తూకంలో పారదర్శకంగా ఉండాలని, నిర్దేశించిన విధంగా కొనుగోళ్లు చేయాలని సూచించారు. నిర్దేశించిన బరువుకంటే ఎక్కువ ఎట్టి పరిస్థితుల్లోనూ చేయవద్దని ఆయన స్పష్టం చేశారు. రైతులు తాము కష్టపడి పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలని పిలుపు నిచ్చారు. రైతులు తమ ధాన్యాన్ని తాలు, తప్ప లేకుండా, తేమ శాతం 17 ఉండేలా చూసుకుని,నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూకేంద్రాలకు తరలించాలని సూచించారు. ప్రభుత్వంఏగ్రేడ్ ఏ రకం ధాన్యానికి క్వింటాలుకు రూ.2320 , సాధారణ రకానికి రూ.2300 నిర్ణయించినందని వెల్లడించారు. నిబంధనల మేరకు రైతులు తమ ధాన్యాన్ని శుభ్రంగా తీసుకువచ్చి, మద్దతు ధర పొందాలని సూచించారు.రబీ సీజన్ కోతలు మొదలవుతున్న దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని 21 మండలాల్లో ఏప్రిల్ మాసం నుండి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నట్లు తెలిపారు.ధాన్యాన్ని సేకరించేందుకు 480 కేంద్రాలు ప్రారంభించనున్నట్లు వివరించారు.రైతులకు టోకెన్లు ఇవ్వాలని, దాని ప్రకారం
కొనుగోళ్లు చేయాలని సూచించారు.ధాన్యం కొనుగోలు చేసినప్పుడు రైతు ఐరిస్ కూడా తీసుకోవాలని సూచించారు. ఆయా కొనుగోలు కేంద్రాలకు కేటాయించిన రైస్ మిల్లులకు ధాన్యాన్ని తరలించాలని, రైతులకు ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా శాఖల అధికారులు కొనుగోళ్లు నిత్యం పర్యవేక్షించాలని ఆదేశించారు.జిల్లాలో అవసరం మేరకు అన్ని పరికరాలు అందుబాటులో ఉన్నాయని అదనపు కలెక్టర్ వెల్లడించారు.టార్పాలిన్లు 14919, తూకం వేసే యంత్రాలు 700, ప్యాడీ క్లీనర్లు 500 తేమ శాతం చూసే మెషిన్లు 700 అందుబాటులో ఉన్నాయని తెలిపారు.జిల్లాలోని రైతులు వీటిని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ మద్దతు ధరకే ధాన్యాన్ని విక్రయించాలని అదనపు కలెక్టర్ సూచించారు.జిల్లా వ్యవసాయ అధికారి , వినయ్ డి ఎం సివిల్ సప్లై జగదీష్ కుమార్, జిల్లా పౌరసరఫల అధికారి సురేష్ రెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి, యాదయ్య,డిసిఒ కరుణాకర్, లీగల్ మెట్రాలజీ అధికారి, సుధాకర్, ఆర్డీవోలు మెదక్ రమాదేవి, తూప్రాన్ జై చంద్ర రెడ్డి, నర్సాపూర్ మహిపాల్ రెడ్డి ఐకెపి, పిఎ సి.ఎస్, మార్కెట్ చైర్మన్లు, రైస్ మిల్లర్స్, అసోసియేషన్, రవాణా శాఖ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ గృహకల్ప, ఇందిరమ్మ కాలనీలో ఉన్న పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి- సిపిఎం పోరు బాట.



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.. వికారాబాద్ జిల్లా. కేంద్రంలోని మున్సిపల్ పట్టణంలో రాజీవ్ గృహకల్ప, ఇందిరమ్మ కాలనీలో పర్యటించి కాలనీలో నెలకొన్న సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్ మాట్లాడుతూ ఈ కాలానికి చనిపోతే బొంద పెట్టుకోవడానికి జానెడు జాగలేదు. కాలనీలో అనేకమంది కార్మికులు పేదలు ఉన్నారు పట్టణంలో ఉపాధి హామీ పనులు కల్పించాలి. ఈ కాలోనిలో ప్రారంభంలో ఇందిరమ్మ కాలనీ, గృహకల్ప వాసులకు ఉచిత కరెంటు, ఉచిత నీరు, ఉచిత ఇంటిటాక్స్ అన్నారు ప్రభుత్వాలు మారుతున్న మళ్లీ టాక్స్ ల పేరుతో పేదలను ఇబ్బందుల గురి చేస్తున్నారు గృహకల్ప, ఇందిరమ్మ కాలనీలో ఇంటి టాక్స్, వాటర్ టాక్స్ కరెంట్ బిల్లులు కట్టాలని నిరంతరం పేదలను వేధిస్తున్నారు లేని ఇండ్లకు తాళాలు ఇస్తామని మునిసిపల్ అధికారులు బెదిరిస్తున్నారు ఈ కాలనీలో చాలీచాలని మంచినీళ్లు మూడు రోజులకు ఒకసారి వస్తున్నాయి వీధిలైట్లు సక్రమంగా లేవు సిసి రోడ్లు సక్రమంగా లేవు. డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా దెబ్బ తిన్నది వర్షాకాలంలో సముద్రం తలపించేలా వాటరు ఇండ్లలో చేరుతుంది అనేకసార్లు మున్సిపల్ అధికారులకు చెప్పిన పెడా చెవిన పెడుతున్నారు. పేదలంటే పట్టింపు లేకుండా పోయింది. ఒక్క ఇంటికి 12000 వేలు టాక్సు కట్టాలని వేధిస్తున్నారు. ఈ కాలనీలో నివాసము ఉంటున పేద ప్రజలకు కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పించాలని,ఉచిత కరెంటు, ఉచిత ఇల్లు టాక్స్, ఉచిత వాటర్,ఇవ్వాలి. స్మశాన వాటిక స్థలం, కమ్యూనిటీ హాల్, అంగన్వాడి భవనాలు వెంటనే మంజూరు చేయాలి కొత్త పెన్షన్లు కొత్త రేషన్ కార్డులు ఇవ్వాలి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మరియు రోడ్లు బాగు చేయాలి అందరికీ కొత్త పించన్లు కొత్త రేషన్ కార్డులు పెన్షన్ 500 గ్యాస్ డ్వాక్రా రుణాల మాఫీ ,6 గ్యారంటీలు అమలు చేయాలని,ఈ ప్రభుత్వానికి ఎమ్మెల్యే రాష్ట్ర గడ్డం ప్రసాద్ కుమార్ జిల్లా కలెక్టర్ డిమాండ్ చేశారు లేని పెద్ద ఎత్తున ఆందోళన పోరాటం చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో నరసింహులు,అజ్జింఖాన్ ప్రకాష్ రాజు మంగమ్మ రాములు ప్రకాష్ మహేశ్వరి శ్రీలత గోరయ్య షారిపబేగం ఈశ్వరమ్మ రేఖ అనిత నిర్మల రామచంద్రయ్య పుష్ప నవీన్ తదితరులు పాల్గొన్నారు

# క్రిస్టియన్, మైనారిటీలపై దాడులు ఆపాలి...



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.. పాస్టర్ ను హత్య చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలి అత్య వెనుక ఉన్న మతోన్మాద కుట్రలను వెలికి తీసి కఠినంగా శిక్షించాలి సిపిఎం, ప్రజాసంఘాలు డిమాండ్. గురువారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద పాస్టర్ ను అదేశం నిందితులను వెంటనే అరెస్టు చేయాలని నిరసన చేయడం జరిగింది ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు రాయల్ నవీన్ కుమార్, సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్ పాల్గొని మాట్లాడుతూ దేశంలో రోజు రోజుకు క్రిస్టియన్ మైనార్టీ లపై రోజు రోజుకు దాడులు హత్యలు అత్యాచారాలు పెరిగిపోతున్నాయి. దాడులు వెనుక దాగి ఉన్న మతోన్మాద కుట్ర దారులను వెలికి తీసి వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కేంద్ర రాష్ట్ర పాలకులను డిమాండ్ చేస్తున్నాము. భారతదేశం లౌకిక ప్రజాస్వామ్య దేశం, మత సమరసాన్ని కాపాడుదాం, భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం కొంతమంది కుట్ర దారులు దేశద్రోహులు దేశ వ్యతిరేకులు రాజ్యాంగ వ్యతిరేకులు కావల్సుకొని మత కలహాలు సృష్టించి రాజకీయ పబ్బం కోసం దాడులకు పాల్పడుతున్నారు. ఈ పాలకులు, రాజ్యం కలగజేసుకుని దాడులకు పాల్పడుతున్న వారిపై కఠినమైన చర్యలు తీసుకొని కటినంగా శిక్షించాలని పాలకులకు డిమాండ్ చేస్తున్నాము.పాలకులు చట్టాలను పటిష్టంగా అమలు చెయ్యాలి. లేనిచో పెద్ద ఎత్తున పోరాటాలకు పిలుపునిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో కె వి పి ఎస్ కన్నా, సిఐటియు శంకర్, సి బి టి దేవిడ్. సిపిఎం బి నర్సింలు శ్రీను కుమారు నర్సింలు అంజి దేవయ్య రాములు బుచ్చయ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**మహారాష్ట్ర పూణేలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి సమాధి నుంచి మట్టి తెచ్చి వికారాబాద్ జిల్లా కేంద్రంలో ప్రతిష్టించబోయే అంబేద్కర్ గారి విగ్రహ స్థాపన పునాదులలో వేసిన దళిత నాయకులు..**



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా..గురువారం స్థానిక వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్నెపల్లి చౌరస్తా వద్ద నూతనంగా ప్రతిష్టించబోయే డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహాన్ని ప్రతిష్టించడానికి దిమ్మె నిర్మాణానికి పునాదులు తీసి ఆ పునాదులలో మహారాష్ట్రలోని పూణేలో ని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి సమాధి నుంచి తెచ్చిన మట్టిని పునాదులలో వేసి ఈరోజు ప్రారంభించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో విగ్రహ కమిటీ సభ్యులు జగదీష్ , పి ఆనంద్ మాదిగ మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆర్ మహిపాల్ సిపిఎం జిల్లా కార్యదర్శి, భూముల కృష్ణయ్య, మల్లేష్ ,పవన్, వెంకటరత్నం, ఆలంపల్లి సురేష్, ఎర్రవల్లి రవీందర్, అశోక్, ఎకమామిడి నర్సింలు, టి ఆనంద్, రాజు బూరుగుపల్లి, పెద్ది అంజయ్య, రత్నం బూరుగుపల్లి, రమేష్ మాజీ కౌన్సిలర్, నర్సింలు మాజీ సర్పంచ్ గిర్గెట్ పల్లి, నరసింహులు ఎర్రవల్లి,రవి తదితరులు పాల్గొన్నారు.

# అనుమానాస్పద స్థితిలో మహిళా మృతి



సత్యమేవ జయతే టేక్మాల్ మార్చ్,27అనుమానాస్పదస్థితిలో ఓ మహిళా మృతి చెందిన సంఘటన మెదక్ జిల్లా మండల కేంద్రమైన టేక్మాల్ లో గురువారం చోటుచేసుకుంది వివరాల్లోకెళ్లే ఈవిధంగా ఉన్నాయి. టేక్మాల్ గ్రామానికి చెందిన చింత పోచమ్మ (40) అనే మహిళ బుధవారం సాయంత్రం 5 గంటల ప్రాంతంలో కల్లు తాగటానికి వెళ్తున్నాను అని చెప్పి ఇంటి నుండి బయలుదేరిందని, రాత్రి వరకు ఇంటికి తిరిగి రాకపోవడంతో నేను నాతోటి వాళ్లతో క్రీసి వెతుకుతుండగా రాత్రి8 గంటల ప్రాంతంలో నా తల్లి పోచమ్మ ఊరు చివర నగల పోలంలో విగత జీవిగా పడి ఉందని మృతురాలి కూతురు చింత జ్యోతిక ఫిర్యాదులో పెర్కోంది. తన తల్లి మృతిపై అనుమనంగా ఉందని ఈ సంఘటనపై సమాగ్ర విచారణ చేసి చర్య తీసుకోవాలని ఆ పిర్యాదులో పెర్కోన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు జరుపుతున్నట్లు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలిపారు.

# నార్సింగిలో గృహిణి ఆత్మహత్య.. ఇష్టం లేని పెళ్లే కారణమా..?



సత్యమేవ జయతే – నార్సింగి

నార్సింగి : అనుమానస్పద స్థితిలో ఓ వివాహితురాలు ఆత్మహత్య చేసుకున్న సంఘటన నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం చోటు చేసుకుంది. పూర్తి వివరాల్లోకి వెళితే%ా% సబితా రాయ్ కర్మాకర్, శుభజిత్ రాయ్ కర్మాకర్ భార్యాభర్తలు. తమ ఇద్దరు కుమారులతో కలిసి గత రెండు నెలల క్రితం నార్సింగికి వచ్చి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ వెనకాల ఓ ఇంట్లో అద్దెకుంటూ చిన్నచిన్న కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు.కాగా గురువారం ఉదయం శుభజిత్ పని కోసం బయటికి వెళ్లారు. కాసేపటికే ఆమె ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఎంతకీ ఆమె తలుపులు తెరవకపోవడంతో నాలుగేళ్ల కుమారుడు.. పక్కింటికి వారికి చెప్పాడు. స్థానికులు వచ్చి కిటికీ తలుపులు తీసి గదిలోకి చూడగా అప్పటికే సబితా రాయ్ ఆత్మహత్య చేసుకున్న ఆనవాళ్లు కనిపించాయి. అయితే గత కొన్నాళ్లుగా భార్యాభర్తల వద్ద చిన్నపాటి వివాదం చోటు చేసుకుంటుందని, గతంలోనూ సబితా రాయ్ తనకు వివాహం ఇష్టం లేదని పలువురుతో వాపోయినట్లు స్థానికులు తెలిపారు. ఈ కారణంగానే ఆమె ఆత్మహత్యకు పాల్పడి ఉంటుందని అనుమానిస్తున్నారు. కేసు నమోదు చేసుకున్న నార్సింగి పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

సత్యమేవ జయతే



# ఆస్తి పన్ను బకాయిలు.. 80 మందికి రెడ్ నోటీసులు జారీ



సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 2024–2025 ఆర్థిక సంవత్సరానికి ఆస్తి పన్ను వసూళ్లలో టార్గెట్‌ను చేరుకోవడం కష్టమే అనిపిస్తుంది. కార్పొరేషన్ పరిధిలో ఆస్తి పన్ను వసూళ్లకు అధికారులు అనేక చర్యలు చేపట్టిన ఫలితం అంతంత మాత్రమే కనిపిస్తుంది. ఆస్తి పన్ను చెల్లింపు ఇంకా మూడు రోజులే ఉండడంతో వారు లక్ష్యాన్ని చేరుకోవడం ఇబ్బందిగా మారింది.
బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మొత్తం ఆస్తి పన్ను చెల్లింపుదారులు 35982 మంది ఉండగా అందులో 22947 మంది ఆస్తి పన్నును చెల్లించినట్లు అధికారులు తెలిపారు. 2024–2025 ఆర్థిక సంవత్సరానికి డిమాండ్ మొత్తం 33 కోట్ల 80 లక్షలు ఉండగా నేటికీ 9 కోట్లు వసూళ్లు అయినట్లు అధికారులు తెలిపారు. దీంతో 59 శాతం ఆస్తి పన్ను వసూలు అయింది. గత ఏడాది ఆస్తి పన్ను మొత్తం 73 శాతం వసూలు అయింది. ఈ ఆర్థిక సంవత్సరం ముగింపు దగ్గర పడుతుండడంతో గత ఏడాది ఆస్తి పన్ను వసూలు శాతం చేరుకోవడం కూడా కష్టంగా కనిపిస్తుంది. పూర్తిస్థాయిలో ఆస్తి పన్ను వసూళ్లకు అధికారులు చర్యలు తీసుకున్నప్పటికీ ఆస్తి విలువ పెరగడంతో పన్ను వసూళ్లలో ఆలస్యం జరుగుతుందని సిబ్బంది పేర్కొంటున్నారు.

80 మందికి రెడ్ నోటీసులు జారీ..

బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఈ ఆర్థిక సంవత్సరానికి ఆస్తి పన్ను వసూలు కోసం అధికారులు మొండి బకాయిదారులు 80 మందికి రెడ్ నోటీసులను జారీ చేసినట్లు తెలిపారు. కాగా అందులో ఆస్తి పన్ను చెల్లించేందుకు ముందుకు వస్తున్నారని రెవిన్యూ అధికారి శివా తెలిపారు.

ఆస్తి పన్ను పెరగడమే ఇందుకు కారణమా?

బండ్లగూడ జాగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఆస్తిపన్నుదారులు గతంలో గ్రామ పంచాయతీ పరిధిలో ఉండేవి. కాగా గత ఐదేళ్లుగా గ్రామపంచాయతీల నుంచి మున్సిపల్ కార్పొరేషన్‌గా ఏర్పడడంతో ఆస్తి పన్నులు పెరిగాయి. దీంతో ఆస్తి పన్నుదారులు తమ ఆస్తి పన్నును చెల్లించేందుకు ఇబ్బందులు పడుతున్నట్లుగా పలువురు సిబ్బంది వాపోతున్నారు. ఒకేసారి ఆస్తి పన్ను రెండు మూడు రెట్లు పెరగడంతో ఆస్తి పన్ను చెల్లించేందుకు ఇబ్బందిగా ఉందని ఆస్తి పన్నుదారులు కూడా పేర్కొంటున్నారు. దీని కారణంగానే ఆస్తిపన్ను వసూలు నెమ్మదిగా కొనసాగుతున్నట్లు అధికారులు అభిప్రాయపడుతున్నారు.

# రుజువు చేస్తే చంద్రబాబుకు సాష్టాంగ నమస్కారం చేస్తా : అంబటి రాంబాబు



సత్యమేవ జయతే – అమరావతి అమరావతి : పోలవరం ప్రాజెక్టు పై ముఖ్యమంత్రి చంద్రబాబు గత వైసీపీ ప్రభుత్వంపై అన్ని అబద్దాలే మాట్లాడుతున్నారని వైసీపీ నాయకుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆరోపించారు. గురువారం ఏపీ సీఎం పోలవరం ప్రాజెక్టును సందర్శించి మీడియాతో మాట్లాడుతూ వైసీపీ పాలనపై విరుచుకు పడ్డారు. ఈ సందర్భంగా చంద్రబాబు చేసిన వ్యాఖ్యలను రాంబాబు తిప్పికొట్టారు. పోలవరం నిధులు ప్రభుత్వానికి మళ్లించినట్లు రుజువు చేస్తే చంద్రబాబుకు సాష్టాంగ నమస్కారం చేస్తానని అన్నారు. పోలవరాన్ని సర్వనాశనం చేసింది చంద్రబాబుయేనని విమర్శించారు. వైఎస్ జగన్ హయాంలో పోలవరం పనులు యుద్ధప్రాతిపదికన కొనసాగాయని వెల్లడించారు.
అబద్ధాలు చెప్పటంలో అందరికన్నా పెద్దవాడు, నిజాలు చెప్పటంలో అందరికన్నా చిన్నవాడు చంద్రబాబేనని ఎద్దేవా చేశారు. పోలవరం నిర్మాణం సమయంలో రాష్ట్ర ప్రభుత్వమే పోలవరానికి ముందుగా డబ్బులు ఖర్చు పెట్టిన తరువాత కేంద్రం రీయింబర్ చేయడానికి కేంద్రంతో చంద్రబాబు ఒప్పందం చేసుకున్నారని ఆరోపించారు. ఇందులో డబ్బుల మళ్లింపు ఎక్కడ ఉంటుందని ప్రశ్నించారు.

# ఉగాది బ్రహ్మోత్సవాలకు భారీ బందోబస్తు : నంద్యాల ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా

## సత్యమేవ జయతే - శ్రీశైలం



శ్రీశైలం : శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామి సన్నిధిలో జరగనున్న ఉగాది బ్రహ్మోత్సవాలకు పోలీసుశాఖ భారీ భద్రతా ఏర్పాట్లు చేసింది. రాష్ట్రంలో అక్కడక్కడ జరిగిన ఘటనలు దృష్టిలో పెట్టుకని బ్రహ్మోత్సవాలకు భారీగా భద్రతా సిబ్బందిని మోహరించినట్లు ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా పేర్కొన్నారు. అంకిత భావంతో, నిరంతరం అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వర్తిస్తారన్నారు. రాయలసీమలోని నంద్యాల, కుర్నూలు, కడప, అన్నమయ్య జిల్లాలకు చెందిన ఆరుగురు డీఎస్పీలు, 40 మంది సీఐలు, వంద మంది ఎస్సైలు, సుమారు 1500 మంది సివిల్ పోలీసులు, 200 మంది ఆర్మ్‌డ్ పోలీసులు, 200 మంది ఏపీఎస్పీ పోలీసులు, మరో వంద బంది స్పెషల్ పార్టీ పోలీసులను బందోబస్తులో మోహరించినట్లు పేర్కొన్నారు. ఉగాది బ్రహ్మోత్సవాల్లో సుమారు 800 సీసీ కెమెరాలు, మూడు డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ట్రాఫిక్ కోసం 15 బ్లూకోట్స్, పది రక్షక్ వెహికిల్స్‌ను వినియోగించనున్నట్లు పేర్కొన్నారు. దొంగతనాలను నివారించేందుకు క్రైమ్ పోలీసుల సేవలను వినియోగించనున్నట్లు తెలిపారు. సెక్యూరిటీలో భాగంగా బాంబ్ డిస్పోజల్ టీమ్స్, క్యూలైన్స్ వద్ద తనిఖీ చేసేందుకు డీఎఫ్ఎండీ, హెచ్‌హెచ్ఎండీల సేవలు వినియోగించనున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో నంద్యాల ఆర్ అడిషనల్ ఎస్పీ చంద్రబాబు, ఆత్మకూరు డీఎస్పీ రామంజీ నాయక్, శ్రీశైలం టౌన్–1 సీఐ జీ ప్రసాదరావు పాల్గొన్నారు.

# డా బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న గౌరవ శాసనసభ్యులు



సత్య మెవ జయతే మనూర్‌నూర్ మండల పరిధిలోని కమలాపూర్ గ్రామంలో ఈరోజు నూతనంగా ఏర్పాటు చేసిన డా బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న గౌరవ చెన్నూరు శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి గారు మరియు గౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి విగ్రహావిష్కరణ చేసి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలను వేసి వారిని స్మరించుకున్నారు అనంతరం వారు మాట్లాడుతూ డా బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహ మన దేశం కోసం రాజ్యాంగాన్ని రచించి ప్రపంచంలోనే ఒక గొప్ప వ్యక్తిగా నిలిచారని వారు చేసిన సేవలు మనం ఎప్పుడు మరచిపోనివని కానీ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని మరియు బాబాసాహెబ్ అంబేద్కర్ గారిని కించపరిచే విధంగా పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా గారు మాట్లాడిన తీరును ప్రజల గమనించాలని బిజెపి చేస్తున్న కుట్ర రాజకీయాలను తిప్పి కొట్టాలని వారు అన్నారు రాజ్యాంగ రక్షణ కోసం అందరం కలిసికట్టుగా పోరాటం చేయాలని కార్యక్రమంలో వారితో పాటు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి డిసిసి ప్రధాన కార్యదర్శి గారు రాకేష్ శెట్కర్ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి.

# గోదావరిఖని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న 2వ రోజు రిలే నిరాదీక్షకు మద్దతు

సత్యమేవ జయతే – గోదావరిఖని గోదావరిఖని : తేది 24 మార్చి 2025 రోజున హైదరాబాద్ చంపాపేట్ లో న్యాయవాది ఇజ్రాయిల్ ను అతి దారుణంగా నడిరోడ్డు మీద చంపిన దుండగుడు దస్తగిరిని శిక్షించాలనీ మరియు న్యాయవాదుల రక్షణ చట్టం తీసుకురావాలని.. గోదావరిఖని %దీూ=% అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు చేపట్టిన రిలే నిరాహార దీక్ష తో... 27/మార్చ్– ఈరోజు కు 2వ రోజు దీక్షలో.. ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు కనకం గణేష్ మహారాజ్ గారు పాల్గొని రిలే నిరాహార దీక్షకు మద్దతు తెలియజేయడం జరిగింది...
ఈ కార్యక్రమంలో కనకం గణేష్ మహారాజ్ గారు మాట్లాడుతూ హైదరాబాద్ చంపాపేట్ లో ఇజ్రాయిల్ అనే అడ్వకేట్ ను అతి దారుణంగా నడిరోడ్డు న చంపిన దస్తగిరీ అనే దుర్మార్గున్ని... కఠినంగా శిక్షించాలని.. న్యాయవాదుల పైన జరుగుతున్నటువంటి ఇలాంటి దడులు ముందు ముందు కాకుండా ఇలాంటి దాడుల పట్ల కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి భారతదేశ వ్యాప్తంగా న్యాయవాదుల పైన జరుగుతున్నటువంటి దాడులను అరికట్టేందుకు భారతదేశం వ్యాప్తంగా ప్రత్యేక న్యాయవాదుల రక్షణ చట్టాన్ని తేవాలని ధర్మ సమాజ్ పార్టీ పెద్దపల్లి జిల్లా నాయకులు కనకం గణేష్ మహారాజ్ గారు డిమాండ్ చేయడం జరిగింది.. న్యాయవాదుల పైన జరుగుతున్న తాళ్లపట్టు నిశిస్తూ రక్షణ చట్టం తెచ్చేంత వరకు భారతదేశ మరియు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యావతులు




చేస్తున్న పోరాటానికి ధర్మ సమాజ్ పార్టీ దశరథంగా మద్దతు తెలియజేస్తుందని మరియు రక్షణ చట్టం తెచ్చేంత వరకు మీతో పాటు ధర్మ సమాజ్ పార్టీ కూడా న్యాయవాదులకు తోడుంటుందని గోదావరిఖని బార్ అసోసియేషన్ న్యాయవాదులకు మాట ఇవ్వడం జరిగింది.. ఈ రిలే నిరాహార దీక్షలో గోదావరిఖని బార్ అసోసియేషన్ అధ్యక్షులు తౌటం సతీష్ గారు మరియు న్యాయవాదులు శైలజ మేడం గారు , శానవాజ్ గారు అసంపల్లి రవికుమార్ గారు ఇరుగురాళ్ల సంతోష్ గారు పెద్దల్లి ప్రకాష్ గారు లింగస్వామి గారు తదితరులు న్యాయవాదుల తో పాటు నాయకులు దబ్బెట సందీప్, మంతెన రమకాంత్ పాల్గొన్నారు

# ప్రవీణ్ పగడాల మృతిపై సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపించాలి

## - కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్

సత్యమేవ జయతే – సంగారెడ్డి సంగారెడ్డి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రాజమండ్రి వద్ద రోడ్డు ప్రమాదంలో మరణించిన ప్రవీణ్ పగడాల మృతి అనుమానాస్పదంగా ఉందని, తక్షణమే సిట్టింగ్ జడ్జితో న్యాయవిచారణ జరిపించాలని కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమేల మానిక్ డిమాండ్ చేశారు. గురువారం రోజు సంగారెడ్డిలో కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) ముఖ్య కార్యకర్తల సమావేశం స్థానిక సంఘం జిల్లా కార్యాలయంలో జరిగింది..
ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రవీణ్ మరణం అనేక అనుమానాలకు దారి తీస్తుందని, తమ కుటుంబ సభ్యులు క్రైస్తవ పాస్టర్లు పేర్కొంటున్న విధంగా ఇది ఆత్మహత్య కాదు హత్యేనని చెప్పిన దానిపై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలన్నారు. క్రైస్తవులపై దాడులు అరికట్టాలని అన్నారు.
మతం వ్యక్తిగత విశ్వాసం లాగా ఆయన భావించి క్రిస్టియన్ మతాన్ని స్వీకరించాడని, వివిధ టీవీ డిబేట్ లలో తన మత లోని మంచి అంశాలను చెబుతూనే సమాజంలో జరుగుతున్న అనేక రకాల అవమానాలను ఎండగట్టారని చెప్పారు దళితులపై దాడులు జరిగినప్పుడు పలుమార్లు చర్చించే వాడని గుర్తు చేశారు మత విద్వేషాలు రెచ్చగొట్టే ఉన్మాదులు ఏ మతంలో ఉన్న దేశానికి ప్రమాదమేనని అన్నారు తన ప్రసంగాల కింద అనేక రూపాలలో ఆయనను చంపుతామని బెదిరింపులము కూడా పాల్పడ్డారని




అలాంటివారిని విచారించాలన్నారు.
ఒక మనిషిని మరొక మనిషి చంపుకోవడం అవమానించడం కించపరచడం అనేది ఏ మతం చెబుతది అన్నారు. ప్రవీణ్ పగడాల మృతి పట్ల కేవిపిఎస్ ప్రగాఢ సంతాపం ప్రకటిస్తుందని ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి ప్రకటించారు
ఈ సమావేశంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పి అశోక్ జిల్లా ఉపాధ్యక్షులు మద్దూరు శివకుమార్, కె. సుభాష్, జిల్లా సహాయ కార్యదర్శులు బి ప్రవీణ్, ఎహ్ దాస్ తదితరులు పాల్గొన్నారు..

# పది ప్రశ్నపత్రాలు లీక్.. ఎస్ఎస్‌సీ బోర్డు వద్ద బీఆర్ఎస్వీ ధర్నా

సత్యమేవ జయతే – హైదరాబాద్ హైదరాబాద్ : రాష్ట్రంలో పదవ తరగతి ప్రశ్నపత్రాలు లీక్ అవ్వడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్వి రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో నాంపల్లిలోని ఎస్–ఎస్‌సీ బోర్డు కార్యాలయాన్ని ముట్టించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా భారీ ధర్నా నిర్వహించారు.
సీమాంధ్ర కార్పొరేట్ విద్యాసంస్థలతో కుమ్మక్కై పదోతరగతి ప్రశ్నపత్రాలను రేవంత్ రెడ్డి అమ్ముకున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి విద్యాశాఖను తన వద్దే ఉంచుకున్నప్పటికీ పరీక్షలకు ముందు సమీక్షించకుండా, పరీక్షలు నిర్వహించడం వల్లే నకిరేకల్, మంచిర్యాల, వికారాబాద్, జుక్కల్‌లో పేపర్ లీకు జరిగిందని బీఆర్ఎస్వి రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ ఆరోపించారు. పేపర్ లీకేజీలకు బాధ్యత వహిస్తూ విద్యాశాఖ బాధ్యుడైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. పేపర్ లీక్ భాధ్యులను వేంటనే ఆరెస్ట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.
రాష్ట్రంలో ఇప్పటివరకు నాలుగు పరీక్షలు నిర్వహిస్తే నాలుగు ప్రశ్నపత్రాలు లీక్ అవ్వడం చూస్తుంటే విద్యాశాఖ ఎంత నిర్లక్ష్యంగా ఉందో అర్థమవుతుందన్నారు. కార్పొరేట్ పాఠశాలలతో కుమ్మక్కై కాంగ్రెస్ ఎమ్మెల్యేలే లీకులకు పాల్పడటం సిగ్గుచేటు అన్నారు. పరీక్షలు సరిగ్గా నిర్వహించమని కోరితే రేవంత్ రెడ్డి డైరెక్షన్లో కేటీఆర్‌పై నకిరేకల్‌లో అక్రమ కేసు పెట్టారన్నారు. ముఖ్యమంత్రి పేషి నుండి ఆర్డర్ రాగానే సెకండ్లలో కేసులు నమోదు చేస్తున్నారు.. కానీ పేపర్ లీకేజీ కేసులో అసలు నిందితులను తప్పించారని ఆయన అన్నారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి చిల్లర వేషాలు




మానుకోవాలని పోలీసులు చట్ట ప్రకారం నడుచుకుంటే మంచిదన్నారు. పిల్లల భవిష్యత్తుతో ఆడుకుంటున్నది కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. మేము న్యాయ పరంగా కొట్లాడుతామన్నారు. ఎన్ని కేసులు పెట్టుకుంటారో పెట్టుకోండి కానీ మేము అధికారంలోకి వచ్చాక అన్ని తేల్చుతామన్నారు. బీఆర్ఎస్వి రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ తో పాటు విద్యార్థి సంఘాల నాయకులను పోలీసులు ఆరెస్ట్ చేశారు.
ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు తుంగ బాలు, కడారి స్వామి యాదవ్, చటారి దశరథ్, కాటం శివ, నర్సింగ్,శ్రీను నాయక్, మిద్దె సురేష్, శ్రీకాంత్ ముదిరాజ్, నాగేందర్ రావు, కల్వ నితీష్, సాయి గౌడ్, రాకేష్, రెహమాత్ తదితర విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

# ధ్వజారోహణంతో వైభవంగా

# కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

సత్యమేవ జయతే - తిరుపతి
తిరుపతి : తిరుపతి శ్రీ కోదండరామస్వామి వారి ఆలయంలో గురువారం ధ్వజారోహణంతో వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. కంకణ బట్టర్ భరత్ కుమార్ దీక్షితులు ఆధ్వర్యంలో మేష లగ్నంలో ధ్వజారోహణ ఘట్టాన్ని నిర్వహించారు. గరుత్మంతుని చిత్రంతో కూడిన ధ్వజపటానికి అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అనంతరం అర్చకుల వేదమంత్రోచ్చారణలు, భక్తుల గోవింద నామస్మరణ, రామనామ జపముల మధ్య ధ్వజపటాన్ని ధ్వజస్తంభంపైకి అధిష్ఠింపచేశారు. సకల దేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించడంతోపాటు సమాజశ్రేయస్సుకు, వంశాభివృద్ధికి ధ్వజారోహణం దోహదపడుతుందని అర్చకులు తెలిపారు. అనంతరం సీతా లక్ష్మణ సమేత కోదండరామస్వామివారి ఉత్సవర్లకు శాస్త్రోక్తంగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనంలతో అభిషేకం చేశారు.

గోవిందరాజస్వామి ఆలయంలో ఘనంగా కోయిల్ ఆళ్వార్ తి ం ` ు వ ు ం జ న ం
తిరుపతి శ్రీ గోవిందరాజస్వామి ఆలయంలో గురువారం ఉదయం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం ఘనంగా జరిగింది. ఆలయంలో మార్చి 30న ఉగాది ఆస్థానం సందర్భంగా కోయిల్ ఆళ్వార్





తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని అర్చకులు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈవో శాంతి, ఏఈవో ముని కృష్ణారెడ్డి, సూపరింటెండెంట్ చిరంజీవి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ రాధాకృష్ణ, అర్చకులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న

# నారాయణఖేడ్ శాసనసభ్యులు




ఇంత పెద్ద ఎత్తున ఇఫ్తార్



సత్యమేవజయతేబినారాయణఖేడ్నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణ పరిధిలోని సాయి బాబా ఫంక్షన్ హాల్ లో ఈరోజు పవిత్ర రంజాన్ ను పురస్కరించుకొని ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో పాల్గొని ముస్లిం సోదరులకు పండ్లను తినిపించి ఉపవాసం విరమింపజేసిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ముందుగా రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు అనంతరం ముస్లిం సోదరులు అందరూ ఎమ్మెల్యేనీ సన్మానించి విందును ఏర్పాటు చేసినందుకు ప్రభుత్వానికి మరియు ఎమ్మెల్యేకి ముస్లిం సోదరులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి, మాజీ జిల్లా ప్రణాళిక సంఘం సభ్యులు నగేష్ కుమార్ శేట్కర్ , రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాకేష్ శేట్కర్ మరియు మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప షేట్కర్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దారం శంకర్ సెట్ , మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు,కాంగ్రెస్ మండల అధ్యక్షులు తాహెర్ , మాజీ ఎంపిటిసి ముంతాజ్ సెట్ , మొయినుద్దీన్, షారుక్ ఖాన్, రమేష్ చౌహాన్, మాజీ ఎంపీటీసీ పండరి రెడ్డి ,మాజీ సర్పంచ్లు,మాజీ ఎంపీటీసీలు,మరియు నారాయణఖేడ్ నియోజకవర్గ ముస్లిం పెద్దలు మరియు యువకులు ముస్లిం సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అఖండ హరిన సప్తహా ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ప్రణాళికసంఘం మాజీ సభ్యులు

సత్యమేవజయతేబినారాయణఖేడ్నారాయణఖేడ్ మండలంలోని చప్తా కే గ్రామంలో ఏడు రో జులుగా కొనసాగుతున్న అఖండ హరినామ సప్తాహం గురువారం రోజు ఘనంగా ముగిసింది. ఈ అఖండ హరినామ సప్తహ ఆధ్మాత్మిక కార్య క్రమంలో భాగంగా బ్రహ్మముహుర్తాన స్వామి వారికి కాఖడహారతితో పాటు ప్రత్యేకపూజలు చేశారు. మహారాష్ట్రకు చెందిన అంబదాస్ మహారాజ్, కేదార్ పూజారి శివలింగ్ స్వామి గార్లు భక్తులను ఉద్దేశించి ప్రవచనాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత ఉంటుందని పేర్కొన్నారు. దైవ నామస్మరణ చేస్తే భగవంతునికి ప్రీతి పాత్రులవుతా రన్నారు. గ్రామంలోని ప్రతి ఒక్కరు సన్మార్గంలో నడవాలని సూచించారు. ప్రతి సంవత్సరం గ్రామంలో అఖండహరినామ సప్తాహం నిర్వహించడం వలన ప్రతి ఒక్కరిలో ఆధ్యాత్మిక భావనలతో పాటు క్రమశిక్షణ, జీవన విధానంలో



మార్పు వచ్చి, వ్యవసనాలకు, దురలవాట్లకు దూరంగా ఉండటానికి ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాలదేవి నగేష్ షేట్కార్ దంపతులు పీసీసీ సభ్యులు కే శ్రీనివాస్ పాల్గొని అభిషేకం నిర్వహించారు గ్రామస్తులు తదితరులు హాజరై ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని తిలకించారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన మాజీ శాసనసభ్యులు



సత్యమేవజయతేబినారాయణఖేడ్నారాయణఖేడ్ మండలం సంజీవనరావుపేట్ గ్రామానికి చెందిన కృష్ణవేణి ఆసుపత్రి వైద్య ఖర్చుల కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 60,000 రూపాయల చెక్కును మరియు నాగారం అంబయ్య ఆసుపత్రి వైద్య ఖర్చుల కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 31,000 రూపాయల చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహా రెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు టీఆర్ఎస్వి రాష్ట్ర జనరల్ సెక్రెటరీ శ్రేయ రెడ్డి,మాజీ జడ్పీటీసీ లక్ష్మీబాయి రవీందర్ నాయక్, మండల పార్టీ అధ్యక్షులు విఠల్ రావు పటేల్, మాజీ అధ్యక్షులు సాయి రెడ్డి, మాజీ ఎంపీటీసీ భూపాల్, గ్రామ పార్టీ అధ్యక్షులు పోచయ్య, టీఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు అంజాగౌడ్, కురుమ సంఘం తాలూకా ఉపాధ్యక్షులు మల్గొండ, మాజీ సర్పంచ్లు వెంకటేశం, సిద్ధూ, సురేష్ నాయకులు ఇస్మాయిల్,మచ్చేందర్, దస్తగిరి, తదితరులు ఉన్నారు.

## ఈ తక్షిల పాఠశాల బస్సు డ్రైవర్ ను ఘనంగా వీడ్కోలు పలికిన యాజమాన్యము



సత్యమేవజయతేబినారాయణఖేడ్నానారాయణఖేడ్ మండలం జుజాల్ పూర్ శివారులో గల ఈ తక్షిల పాఠశాలలో గత మూడు సంవత్సరాల నుండి బస్సు డ్రైవర్ గా పనిచేస్తున్న కోటగిరి వెంకటేశం గారికి అనారోగ్య సమస్యల వలన విరామం తీసుకోవడం జరిగింది దానికి విద్యార్థులని మూడు సంవత్సరాల నుంచి సురక్షితంగా సమయపాలన పాటిస్తూ మంచి పనితీరుని కనబరిచారు దానికి స్కూల్ కరస్పాండెంట్ శరత్ కుమార్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు సన్మానంతో అభినందనలు తెలియజేశారు

## దర్శకుడు మెహర్ రమేష్ ఇంట్లో విషాదం..

## సంతాపం తెలిపిన పవన్ కళ్యాణ్



సత్యమేవ జయతే - అమరావతి
అమరావతి : టాలీవుడ్ దర్శకుడు మెహర్ రమేష్ ఇంట్లో విషాదం చోటు చేసుకుంది. అతడి సోదరి మాదాసు సత్యవతి గురువారం రోజు హైదరాబాద్‌లో తుదిశ్వాస విడిచింది. దీంతో టాలీవుడ్ ప్రముఖులు ఆమె మృతి పట్ల సంతాపం వ్యక్తం చేస్తున్నారు. తాజాగా ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కూడా సత్యవతి మృతిపట్ల తన సంతాపాన్ని తెలియజేశారు. సత్యవతి మరణ వార్త తనను ఎంతగానో కలచివేసిందని, ఆమె ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటున్నానని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టారు. దర్శకుడు మెహర్ రమేశ్ సోదరి శ్రీమతి మాదాసు సత్యవతి గారు ఈరోజు హైదరాబాద్‌లో తుదిశ్వాస విడిచారని తెలిసి ఎంతో బాధపడ్డాను. శ్రీమతి సత్యవతి గారి ఆత్మకు శాంతి కలగాలని దేవుణ్ణి కోరుకుంటున్నాను. వారి కుటుంబం విజయవాడలోని మాచవరం ప్రాంతంలో నివసించేది. చదువుకునే రోజుల్లో వేసవి సెలవులు వచ్చినప్పుడు వారి ఇంటికి వెళ్లేవాళ్లం. రమేష్, సత్యవతి గారు మరియు కుటుంబంలోని ఇతర సభ్యులతో కలిసి ఎంతో ఆనందంగా సమయం గడిపిన జ్ఞాపకాలు ఉన్నాయి. శ్రీమతి సత్యవతి గారి కుటుంబ సభ్యులకు నా హృదయపూర్వక సానుభూతిని తెలియజేస్తున్నాను.

## తుపాకీతో ఓపెన్ టాప్ జీపులో హల్‌చల్..

## కేసు నమోదు



సత్యమేవ జయతే - హైదరాబాద్
హైదరాబాద్ : అర్ధరాత్రి వేళ ఓపెన్ టాప్ జీప్‌లో ప్రయాణిస్తూ చేతిలో తుపాకీతో హల్‌చల్ చేసిన గుర్తు తెలియని వ్యక్తులపై బంజారాహిల్స్ పోలీసులు క్రిమినల్ కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళితే.. బంజారా హిల్స్ రోడ్ నెంబర్-1లోని సర్వీ హెూటల్ సమీపంలో కొంతమంది యువకులు ఓపెన్ టాప్ జీప్‌లో అతివేగంగా ప్రయాణిస్తూ గట్టిగా కేకలు వేస్తుండడంతోపాటు రోడ్డు మీద పోయే వారిని భయభ్రాంతులకు గురిచేశారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో ఇన్‌స్టాగ్రామ్‌లో వైరల్ అయింది. యువకుల్లో ఒకరు తన చేతిలో తుపాకీ గాల్లోకి చూపిస్తూ హల్చల్ చేశారు. దీంతో ఈ వీడియోను ఇన్‌స్టాగ్రామ్‌లో గుర్తించిన బంజారాహిల్స్ పోలీసులు సుమోటోగా ఆకతాయిల మీద బీఎన్ఎస్ 125, 292,351(2) తో పాటు ఆర్మ్స్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితుల కోసం గాలింపు చేపట్టారు.

## పలువురికి CMRF చెక్కులు

## అందించిన ఉమ్మడి జిల్లా మాజీ ప్రణాళిక

## సంఘం సభ్యులు



సత్యమేవజయతేబినారాయణఖేడ్నారాయణఖేడ్ నియోజకవర్గంలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎం సహాయనిది నుండి మంజూరు అయిన చెక్కులను ఉమ్మడి జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నగేష్ షెట్కార్, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాకేష్ షెట్కార్, పీసీసీ సభ్యులు కే శ్రీనివాస్ అందించినారు
లబ్ధిదారులు దాడే జనబాయి 60000ం37000,శేరి ప్రభాకర్ 60000
వి.భూలిబాయి 24000,నీరుడి రామవ్వ 60000,కె. విజయ్ కుమార్ (33000),
పాశపు అభిషిత్ రెడ్డి (59000) గార్లకు చెక్కులను అందించారు ఈ కార్యక్రమం లో మున్సిపల్ తాజా మాజీ కౌన్సిలర్ వివేకానంద మహేందర్,నారాయణఖేడ్ నియోజికవర్గం బీసీ సెల్ అధ్యక్షులు సాయిలు పటేల్, నారాయణఖేడ్ నియోజికవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు సాయిలు,శివకుమార్, శ్రీనివాస్ రెడ్డి, నర్సింలు, సాయి చరణ్, రాజు నాయక్,తదితరులు కలరు

## సీఎం రిలీఫ్ ఫండ్ ఎల్వోసీ అందజేసిన

## ఎంపీ కూతురు శివాని షేట్కార్



సత్యమేవజయతేబినారాయణఖేడ్జహీరాబాద్ నియోజికవర్గం ఝరాసంగం మండల్ బొపన్ పల్లి గ్రామానికి చెందిన బంటు నర్సప్ప గారికి అత్యవసర చికిత్స నిమిత్తం జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ ఆదేశల మేరకు సీఎం సహాయనిది నుండి మంజూరైనా 2.5(లక్షల ) ఎల్ఓసి చెక్కును ఎంపీ కూతురు శివాని షేట్కార్ బాధితుడి కుటుంబ బంధువులకు అందించి మాట్లాడుతూ పేదల పాలిట సీఎం సహాయనిది ఫండ్ వరం లాంటిదని తెలిపారు

## ఎడిటోరియల్

### మీడియా పిల్లి మెడలో గంట కట్టేదెవరు?




తిలాపాపం తలాపిడికెడు అన్నచందంగా మీడియా రంగం దుస్థితికి, పెడపోకడలకు రాజకీయనేతల సహా అందరూ బాధ్యులే. ఒకప్పుడు రాజకీయ సేవ, పత్రికా సేవ ఒకే నాణేనికి బొమ్మా బొరుసు. ఇప్పుడు రాజకీయం కాస్తా వ్యాపారమైంది. రాజకీయ అధికారముంటే ఏదైనా సాధించవచ్చు, తిరుగేఉండదన్న భావనలు ప్రబలమవడంతో దాని కోసం అర్రులు చాస్తున్నారు. అడ్డదారులు తొక్కుతున్నారు. ఈ క్రమం లో పత్రికలు, చానళ్లు, సోషల్ మీడియాలు పావులుగామారి పల్లకీ సేవలందిస్తున్నాయి.

గొంగట్లో అన్నం తింటూ వెంట్రుకలు వస్తున్నాయని వగచి ఏం ప్రయోజనం? ఇప్పటికైనా సమయం మించిపోలేదు. అవినీతి ఊబిలో కూరుకుపోతున్న వ్యవస్థలన్నింటినీ సమూలంగా ప్రక్షాళన చేయగలిగితే మీడియా వ్యవస్థ కూడా దారికివస్తుంది. ఒక్క మీడియాను మాత్రమే వేరు చేసి సరిదిద్దుతామని, నీతి పాఠాలు బోధిస్తామని అంటే కుదిరే పనికాదు. మీడియా పిల్లిమెడలో ఎవరు గంట కడతారన్నదే అసలు ప్రశ్న. ఎవరికి నచ్చినా, నచ్చకపోయినా కొన్ని సూచనలు నాకు తోచినవి పొందుపరుస్తున్నాను. వాటితోనే సమస్య కొలిక్కి వస్తుందన్న ఆశలేమీ నాకు లేవు.

రాజకీయ నాయకులు

1. ఏ స్థాయి రాజకీయ నాయకులైనా పదవులతో నిమిత్తం లేకుండా తమ ప్రచార అవసరాల కోసం మీడియా వారిని దువ్వటం, ప్రలోభపెట్టడం, ప్రసన్నం చేసుకోవడం, ప్రత్యర్థులపై ఎగదోయటం వంటి అనైతిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలి.
2. ఏ మీడియాలో పని చేస్తున్న రిపోర్టర్లయినా తమ వృత్తిధర్మాన్ని మాత్రమే నిర్వహిస్తున్నారనే స్పృహ నేతలకు ఉండాలి. మీడియా సమావేశాల్లో కొంతమంది విలేకరులను మీడియా పేరు పెట్టి గేలి చేయటం, కించపరచటం వంటి దుందుడుకు పనులను మానుకోవాలి.
3. ఆయా రాజకీయ పార్టీలు ప్రత్యర్థులను కించపరటానికి, ట్రోల్ చేయటానికి సోషల్ మీడియా ప్లాట్ ఫామ్‌లను నిర్వహించటం, వాడుకోవటం మానుకోవాలి.
4. అధికార, ప్రతిపక్ష నాయకులు, అసెంబ్లీ సహా ఏ బహిరంగ వేదికలోనూ ప్రత్యర్థులపై బరితెగించి అసభ్యంగా మాట్లాడకుండా స్వీయ నియంత్రణ పాటించాలి.
5. ద్వితీయ శ్రేణి నాయకులు తమ అధినాయకుడి దృష్టిని ఆకర్షించటానికి నోటికి ఇష్టం వచ్చినట్లు ప్రత్యర్థుల గురించి మాట్లాడితే పర్యవసానాలు తామే ఎదుర్కోవలసి వస్తుందని గుర్తించాలి.
6. రాజకీయమనేది ప్రజలకోసం నిర్దేశించిన స్వచ్ఛంద సేవ అనే మౌలిక సత్యాన్ని గుర్తించి ప్రజాసమస్యలపై నిరంతర అధ్యయనం, విషయావగాహనతో సబ్జెక్టు పరిమితమై మాట్లాడాలి.
7. సొంత పత్రికలు, టివి ఛానళ్లలో తమ గురించి ఎంత బాకాలూదినా గెలుపు ఓటములను అది ప్రభావితం చేయటం లేదు.

# నాలుగు చక్రాల బుల్డోజర్ న్యాయం




నాలుగు చక్రాల బుల్డోజర్ న్యాయం
%మీుతీఎష్ట్ర 27, 2025 12:11ూవీ
31
–ాాంజవతీఅంవవఎవత్ –

ూష్టుతీవ
ఎబశ్రీశ్రీనశీఓవతీ యబర్‌అషెవ శీఅ ఖీశీబతీ ష్టవవశ్రీం
–ాాంజవతీఅంవవఎవత్ –

%దేశంలోని కొన్ని రాష్ట్రాల్లో ఇప్పుడు బుల్డోజర్ న్యాయం నాలుగు చక్రాలపై విచ్చలవిడిగా నడుస్తోంది. దీనికి బ్రేకులు లేవు. న్యాయస్థానాలు ఇచ్చిన ఆదేశాలు అందేలోగా ఈ బుల్డోజర్ అంతా నేలమట్టం చేసి ఎంచక్కా వెళ్లిపోతుంది. దీని చక్రాల కింద శిథిలమైన నివాసాల పునాదులు ఎందరినో నిరాశ్రయులను చేస్తున్నాయి. బిజెపి పాలిత రాష్ట్రాల్లోనే ఇలాంటి దారుణ సంఘటనలు జరగడం విశేషం. మహారాష్ట్రలో గత వారం రోజుల్లో కొన్ని వర్గాల మధ్య చెలరేగిన సంఘర్షణలు నిందితుల ఇళ్లను బుల్డోజర్లతో కూల్చివేయడానికి దారితీశాయి. కోర్టునుంచి స్టే వచ్చేలోగా కొన్ని గంటల్లోనే ఇళ్లు నేలమట్టం కావడం చర్చనీయాంశం అవుతోంది. కమలనాథుల ఏలుబడిలో కోర్టు ఉత్తర్వులకు కూడా విలువ లేకుండా పోయిందా? అన్న ప్రశ్న తలెత్తక మానదు.

మహారాష్ట్రలోని శంభాజీనగర్‌లో 18వ శతాబ్దానికి చెందిన మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు సమాధిని తొలగించాలని ఒక వర్గనుంచి డిమాండ్లు ఎక్కువ కావడం, దానిని మరోవర్గం వ్యతిరేకించడం, ఈలోగా మతపరమైన వస్తువులు దహనం చేసినట్టు కొంతమంది సామాజిక మాధ్యమాల ద్వారా వదంతులు వ్యాప్తి చేయడం తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. మైనారిటీ డెమోక్రాటిక్ పార్టీ నాయకుడు ఫరీమ్ ఖాన్, మరో నిందితుడు యూసఫ్ షేక్ ఈ వదంతులు వ్యాప్తి చేశారని పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. అంతేకాదు వారి నిర్మాణాలను కూల్చివేయడానికి సిద్ధమయ్యారు. దీంతో వీరు ముంబై హైకోర్టును ఆశ్రయించగా కోర్టునుంచి స్టే ఉత్తర్వులు వచ్చేలోపుగానే ఫరీమ్ ఖాన్ ఇళ్ల నిర్మాణాలన్నీ బుల్డోజర్‌తో కూల్చివేశారు. మరో నిందితుడు యూసఫ్ షేక్ ఇళ్లనిర్మాణం మాత్రం కోర్టు ఆదేశాలతో కూల్చకుండా అధికారులు ఆపేశారు. దీనిపై కోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇళ్ల యజమానులను విచారించకుండా ఏకపక్ష నిర్ణయం తీసుకోవడాన్ని తప్పుపట్టింది. కూల్చివేతలు చట్టవిరుద్ధంగా జరిగినట్టు నిరూపణ అయితే జరిగిన నష్టపరిహారం అధికారులు చెల్లించవలసి వస్తుందని హెచ్చరించింది. ఇదే విధంగా మహారాష్ట్ర డిప్యూటీ సిఎం ఏక్‌నాథ్ షిండేను ద్రోహి అని ప్రముఖ స్టాండప్ కమెడియన్ కునాల్ కామ్రా వ్యాఖ్యానించడంతో ఆయన ప్రదర్శన ఇచ్చిన హాబిటాట్ క్లబ్ నిర్మాణాన్ని బృహన్ ముంబై కార్పొరేషన్ కూల్చివేసింది.

దీన్ని బట్టి పాలకవర్గాలను తీవ్రంగా వ్యతిరేకించే వారి ఇళ్లు బుల్డోజర్లతో నేలమట్టం కాకతప్పదు అన్న ఒక హెచ్చరిక ప్రజలకు అందుతోంది. ఉత్తరప్రదేశ్‌లో యోగి ఆదిత్యనాథ్ నేతృత్వం లోని ప్రభుత్వం మొదలు పెట్టిన ఈ బుల్డోజర్ న్యాయం ఉత్తరప్రదేశ్‌ను దాటి మధ్యప్రదేశ్‌లోకి తరువాత మహారాష్ట్ర వంటి కమలనాథుల పాలిత రాష్ట్రాల్లోకి కార్చిచ్చులా వ్యాపిస్తోంది. అక్రమ నిర్మాణాలు కావచ్చు లేదా నిందితులు నేరస్థులు కావచ్చు.. అన్నిటికీ బుల్డోజర్ తీర్పు చెప్పడం మన ప్రజాస్వామ్య దేశం లో ఎంతవరకు న్యాయం? 2022లో సుప్రీం కోర్టు ఆదేశాలను కూడా పట్టించుకోకుండా ఢిల్లీ జహంగీర్‌పురిలో ఉత్తర ఢిల్లీ నగరపాలక సంస్థ బుల్డోజర్లతో ఇళ్లను కూల్చివేయడం సంచలనం కలిగించింది. ముస్లింలపై విద్వేషకాండే ఈ కూల్చివేతలకు కారణం. లౌజిహాద్, హిజాబ్ వ్యతిరేకత వంటి కుట్రలు, కుయుక్తుల తర్వాత అల్లర్లలో పాల్గొన్నారన్న సాకు చూపించి ముస్లింల నివాసాలను నేలమట్టం చేసేశాయి. మధ్యప్రదేశ్‌లో కూడా ఇలాంటి సంఘటను దారుణంగా జరిగాయి. ఏదైనా అవాంఛనీయ సంఘటన జరిగితే దాని వెనుక ఉన్న కారణాలేమిటో, ఎవరి ప్రమేయం ఉందో లోతుగా దర్యాప్తు చేసి నిజాల నిగ్గుతేల్చడం, ఆ తరువాత న్యాయస్థానాలు ఇచ్చే తీర్పులను శిరసావహించడం పాలకవర్గాల ప్రథమ కర్తవ్యం. కానీ ఎలాంటి విచారణ లేకుండా కేవలం మతోన్మాదంతో ఆటవిక న్యాయం అనుసరించడం నాగరికుల లక్షణం కాదు. దేశంలో మత సామరస్యాన్ని కాపాడాలనీ, విద్వేషాలను రగిలించకూడదనీ, లౌకికవాదం ముఖ్యమని రాజ్యాంగం చెబుతోంది. కానీ కొంతమంది పాలకులకు ఇది తలకెక్కడం లేదు. తమను ఎవరు విమర్శించినా, పాలనలోని లోపాలను ఎత్తిచూపినా తట్టుకోలేకపోతున్నారు. జవహర్‌లాల్ నెహ్రూ ప్రధానిగా ఉన్నప్పుడు తన లోపాలను ఎత్తిచూపే ఆర్‌కె లక్ష్మణ్ కార్టూన్ ఏదైనా ఒకరోజు రాకపోతే ఫోన్ చేసి అడిగేవారట. ఆ కార్టూన్ ద్వారా తమ పాలనలోని లోపాలను సరిదిద్దుకునే వారట. లోపాలను అంగీకరించడం, హాస్యాన్ని, ఆనందంగా ఆస్వాదించడం, వ్యంగ్య వ్యాఖ్యల్లోని భావాలను అర్థం చేసుకోవడం తదితర ఉదాత్త లక్షణాల నాయకులు ఇప్పుడు కనిపిస్తారా? స్టాండప్ కమెడియన్ కునాల్ కామ్రా హాస్య ప్రదర్శనలో మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండేను గద్దార్ (ద్రోహి) అని వ్యాఖ్యానించడం ఇప్పుడు పెద్ద రాద్ధాంతంగా తయారైంది.

ఆ సెటైర్ అర్థమైంది కానీ దేనికైనా పరిమితి ఉండాలని షిండే వ్యాఖ్యానించారు. ఇది షిండే వ్యాఖ్య వరకు పరిమితం కాలేదు. ఆయన కార్యకర్తలు విధ్వంసం సృష్టించారు. దీన్ని బట్టి మనకు అర్థమైనదేంటంటే పాలకుల ఒంటిమీద ఈగ కూడా వాలకూడదు. అలా జరిగితే విధ్వంసం తప్పదు. పైగా ఈ విధ్వంసాన్ని సమర్థించే నాయకులే ఎక్కువగా ఉండడం మరీ చోద్యం. బిజెపి ఎంపి, బాలీవుడ్ నటి కంగనా రనౌత్ కునాల్ కామ్రా వేదికను కూల్చడం సరైన చర్యే అని కితాబు ఇచ్చారు. కేవలం రెండు నిమిషాల ఫేమ్ కోసం ఇలాంటి వ్యాఖ్యలు చేయాలా అని విమర్శించారు. గతంలో కంగనా రనౌత్ మూవీ మాఫియా కంటే పోలీస్‌లంటేనే భయంగా ఉందని వ్యాఖ్యానించడం, దానికి ఆమె కార్యాలయంలోని కొంతభాగం కూల్చివేతకు గురికావడం తెలిసిందే. చట్టపరంగా దోషులను శిక్షించాలనే నీతికి నిలువెత్తు సమాధికట్టి బుల్డోజర్ల న్యాయం ఏలుబడి సాగిస్తుంటే ఎవరు ఆపగలరు? దీనికి పరిష్కారం చూపేది ప్రజలే !

# పాత పథకాలకు పాతరేనా?



గూడు కట్టుకుపోయిన మూసభావన, వివక్షను తరిమివేస్తూ విలక్షణ ఆలోచనలతో మానవీయ కోణంలో ప్రవేశపెట్టిన కెసిఆర్ సంక్షేమ పథకాలు రద్దు దిశగా రేవంత్ సర్కారు ఆలోచన చేస్తున్నది. కెసిఆర్ పథకాలను రద్దు చేస్తం అని నేరుగా చెప్పే దమ్ము ధైర్యం లేక ఆ పథకాల ఊసెత్తే సాహసం చేయడం లేదు. అంతేకాదు కాంగ్రెస్ రెండోసారి ప్రవేశపెట్టిన బడ్జెట్ లోనూ కెసిఆర్ పథకాలకూ దమ్మిడీ సొమ్ము కేటాయించకపోవడం వివక్ష, పక్షపాత ధోరణిని స్పష్టం చేస్తున్నది. 2025–26 వార్షిక బడ్జెట్‌లో రైతుబంధు పేరు మార్చి రైతుభరోసాకు అరకొరగా కేటాయించారే తప్ప కెసిఆర్ అమ్ములు పొదిలోని అస్త్రాలైన పథకాలను పేరెత్తే ధైర్యం చేయడం లేదు. అధికారంలోకి వచ్చిన తొలినాటి నుండే కెసిఆర్ ఆనవాళ్లు చెరిపేస్తామని చెబుతున్న సిఎం రేవంత్ రెడ్డి ఆచరణలో అమలు చేస్తూ ప్రతీకారం, కక్షపూరిత వైఖరిని ప్రదర్శిస్తున్నట్లు తేటతెల్లమవుతున్నది. కెసిఆర్ ఏ పథకం ప్రవేశపెట్టినా దాని వెనుక ఓ నేపథ్యం, ఓ కారణం ఉంటుంది అంటే ప్రజల కష్టాల్లోంచి పుట్టిన పథకాలను పదేండ్ల పాటు తెలంగాణ ప్రజలకు అందించారు. నిత్యం మనుషుల్ని చదివి పుస్తకాలతో మాట్లాడిన ప్రతీ సందర్భంలో ఒక్కో పథకానికి పునాది వేశారు. కెసిఆర్ సర్కారు అమలు చేస్తున్న ప్రతి పథకానికీ ఓ బలమైన నేపథ్యం ఉంది.

కెసిఆర్ జీవితానుభవాలతో అది ముడిపడి ఉంది. ఆయన అంతర్మథనంలోంచి పుట్టుకొచ్చి ఉంటుంది. ఏదో తండాలో పల్లెనిద్రకు వెళ్లినప్పుడు అనుకోని సంఘటనలో ఓ గిరిజనుడి ఇల్లు అగ్నిప్రమాదానికి బూడిదై కష్టార్జిత సొమ్ము కాలిపోతే ఆ ఇల్లాలి ఏడుపులు కెసిఆర్‌ను ఉద్వేగానికి గురిచేశాయి. అప్పుడే, మనసులో 'కల్యాణ లక్ష్మి' కి బీజంపడింది. కాని తాము అధికారంలోకి వస్తే కెసిఆర్ కళ్యాణ లక్ష్మీతో పాటు తులం బంగారం ఇస్తామన్న రేవంత్ సర్కారు ఈసారి బడ్జెట్‌లో సున్నా కేటాయింపులు చేయడం విడ్డూరం. కెసిఆర్ దుబ్బాకలో చదువుకునే రోజుల్లో బీడీ కార్మికుల బతుకులు, వెతలను చూసి అధికారంలోకి వచ్చినంక పెన్షన్ స్కీమ్‌కు పునాది వేశారు. ఒంటరి మహిళలు, వృద్ధులు, నేత, గీత, బీడీ కార్మికులతో పాటు దివ్యాంగులు పెన్షన్లు అన్నీ కలుపుకుని ఇవాళ పాత వాళ్లే 46 లక్షల మంది ఉన్నారు. వారందరికీ అధికారంలోకి వస్తే పెన్షన్లు పెంచుతామని బాసచేసి అందలమెక్కిన కాంగ్రెస్ మొండి చేయి చూపుతూ తన సహజ స్వరూపాన్ని ప్రదర్శిస్తున్నది. కెసిఆర్ నాయకుడిగా కంటే రైతుగానే సీనియర్. రైతు కుటుంబంలో పుట్టి పొలాల మధ్య పెరిగి సేద్యం చేశారు. తీవ్రమైన కూలీల కొరత, కమ్ముకొస్తున్న కరవు, కరెంట్ కోతలు, పెట్టుబడి సాయం లేక అన్నదాతల వెతలనుండి పుట్టిన పథకాలే 24 గంటల ఉచిత విద్యుత్, రైతుబంధు సహా ఇతర పథకాలు.

నిరుపేద మహిళలు గర్భం దాల్చిన తర్వాత కూడా కూలీ పనులు చేస్తుంటారు. అది తల్లి ఆరోగ్యానికి కానీ, శిశువు ఆరోగ్యానికి కానీ మంచిది కాదు. వారు కూలీకి వెళ్లే డబ్బులను భర్తీచేసేందుకు మానవీయ కోణంలో తీసుకొచ్చిందే కెసిఆర్ కిట్. అలాంటి పథకాల ఊసే లేదు. ప్రధానంగా తెలంగాణ ప్రజల కష్టాల్లోంచి పుట్టిన పథకాలకు ఈసారి పద్దులో దళితబంధు ప్రస్తావనే లేదు. కాళేశ్వరం, పాలమూరు ఎత్తిపోతల సాగునీటి ప్రాజెక్టుల గురించి మాటే లేదు. ఒక్కో దళిత కుటుంబానికి రూ.10 లక్షల చొప్పున సాయం అందించి, వారు తమకు నచ్చిన, నైపుణ్యం ఉన్న రంగంలో వ్యాపారులుగా ఎదిగేందుకు కెసిఆర్ సర్కారు తీసుకొచ్చిన దళితబంధు చేయూత అందించింది. కాంగ్రెస్ పార్టీ కూడా ఎన్నికల హామీల్లో భాగంగా దళిత బంధును రూ. 12 లక్షలకు పెంచి అమలు చేస్తామని ప్రకటించింది. గత బడ్జెట్‌లో గాని, ఈ బడ్జెట్‌లో గాని దళిత బంధుకు నిధులు కేటాయించలేదు. తప్పుల తడకతో బోగస్ సర్వేలు చేసి బిసిల కోసం కులగణన పూర్తి చేశామని చేతులు దులుపుకున్న ప్రభుత్వం ఈ బడ్జెట్‌లో వారి అభ్యున్నతిపై చర్చించలేదు. ఉప్పల్ భగాయత్, కోకాపేటల్లో కోట్లలో విలువ చేసే భూములను గతంలో కెసిఆర్ కేటాయించి భవనాలకు నిధులు మంజూరీ చేస్తే రెండు బడ్జెట్లలో వాటి ఊసేలేదు. కులవృత్తులపై ఆధారపడి జీవించేవారికి రూ. లక్ష చొప్పున ఆర్థిక సాయం కెసిఆర్ అందించి 4.16 లక్షల మంది ఈ పథకానికి అర్హులని తేల్చారు. అయితే, రేవంత్ రెడ్డి ప్రభుత్వం తన రెండు బడ్జెట్‌లలో ఈ పథకాన్ని పక్కనపెట్టి నిధులు కేటాయించలేదు. బిసిల కోసం ఫూలే పేరుతో ఎస్‌సి, ఎస్‌టిల కోసం అంబేద్కర్ పేరుతో ఓవర్సీస్ స్కాలర్ షిప్‌లను బిఆర్‌ఎస్ సర్కారు అందించింది.

దీనికి విదేశీ విద్యానిధి పథకం పేరిట కెసిఆర్ ప్రభుత్వం దీన్ని అమలు చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒక్క విద్యార్థికి పైసా ఇవ్వలేదు. మాంసం ఉత్పత్తిలో తెలంగాణ అగ్రగామిగా ఉండాలని గొర్రెల పంపిణీ పథకం అమల్లోకి తెచ్చిన కెసిఆర్ రెండు విడతల్లో కలిపి 4.2 లక్షల యూనిట్లు పంపిణీ చేశారు. బడ్జెట్‌లో గొర్రెల పథకానికి చోటే కల్పించలేదు. బిఆర్‌ఎస్ ప్రభుత్వం 2018–19 వానా కాలం పంట సమయంలో రైతుబంధు పథకానికి శ్రీకారం చుట్టింది. తొలుత ఎకరానికి పంటకు రూ. 4000 చొప్పున రెండు పంటలకు కలిపి రూ. 8 వేల చొప్పున చెల్లించింది. 2018–19 వానా కాలంలో 50.25 లక్షల మంది రైతులకు 5236.29 కోట్లను అందజేసింది. ఆ తర్వాత పంటకు రూ. 5 వేలకు ప్రభుత్వం పెంచింది. అలా మొత్తంగా నిరుడు వానా కాలం వరకు రూ. 72,817.04 కోట్లను రైతులకు ఆర్థిక సాయాన్ని అందజేసింది. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతు భరోసా పేరిట రూ. 15 వేలు ఇస్తామని ఆ పార్టీ నేతలు ప్రచారం చేశారు. కానీ అధికారంలోకి వచ్చిన తర్వాత రూ. 15 వేల సంగతి దేవుడెరుగు కెసిఆర్ సర్కారు ఇచ్చిన రూ. 10 వేలకు కూడా రైతులు నోచుకోవడం లేదు.

సత్యమేవ జయతే

శుక్రవారం 28 మార్చి 2025

## అసెంబ్లీ ముట్టడికి బయలుదేరిన తాజా మాజీ సర్పంచులను ముందస్తు అరెస్ట్




సత్యమేవజయతేబినారాయణఖేడ్ారాయణఖేడ్ మండలంలోని సర్పంచులను ముందస్తు సమాచారం మేరకు పోలీస్ స్టేషన్ తరలించి అరెస్టు చేయడం జరిగింది రాష్ట్ర సర్పంచ్ల ఫోరం ఆధ్వర్యంలో సర్పంచులు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం ఉన్నందున తాజా మాజీ సర్పంచులను పోలీస్ స్టేషన్ తరలించి ముందస్తు అరెస్టు చేశారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు వెంకటేష్,చెన్ బసప్ప,సత్యపాల్ రెడ్డి, ప్రభాకర్,సంగప్ప,పరమేష్,జగన్ చారి,సాల్మన్,రవీందర్ తదితరులు ఉన్నారు

## భార్యను చంపి.. మృతదేహాన్నిముక్కలు చేసి.. సూట్‌కేస్‌లో దాచిపెట్టి ఏం చేశాడంటే..



బెంగళూరులో షాకింగ్ సంఘటన చోటు చేసుకుంది. ఒక వ్యక్తి తన భార్యను హత్య చేసి, ఆమె శరీరాన్ని ముక్కలు చేసి, అవశేషాలను సూట్‌కేస్‌లో నింపిన షాకింగ్ ఘటన వెలుగులోకి వచ్చింది. గత కొంతకాలంగా రాజస్థాన్, బీహార్ సహా వివిధ రాష్ట్రాల్లో ఇలాంటి సంఘటనలు తరచూ జరుగుతుండటం దేశవ్యాప్తంగా భయాందోళనలు రేపుతున్నాయి. అయితే, ఈ తరహా దారుణం తాజాగా రాజధాని బెంగళూరులో జరగటం ప్రజల్లో మరింత ఆందోళన రేపుతోంది.
%బెంగళూరులోని హులిమావు సమీపంలోని దొడ్డ కన్నహళ్లిలోని ఒక ఇంట్లో ఒక భర్త తన భార్యను చంపి, ఆమె శరీరాన్ని ముక్కలుగా చేసి సూట్‌కేస్‌లో కుక్కిన దారుణ సంఘటన జరిగింది. మహారాష్ట్రకు చెందిన నిందితుడు భర్త రాకేష్ తన భార్య గౌరీ అనిల్ సాంబేకర్ (32) ను హత్య చేసి, ఆపై ఆమె శరీరాన్ని ముక్కలు చేసి సూట్‌కేస్‌లో నింపాడు. ఆ తర్వాత ఆమె తల్లిదండ్రులకు ఫోన్ చేసి విషయం చెప్పాడు. మహారాష్ట్ర పోలీసులకు అందిన సమాచారం ఆధారంగా బెంగళూరులోని హులిమావు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు.పోలీసులు చెప్పిన వివరాల ప్రకారం.. ఏడాది కాలంగా మహారాష్ట్రకు చెందిన రాకేష్, గౌరీ అనిల్ సాంబేకర్ బెంగళూరులోని దొడ్డకమ్మనహళ్లిలోని ఒక ఇంట్లో నివాసం ఉంటూ ఒక ప్రైవేట్ కంపెనీలో పనిచేస్తున్నారు. కాగా రాకేష్. వర్క్-ఫ్రమ్-హోమ్ విధానం ప్రకారం ఇంటి నుండి పని చేస్తున్నట్లుగా పోలీసులు గుర్తించారు. అయితే, అతను ఈ హత్య ఎందుకు చేశాడనే దానిపై అధికారిక సమాచారం వెలువడలేదు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు అతన్ని అదుపులోకి తీసుకున్నారు. హత్యకు కారణాలపై ముమ్మర దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## భార్యను చంపి.. మృతదేహాన్నిముక్కలు చేసి.. సూట్‌కేస్‌లో దాచిపెట్టి ఏం చేశాడంటే..



బెంగళూరులో షాకింగ్ సంఘటన చోటు చేసుకుంది. ఒక వ్యక్తి తన భార్యను హత్య చేసి, ఆమె శరీరాన్ని ముక్కలు చేసి, అవశేషాలను సూట్‌కేస్‌లో నింపిన షాకింగ్ ఘటన వెలుగులోకి వచ్చింది. గత కొంతకాలంగా రాజస్థాన్, బీహార్ సహా వివిధ రాష్ట్రాల్లో ఇలాంటి సంఘటనలు తరచూ జరుగుతుండటం దేశవ్యాప్తంగా భయాందోళనలు రేపుతున్నాయి. అయితే, ఈ తరహా దారుణం తాజాగా రాజధాని బెంగళూరులో జరగటం ప్రజల్లో మరింత ఆందోళన రేపుతోంది.
%బెంగళూరులోని హులిమావు సమీపంలోని దొడ్డ కన్నహళ్లిలోని ఒక ఇంట్లో ఒక భర్త తన భార్యను చంపి, ఆమె శరీరాన్ని ముక్కలుగా చేసి సూట్‌కేస్‌లో కుక్కిన దారుణ సంఘటన జరిగింది. మహారాష్ట్రకు చెందిన నిందితుడు భర్త రాకేష్ తన భార్య గౌరీ అనిల్ సాంబేకర్ (32) ను హత్య చేసి, ఆపై ఆమె శరీరాన్ని ముక్కలు చేసి సూట్‌కేస్‌లో నింపాడు. ఆ తర్వాత ఆమె తల్లిదండ్రులకు ఫోన్ చేసి విషయం చెప్పాడు. మహారాష్ట్ర పోలీసులకు అందిన సమాచారం ఆధారంగా బెంగళూరులోని హులిమావు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు.
పోలీసులు చెప్పిన వివరాల ప్రకారం.. ఏడాది కాలంగా మహారాష్ట్రకు చెందిన రాకేష్, గౌరీ అనిల్ సాంబేకర్ బెంగళూరులోని దొడ్డకమ్మనహళ్లిలోని ఒక ఇంట్లో నివాసం ఉంటూ ఒక ప్రైవేట్ కంపెనీలో పనిచేస్తున్నారు. కాగా రాకేష్. వర్క్-ఫ్రమ్-హోమ్ విధానం ప్రకారం ఇంటి నుండి పని చేస్తున్నట్లుగా పోలీసులు గుర్తించారు. అయితే, అతను ఈ హత్య ఎందుకు చేశాడనే దానిపై అధికారిక సమాచారం వెలువడలేదు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు అతన్ని అదుపులోకి తీసుకున్నారు. హత్యకు కారణాలపై ముమ్మర దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# కేటీఆర్ మీద అక్రమంగా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టడం దుర్మార్గం :

సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా. మెతుకు ఆనంద్...బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి పై కేసు నమోదును తీవ్రంగా ఖండిస్తున్నాను.కాంగ్రెస్ ప్రభుత్వం కక్షపూరితంగా కేసు నమోదు చేయడం దుర్మార్గం.
ప్రభుత్వం మీద ప్రజల్లో వచ్చిన వ్యతిరేకతను తట్టుకోలేక ఈ కాంగ్రెస్ ప్రభుత్వం డైవర్షన్ రాజకీయాలకు పాల్పడుతుంది.
కేసులు పెట్టి అక్రమంగా అరెస్టులు చేయడమేనా మీ పాలన అన్ని అన్నారుమీకు పదవ తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించడానికి చేతకావడం లేదు. దాన్ని కప్పిపుచ్చుకోవడానికి ఈ కేసులు పెడుతున్నారు. కేసులు పెట్టాల్సి వస్తే మొదటగా సీఎం రేవంత్ రెడ్డి పైన పెట్టాలి. ఎందుకంటే నిన్నమొన్నటి వరకు గురుకులాల్లో ప్రవేశాల కోసం తీవ్రంగా పోటీపడ్డ విద్యార్థులు ఇప్పుడు పాముల, తేల్ల కాట్లకు, కలుషిత ఆహారానికి గురి అవుతూ ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. గురుకులాలలోని వేధింపులను భరించలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. పదవ తరగతి ప్రశ్నా పత్ర లీకేజీ తతంగాన్ని బయటపెట్టినందుకు కేటీఆర్ గారి మీద అట్రాసిటీ కేసులు పెట్టడమా? ఆయన ఏమైనా కులం పేరు పెట్టి నిందించాడా? అసలు నిందితులు ఏ కులస్తులో కూడా కేటీఆర్ తెలియదు.ఎన్ని నిర్బంధాలు పెట్టినా, కేసులు నమోదు చేసినా, అరెస్ట్ చేసినా ప్రజా సమస్యల పట్ల బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన ప్రశ్నిస్తూనే ఉంటుంది.కేటీఆర్ గారి పైన పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని వికారాబాద్ జిల్లా తరఫున డిమాండ్ చేశారు



# ఎవడు పడితే వాడు రావడానికి.. ఎప్పుడు పడితే అప్పుడు పోవడానికి ఇదేమైనా ధర్మశాల?:

మన దేశానికి ఎవరు వస్తారు, ఎందుకు వస్తారు,ఎన్ని రోజులు ఉంటారు అనేది తెలుసుకోవడం ముఖ్యం అని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. ఈ బిల్లు తర్వాత ప్రతి విదేశీ పౌరుడి గురించి ఒక నిఘా ఉంటుంది. భద్రతకు ముప్పు కలిగించే వారిని కఠినంగా శిక్షిస్తామని అమిత్ షా స్పష్టం చేశారు. లోక్‌సభలో ఇమ్మిగ్రేషన్, విదేశీయుల బిల్లు 2025ను వాయిస్ ఓటు ద్వారా ఆమోదించారు.
ఎవడు పడితే వాడు రావడానికి.. ఎప్పుడు పడితే అప్పుడు పోవడానికి ఇదేమైనా ధర్మశాల?: అమిత్ షా
ఈ దేశం ధర్మశాల కాదని, ఎవరు పడితే వాడు రావడానికి.. ఎప్పుడు పడితే అప్పుడు పోవడానికి ఇకపై వీలులేదని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. మన దేశానికి ఎవరు వస్తారు.. ఎంతకాలం ఉంటారు, ఎందుకు వస్తారు అనేది తెలుసుకోవడం ముఖ్యం అని అమిత్ షా అన్నారు. లోక్‌సభలో ఇమ్మిగ్రేషన్, విదేశీయుల బిల్లు 2025ను వాయిస్ ఓటు ద్వారా ఆమోదించారు.
ఇమ్మిగ్రేషన్ విదేశీ బిల్లుపై లోక్‌సభలో ప్రసంగించిన అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ బిల్లు తర్వాత ప్రతి విదేశీ పౌరుడికి సమాచారం అందుతుందన్నారు. భద్రతకు ముప్పు కలిగించే వారిని కఠినమైన నిఘా పర్యవేక్షణలో ఉంచుతామన్నారు. ముఖ్యంష్ట రోహింగ్యా-బంగ్లాదేశీయులు అశాంతి సృష్టించడానికి వస్తే, వారిపై కఠినంగా వ్యవహరిస్తామని అమిత్ షా స్పష్టం చేశారు. మనదేశానికి వచ్చే వారి వద్ద చెల్లుబాటు అయ్యే పత్రాలు లేకపోతే, వారిపై చర్యలు తప్పవని కేంద్ర హోంమంత్రి హెచ్చరించారు.
కేంద్ర హోం మంత్రి అమిత్ షా గురువారం (మార్చి 27, 2025) లోక్‌సభలో ఇమ్మిగ్రేషన్, విదేశీయుల బిల్లు 2025పై స్పందించారు. భారతదేశంలోకి ప్రవేశించడానికి చెల్లుబాటు అయ్యే పాస్‌పోర్ట్, చెల్లుబాటు అయ్యే వీసా తప్పనిసరి ఆయన స్పష్టం చేశారు. "దేశంలోని అనేక సమస్యలు ఈ బిల్లుతో ముడిపడి ఉన్నాయి. దీని ద్వారా భారతదేశానికి వచ్చే విదేశీ పౌరులందరి ఖాతాలను నిఘాలో ఉంచే పని జరుగుతుందని, దీని ద్వారా దేశ అభివృద్ధి కూడా జరుగుతుందని ఈ సభకు హామీ ఇస్తున్నాను" అని అన్నారు. "దేశ భద్రతకు, దేశ ఆర్థిక వ్యవస్థ, తయారీ, వాణిజ్యాన్ని బలోపేతం చేయడానికి, దేశ విద్యావ్యవస్థను మరోసారి ప్రపంచంలో ఆమోదించడానికి, మన విశ్వవిద్యాలయాలను ప్రపంచవ్యాప్తంగా మార్చడానికి, 2047లో ఈ దేశాన్ని ప్రపంచంలోనే అత్యుత్తమంగా మార్చడానికి ఇది చాలా ముఖ్యమైన బిల్లు" అని కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు.
%"భారతదేశంలో శరణార్థుల చరిత్ర ఉంది, వారిని పర్షియా నుండి తరిమికొట్టారు. పార్సీలు ప్రపంచంలో మరెక్కడా వెళ్ళలేదు, వారు భారతదేశానికి వచ్చారు. నేటికీ సురక్షితంగా ఉన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద సూక్ష్మ మైనారిటీ ప్రపంచంలో ఎక్కడైనా గౌరవంగా నివసిస్తుంటే, అది భారతదేశంలోనే నివసిస్తుంది" అని



హోంమంత్రి అమిత్ షా అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హయాంలో బీజేపీ సర్కార్ పొరుగు దేశాల్లో హింసకు గురైన వర్గాల పౌరులకు %జుూూ% కింద ఆశ్రయం కల్పించిందని అమిత్ షా వెల్లడించారు."గత 5000 సంవత్సరాలుగా మన దేశం రికార్డు నిష్కళంకమైనదిగా ఉందని, అంతర్జాతీయ సమావేశాలపై భారతదేశం సంతకం చేయవలసిన అవసరం ఎందుకు లేదని" ఆయన అన్నారు. అయితే "10 సంవత్సరాలలో, మన ఆర్థిక వ్యవస్థ 11వ స్థానం నుండి 5వ స్థానానికి చేరుకుంది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థ జాబితాలో భారతదేశం ఒక ప్రకాశవంతమైన ప్రదేశంగా అవతరించింది. భారతదేశం తయారీ కేంద్రంగా మారబోతోంది. అటువంటి పరిస్థితిలో, ప్రపంచం నలుమూలల నుండి ప్రజలు ఇక్కడికి రావడం చాలా సహజం" అని అమిత్ అన్నారు.
భారతదేశానికి వచ్చే వ్యక్తుల డేటాబేస్‌ను రూపొందిస్తామని ఆయన అన్నారు. దీంతో పాటు పర్యాటకం పెరుగుతుంది. వైద్య, వారసత్వ పర్యాటకం పెరుగుతుంది. ప్రపంచ బ్రాండింగ్ కూడా పెరుగుతుంది. %+ఇూ% ని పెంచడంలో కూడా ప్రయోజనం ఉంటుందన్నారు. 75 సంవత్సరాల స్వాతంత్ర్యం తర్వాత, భారతదేశం శక్తి ప్రపంచవ్యాప్తంగా ఉనికిని చాటిందని ఆయన అన్నారు. చొరబాటుదారులు, హవాలా వ్యాపారులు, ఆయుధాలను తీసుకువచ్చే వారిని నిర్మూలించడానికి ఈ బిల్లులో నిబంధన ఉందని ఆయన అన్నారు. ఈ బిల్లు నాలుగు బిల్లులను భర్తీ చేస్తుందని ఆయన అన్నారు.గతంలో బ్రిటిష్ వారిని రక్షించడానికి ఈ బిల్లును రూపొందించారని, కానీ ఇప్పుడు భారతదేశ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఈ బిల్లును రూపొందించారని ఆయన అన్నారు. డేటా నిర్వహణ మరియు ధృవీకరణ సంక్లిష్టత తొలగించడం జరిగింది. చట్టాల మధ్య విరుద్ధమైన నిబంధనలను తొలగించడం ద్వారా హక్కుల పరిధిని కేంద్ర హోంమంత్రి స్పష్టం చేశారు. వేర్వేరు ప్రదేశాలలో ఒకే నేరానికి బహుళ శిక్షలు ఉండేవి. ఇకపై ఉండవన్నారు. ఏ విదేశీయుడినైనా తిరిగి పంపే అధికారం ఈ బిల్లులో ఉందని ఆయన అన్నారు. నేటి కాలానికి అనుగుణంగా నిబంధనలు రూపొందించడానికి విశాల దృక్పథంతో పని జరిగిందని ఆయన అన్నారు. ఈ బిల్లు ద్వారా తప్పుడు ఉద్దేశాలతో వచ్చేవారిని మనం ఆపాలనుకుంటున్నామని ఆయన అన్నారు. దీనిని భారత ప్రభుత్వంలో ఉండే వారు నిర్ణయిస్తారు. మేము భారత ప్రభుత్వంలో ఉన్నాం. కాబట్టి, మేము నిర్ణయం తీసుకుంటామని కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పష్టం చేశారు.

# వీల్ చైర్‌తో అదానీయన్ బంజీ జంప్!

గౌతం అదానీ తన ఎక్స్ తాలో పోస్ట్ చేసిన వీడియో వైరల్ గా మారింది. అదానీ గ్రూప్ ఉద్యోగి కె. మెహతా వీల్‌చైర్‌తో బంజీ జంప్ చేస్తున్న దృశ్యం కనిపిస్తుంది. రిషికేశ్‌లో జరిగిన ఈ సాహసం అందరినీ ఆకట్టుకుంది. అదానీ, మెహతా ధైర్యాన్ని, విల్‌పవర్‌ను ప్రశంసిస్తూ, భయాలు అడ్డంకులు విజయాన్ని ఆపలేవని తెలిపారు.
అదానీ గ్రూప్ చైర్మన్ గౌతమ్ అదానీ ఓ ఆసక్తికర వీడియోను తన సోషల్ మీడియా ఎక్స్ అకౌంట్‌లో పోస్ట్ చేశారు. అందులో ఓ వ్యక్తి వీల్‌చైర్‌తో సహా బంజీ బంగీ జంప్ చేస్తున్నట్లు మనం చూడొచ్చు. ఈ అరుదైన ఫీట్‌ను ఆ వ్యక్తి రిషికేశ్‌లో చేశారు. కాగా, జంప్ చేసిన వ్యక్తి పేరు కే మెహతా. ఆయనను అదానీయన్‌గా గౌతమ్ అదానీ పేర్కొన్నారు. అదానీ గ్రూప్‌లో పని చేసే ఉద్యోగిగా అర్థం చేసుకోవచ్చు. అయితే.. వీల్‌చైర్‌లో ఇలాంటి సాహసం చేయడంతో ఆయన ఒక బలమైన విషయాన్ని వెల్లడిస్తున్నరని ఎలాంటి భయాలు, అడ్డంకులు మీ విల్‌పవర్‌ను ఆపలేవంటూ అదానీ అన్నారు. కే మెహతా కేవలం అందరిలో స్ఫూర్తి నింపడమే కాకుండా.. అదానీయన్ అంటే చూపించారు అంటూ ఆయనను ప్రశంసించారు. హమ్ కర్‌కే దిఖాతే హై అనే నినాదాన్ని ఆయన పోస్ట్‌కు జోడించారు.





# సన్‌రైజర్స్‌పై లక్నో విజయం











ఐపిఎల్‌లో భాగంగా గురువారం లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ పరాజయం చవిచూసింది. ఉప్పల్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో జరిగిన పోరులో లక్నో ఐదు వికెట్ల తేడాతో హైదరాబాద్‌ను చిత్తు చేసింది. లక్నోకు ఇది తొలి విజయం కాగా, సన్‌రైజర్స్ మొదటి పరాజయం చవిచూసింది. తొలుత బ్యాటింగ్ చేసిన హైదరాబాద్ 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 190 పరుగులు చేసింది. ఓపెనర్ ట్రావిస్ హెడ్ 28 బంతుల్లో ఐదు ఫోర్లు, 3 సిక్సర్లతో 47 పరుగులు చేసి టాప్ స్కోరర్‌గా నిలిచాడు.

నితీశ్ రెడ్డి (32), క్లాసెన్ (26), అంకిత్ వర్మ 13 బంతుల్లో ఐదు సిక్సర్లతో 36 పరుగులు చేశారు. తర్వాత బ్యాటింగ్‌కు దిగిన లక్నో 16.1 ఓవర్లలోనే కేవలం ఐదు వికెట్లు మాత్రమే కోల్పోయి విజయాన్ని అందుకుంది. ఓపెనర్ మిఛెల్ మార్ష్, నికోలస్ పూరన్ అద్భుత బ్యాటింగ్‌తో లక్నోను గెలిపించారు. మార్ష్ 7 ఫోర్లు, రెండు సిక్సలతో 52 పరుగులు చేశాడు. ఇక విధ్వంసక ఇన్నింగ్స్ ఆడిన పూరన్ ఆరు సిక్సలు, మరో 6 ఫోర్లతో 26 బంతుల్లోనే 70 పరుగులు సాధించాడు. చివర్లో సమద్ 8 బంతుల్లోనే అజేయంగా 22 పరుగులు చేసి జట్టు విజయంలో తనవంతు పాత్ర పోషించాడు.

రైజర్స్‌కు ఝులక్..లక్నో చేతిలో సన్‌రైజర్స్ ఓటమి ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ఝులక్! సొంతగడ్డపై తమకు తిరుగులేదనుకున్న రైజర్స్‌కు లక్నో సూపర్‌జెయింట్స్ షాక్ ఇచ్చింది. తొలి మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్‌ను చిత్తుచేసిన హైదరాబాద్..లక్నో చేతిలో ఓటమిపాలైంది. శార్దుల్ ఠాకూర్ ధాటికి 190 పరుగులకు పరిమితమైన హైదరాబాద్..లక్నోను నిలువరించలేకపోయింది. నికోలస్ పూరన్, మిచెల్ మార్ష్ అర్ధసెంచరీలతో లక్నో తొలి విజయాన్ని ఖాతాలో వేసుకుంది.

ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు ఝులక్! సొంతగడ్డపై తమకు తిరుగులేదనుకున్న రైజర్స్‌కు లక్నో సూపర్‌జెయింట్స్ షాక్ ఇచ్చింది. తొలి మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్‌ను చిత్తుచేసిన హైదరాబాద్..లక్నో చేతిలో ఓటమిపాలైంది. శార్దుల్ ఠాకూర్ ధాటికి 190 పరుగులకు పరిమితమైన హైదరాబాద్..లక్నోను నిలువరించలేకపోయింది. నికోలస్ పూరన్, మిచెల్ మార్ష్ అర్ధసెంచరీలతో లక్నో తొలి విజయాన్ని ఖాతాలో వేసుకుంది.

హైదరాబాద్, ఆట ప్రతినిధి: సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు చుక్కెదురైంది. గురువారం ఉప్పల్ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో హైదరాబాద్ 5 వికెట్ల తేడాతో లక్నో చేతిలో ఓడింది. తొలుత శార్దుల్ ఠాకూర్(4-34) ధాటికి రైజర్స్ 20 ఓవర్లలో 190-9 స్కోరు చేసింది. హెడ్(47), అనికేత్(36), నితీశ్‌కుమార్(32) రాణించారు. లక్ష్యఛేదనలో లక్నో 16.1 ఓవర్లలో 193-5 స్కోరు చేసింది. నికోలస్ పూరన్(26 బంతుల్లో 70, 6ఫోర్లు, 6సిక్సలు), మార్ష్(31 బంతు ల్లో 52, 7ఫోర్లు, 2సిక్సలు) అర్ధసెంచరీలతో జట్టును గెలిపించారు. కమిన్స్(2-29) రెండు వికెట్లు తీశాడు. శార్దుల్‌కు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది.

పూరన్ వీరవిహారం: లక్ష్యఛేదనలో లక్నోకు మెరుగైన శుభారంభం దక్కలేదు. షమీ రెండో ఓవర్‌లోనే మార్క్మ్(1).. కమిన్స్ క్యాచ్‌తో ఔటయ్యాడు. ఆ తర్వాత వచ్చిన పూరన్.. మార్ష్‌కు జతకలవడంతో అగ్నికి వాయువు తోడైనట్టైంది. వీరిద్దరూ రైజర్స్ బౌలర్లను అలవోకగా ఎదుర్కొంటూ పరుగులు కొల్లగొట్టారు. ముఖ్యంగా సూపర్ ఫామ్‌లో ఉన్న పూరన్ అయితే పూనకమొచ్చినట్టు ఊగిపోయాడు. సిమర్‌జీత్ 3వ ఓవర్‌లో ఓ ఫోర్, రెండు సిక్సలతో 17 పరుగులు పిండుకున్నాడు. మరో ఎండ్‌లో మిచెల్ కూడా సిక్సలు బాదడంతో లక్నో లక్ష్యం వైపు సాఫీగా సాగింది.అభిషేక్‌ను లక్ష్యంగా చేసుకున్న మార్ష్ ఒక ఫోర్ కొడితే పూరన్ రెండు సిక్సలు ఖాతాలో వేసుకున్నాడు. దీంతో పవర్‌ప్లే ముగిసేసరికి లక్నో వికెట్ నష్టానికి 77 పరుగులు చేసింది. సిక్స్‌తో 18 బంతుల్లో అర్ధసెంచరీ పూర్తి చేసుకున్న పూరన్.. అదే ఊపులో సిక్స్, ఫోర్ దంచాడు. ఇన్నింగ్స్ టాప్‌గేర్‌లో దూసుకెళుతున్న సమయంలో బౌలింగ్‌కు వచ్చిన కమిన్స్.. పూరన్‌ను ఎల్బీ చేసి రెండో వికెట్‌కు 116 పరుగుల భాగస్వామ్యానికి బ్రేక్ వేశాడు. తన తర్వాతి ఓవర్లో కమిన్స్.. మార్ష్‌నూ పెవిలియన్‌కు పంపాడు. కానీ అప్పటికే లక్నో విజయం దాదాపు ఖాయమైంది. బదోని (6), పంత్ (15) వెనుదిరిగినా గత సీజన్ దాకా హైదరాబాద్‌కు ఆడిన అబ్దుల్ సమద్ (8 బంతుల్లో 22 నాటౌట్, 2 ఫోర్లు, 2 సిక్సర్లు), డేవిడ్ మిల్లర్ ( 13 నాటౌట్) అండతో లక్నోను విజయతీరాలకు చేర్చాడు.రాణించిన హెడ్, అనికేత్: తొలుత టాస్ గెలిచిన లక్నో కెప్టెన్ రిషబ్ పంత్.. హైదరాబాద్‌ను బ్యాటింగ్‌కు ఆహ్వానించాడు. ఆతిథ్య జట్టు ఫామ్ చూస్తే ఎవరూ చేయని సాహసం పంత్ చేశాడని అంతా భావించారు. కానీ తమ బౌలర్లపై నమ్మకం పెట్టుకున్న పంత్.. హైదరాబాద్‌ను ఆదిలోనే దెబ్బతీయడంలో సఫలమయ్యాడు. మొదటి నుంచే బౌలర్లపై తనదైన శైలిలో నిర్దాక్షిణ్యంగా విరుచుకుపడే అభిషేక్‌శర్మ(6)ను శార్దుల్ తొలి వికెట్‌గా సాగనంపాడు. ఆ మరుసటి బంతికే గత మ్యాచ్‌లో సెంచరీ చేసిన ఇషాన్ కిషన్(0) గోల్డెన్ డకౌట్‌గా నిష్క్రమించాడు. దీంతో ఎస్‌ఆర్‌హెచ్ 15 పరుగులకే రెండు కీలక వికెట్లు కోల్పోయింది. ఈ దశలో హెడ్, నితీశ్‌కుమార్ జట్టును ఆదుకున్నారు.

అవేశ్‌ఖాన్ వేసిన ఇన్నింగ్స్ 4వ ఓవర్‌లో హెడ్ రెండు భారీ సిక్సలకు తోడు ఫోర్‌తో గేర్ మార్చాడు. రెండుసార్లు ఔట్ అయ్యే ప్రమాదం నుంచి తప్పించుకున్న హెడ్‌ను ప్రిన్స్ యాదవ్ 8వ ఓవర్లో క్లీన్‌బౌల్డ్ చేయడంతో 61 పరుగుల మూడో వికెట్ భాగస్వామ్యానికి బ్రేక్ పడింది. ఇక్కణ్నుంచి ఇన్నింగ్స్ ఒకింత మందగించింది. ప్రిన్స్ 12వ ఓవర్ చివరి బంతికి షాట్ ఆడిన నితీశ్ బంతి బౌలర్ చేతికి తగిలి వికెట్లను గిరాటేయడడంతో క్లాసెన్(26) వెనుదిరుగాల్సి వచ్చింది. మరోమారు బౌలింగ్ వచ్చిన బిష్ణోయ్..నితీశ్‌ను క్లీన్‌బౌల్డ్ చేయడంతో రైజర్స్ ఫ్యాన్స్ ఉసూరుమన్నారు. ఓవైపు వికెట్లు పడుతున్నా..అనికేత్‌వర్మ రెండు భారీ సిక్సలతో ఇన్నింగ్స్ ఊపు తీసుకొచ్చాడు. ఇదే దూకుడుతో దిగ్వేశ్‌ను రెండు సిక్సలు అరుసుకున్న అనికేత్..మిల్లర్ చేతికి చిక్కాడు. అభినవ్ మనోహర్ (2) మరోమారు నిరాశపర్చగా, ఆఖర్లో కెప్టెన్ కమిన్స్(18) హ్యాట్రిక్ సిక్సలతో చెలరేగగా రైజర్స్ స్కోరుకు కీలక పరుగులు జతకలిశాయి. హర్షల్(12), సిమర్‌జిత్‌సింగ్(3) నాటౌట్‌గా నిలిచారు.

సంక్షిప్త స్కోర్లు

హైదరాబాద్: 20 ఓవర్లలో 190-9(హెడ్ 47, అనికేత్ 36, శార్దుల్ 4-34, ప్రిన్స్ యాదవ్ 1-29), లక్నో: 16.1 ఓవర్లలో 193/5 (పూరన్ 70, మార్ష్ 52, కమిన్స్ 2/29, హర్షల్ 1/28)

## పాయింట్ల పట్టిక

| జ | మ్యా | గె | ఓ | పా | ర.రే |
|---|---|---|---|---|---|
| బెంగళూరు | 1 | 1 | 0 | 2 | 2.13 |
| లక్నో | 2 | 1 | 1 | 2 | 0.96 |
| పంజాబ్ | 1 | 1 | 0 | 2 | 0.55 |
| చెన్నై | 1 | 1 | 0 | 2 | 0.49 |
| ఢిల్లీ | 1 | 1 | 0 | 2 | 0.37 |
| హైదరాబాద్ | 2 | 1 | 1 | 2 | -0.12 |
| కోల్‌కతా | 2 | 1 | 1 | 2 | -0.30 |
| పంజాబ్ | 1 | 1 | 0 | 2 | 0.55 |
| చెన్నై | 1 | 1 | 0 | 2 | 0.49 |
| ఢిల్లీ | 1 | 1 | 0 | 2 | 0.37 |
| హైదరాబాద్ | 2 | 1 | 1 | 2 | -0.12 |
| కోల్‌కతా | 2 | 1 | 1 | 2 | -0.30 |
| ముంబై | 1 | 0 | 1 | 0 | -0.49 |
| గుజరాత్ | 1 | 0 | 1 | 0 | -0.55 |
| రాజస్థాన్ | 2 | 0 | 2 | 0 | -1.88 |

నోట్: జ- జట్టు, మ్యా- మ్యాచ్, గె-గెలుపు, ఓ-ఓటమి, పా-పాయింట్లు, ర.రే-రన్‌రేట్

# లాభాలు కురిపిస్తున్న పూల సాగు.. ఎకరాకు 4 లక్షల దాకా ఆదాయం పొందుతున్న రైతన్న

పాలిహౌజ్ సిరుల పంట కురుపిస్తున్నది. ప్రభుత్వ సాయంతో రైతన్నలు ఆర్థికంగా ఎదుగుతున్నారు. పూల సాగుతో మంచిగా లాభాలను ఆర్జిస్తున్నారు. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండల పరిధిలోని కొత్తగూడ తదితర గ్రామాలకు చెందిన రైతులు.. ప్రభుత్వ సాయంతో అర ఎకరంలో పాలిహౌజ్ ఏర్పాటు చేసుకున్నారు. సిరుల పంట కురుపిస్తున్నది. ప్రభుత్వ సాయంతో రైతన్నలు ఆర్థికంగా ఎదుగుతున్నారు. పూల సాగుతో మంచిగా లాభాలను ఆర్జిస్తున్నారు. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండల పరిధిలోని కొత్తగూడ తదితర గ్రామాలకు చెందిన రైతులు.. ప్రభుత్వ సాయంతో అర ఎకరంలో పాలిహౌజ్ ఏర్పాటు చేసుకున్నారు. వివాహాది శుభకార్యాలకు, బొకేల తయారీకి అవసరమైన పూల సాగును చేపట్టి మంచి రాబడిని సాధిస్తూ.. ఆదర్శంగా నిలుస్తున్నారు.

తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో పాలిహౌజ్‌తో పూలను సాగు చేస్తున్న రైతులు.. ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేస్తున్నారు. తోటలో పండించిన పూలను కూలీలు సేకరించి.. ఓ గదిలో భద్రపరుస్తారు. అక్కడ పూల గుత్తిని తయారు చేసి, ప్రతి పువ్వుకు ప్లాస్టిక్ కవర్‌తో భద్రపరిచి, పదింటిని ఒక గుత్తిగా తయారు చేసి పేపర్ అట్టలో భద్రపరిచి రవాణా చేస్తారు. ఇక్కడ పండించిన పూలను హైదరాబాద్‌తో పాటు ఇతర రాష్ట్రాలు ఢిల్లీ, రాజమండ్రి, విజయవాడ, బెంగళూరు తదితర ప్రాంతాలకు ఎగుమతి చేస్తున్నారు. ఒక్కో మొక్కకు రూ.25 చొప్పున అర ఎకరానికి 12 వేల మొక్కలను నాటుతున్నారు. ఇవి మూడేండ్ల వరకు నెలకు ఒకసారి పంటనిస్తాయి.



**మొక్క నాటే ముందు..**

ఎకరాకు రూ.6 లక్షల నుంచి 8 లక్షల వరకు పెట్టుబడి అవుతుందని, పెండ్లి సీజన్‌లో రూ. 12 లక్షల వరకూ, అన్ సీజన్‌లో రూ.10 లక్షల వరకు వస్తుందని, ఇక ఖర్చులు తీసివేయగా, ఆదాయం దాదాపుగా రూ.4 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు మిగులుతుందని పలువురు రైతులు చెప్పారు. ఇలా మూడేండ్ల వరకు నిరంతరం పూల దిగుబడితో పాటు ఆదాయం వస్తున్నది. మొక్క నాటే ముందు పెద్ద కట్టలా ఏర్పాటు చేసి కట్టపై మొక్కలను నాటిస్తారు. నీటి ఎద్దడి లేకుండా బోర్లు వేశారు. ఈ బోర్ల నీటిని డ్రిప్ సాయంతో మొక్కలకు నీరందించి పంటలను పండిస్తున్నారు. డ్రిప్పుతో నీరు నేరుగా మొక్క వేరుకు పారడంతో పాటు నీరు ఆదా అవుతుంది. ఏ మొక్క అయిన తెగులు బారిన పడితే తక్షణమే గుర్తించి తగిన మోతాదులో మందులు వాడుతుంటారు. వీటికి చీడపీడలు సోకడం కూడా తక్కువే.

**పెళ్లిళ్ల సీజన్‌లో మంచి ధర వస్తుంది**

పెళ్లిళ్ల సమయంలో తాము పండించే పూలకు మంచి రేటు వస్తుంది. పొలంలో జర్బెర పూలను వేశాను. ప్రతి రోజు పూలను కోసి హైదరాబాద్‌తో పాటు నగరంలో విక్రయిస్తాను. మేము పండించిన పూల బొకేలతో పాటు శుభాకార్యాలకు పనికి వస్తాయి. మంచి ఆదాయం వస్తున్నది. ప్రభుత్వ సాయం అందడంత పాలిహౌజ్‌లో పూల సాగును చేపడుతున్నాం.

**అంజిరెడ్డి, రైతు కొత్తగూడ**

రోజుకు 2 వేల పూలుఇక్కడ నిత్యం 2 వేల పూలు చేతికందుతాయి. ఒక్క గుత్తికి రూ.40 నుంచి రూ.60 వరకు ఆదాయం వస్తోంది. ఇక్కడి నుంచి హైదరాబాద్‌తో పాటు ఇతర రాష్ట్రాలకు నగరాలకు పంపుతున్నా. పాలిహౌజ్‌లోనే సాగు చేయడంతో ఎండాకాలంలోనూ మంచి దిగుబడి వస్తుంది. కరువు పరిస్థితుల్లో ప్రతి రోజు 5 మందికి పైగా కూలీలకు చేతినిండా ఉపాధి చూపుతున్నా. మంచి లాభాలు వస్తున్నాయి. పాలిహౌజ్ సాగుతో సంతోషంగా ఉన్నా.

## తొలకరిలో పాడి పశువులలో వ్యాధులు రాకుండా వేయించాల్సిన టీకాలు - టీకాలే శ్రీరామరక్ష



వర్షాకాలం అంటే వ్యాధుల కాలం. ఇప్పటిదాకా సెగలు పుట్టించిన ఎండలతో మూగ జీవాలు అల్లాడిపోయి ఉంటాయి. ఎండలు తర్వాత పడే తొలకరి జల్లులు, ఏర్పడే వాతావరణ వ్యత్యాసాల వలన పశువులలో రోగ నిరోధక శక్తి క్షీణిస్తుంది. అంతే కాక క్రొత్త నీరు, క్రొత్త పచ్చిక రోగాలకు కారణం అవుతాయి. ఈగలు, దోమలు, కొట్టాలలో ఆరని తేమ వంటివి వ్యాధుల వ్యాప్తికి కారణం అవుతున్నాయి. వర్షాకాలంలో పశువులలో గొంతు వాపు, జబ్బ వాపు, పొదుగు వాపు, గురక రోగం వంటి వ్యాదులు వచ్చే అవకాశం కలదు.

చికిత్స కన్నా నివారణ మేలు, ఇది అందరికీ తెలిసిన విషయమే. వ్యాధి సోకాక వేలు ధారపోసి వైద్యం చేయించే కన్నా రాకుండా ముందు జాగ్రత్తగా టీకాలు వేయించడం మంచిది.నివారణ కన్నా నిరోధం ముఖ్యం కాబట్టి పశు శాలలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు , ముందు జాగ్రత్తగా టీకాలు వేయించడం కూడా చాలా ముఖ్యం.ఈ తొలకరిలో ముఖ్యమైన సమస్య ఏమిటి అంటే ఉష్ణోగ్రత ఎక్కువగా ఉంటుంది అలాగే ఉష్ణోగ్రత తో పాటు వాతావరణంలో తేమ ఎక్కువగా ఉంటుంది. ఇలా ఉష్ణోగ్రత ఎక్కువగా వుండి అలాగే ఉష్ణోగ్రత తో పాటు వాతావరణంలో తేమ ఎక్కువగా ఉన్నప్పుడు పశువులు ఒత్తిడికి గురై కొన్ని రకాల వ్యాధులు వచ్చే అవకాశం కలదు కాబట్టి జాగ్రత్తలు తీసుకోవాలి. వర్షాలు పడగానే సాధారణంగా క్రొత్త గడ్డి వస్తది ఈ గడ్డి పెరగటంతో పాటు దోమలు, జోర్రు ఈగలు సంతతి కూడా పెరుగుతుంది. ఈ దోమలు, జోర్రు ఈగలు ద్వారా కొన్ని రకాల వ్యాధులు వ్యాప్తి చెందుతాయి కాబట్టి ఈ సమయంలో పాడి రైతులు బ్యూటాక్స్ లాంటివి పశువుల షెడ్ లో పిచికారి చేయాలి, అలాగే హైటెక్ లాంటి ఇంజెక్షన్ ఇప్పించడం ద్వారా

**వీటిని నివారించవచ్చు.**

తొలకరి వర్షాలు పడినప్పుడు పశువుల కోట్టాలలో నీరు నిల్వ ఉండటం వలన ఆ నీళ్ళల్లో నట్టలు గ్రుడ్లు ఉండే అవకాశం ఉంటది. తొలకరిలో నెమటోడ్స్ ఇన్ఫెక్షన్ ఎక్కువగా ఉంటది కాబట్టి వీటి వలన పశువులలో రక్తహీనత, అలాగే పారుకోవటం వంటివి ఉంటాయి కాబట్టి పశువులకు ఈ నట్టల నివారణ మందును కూడా తాగించాలి. తరువాత ఈ తొలకరి వర్షాలలో హీట్ స్ట్రెస్ , హ్యుమిడిటి స్ట్రెస్ కారణంగా కొన్ని బాక్టీరియా రోగాలు కూడా వచ్చే అవకాశం కలదు. వీటిలో ముఖ్యమైనవి గొంతు వాపు, జబ్బ వాపు, గురక రోగం వచ్చే అవకాశం కలదు, ఎక్కువగా పెద్ద పశువులలో నల్ల పశువులకు వచ్చే అవకాశం కలదు కాబట్టి తొలకరికి ముందే టీకాలు,

**టీకాలు వేయించాలి...**

తొలకరికి ముందే రైతులు షెడ్స్ కురవకుండ జాగ్రత్తలు తీసుకోవాలి అలాగే మురుగు నీరు నిల్వ వుండే గుంటలు ఉంటే వాటిని మట్టితో కప్పాలి.షెడ్ హై లెవెల్ నుండి లో లెవెల్ ఉండేలా చూసుకుంటే ఒకవేళ వర్షం నీరు పడిన నిల్వ వుండకుండా క్రిందికి పోతాయి మరియు క్రిందికి పోయేలా మురుగు కాల్వలు ఏర్పాటు చేసుకోవాలి. ఇలా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవటం ద్వారా రోగాలు రాకుండా చూసుకోవచ్చు. హీట్ స్ట్రెస్,హ్యుమిడిటి స్ట్రెస్ ఉంటది కాబట్టి సమతుల్య ఆహారం అంటే పచ్చి మేత, ఎండు గడ్డి, దాణా, ఖనిజ లవణాలు ఇవ్వడం ద్వారా తొలకరిలో వచ్చే స్ట్రెస్ ని అధిగమించవచ్చు.పశువుల కొట్టాలలో ముఖ్యంగా నీరు నిల్వ ఉండే ప్రదేశం లో పొడి సున్నం చల్లుకోవాలి.

**టీకాలు వేయించేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు :**

- టీకాలు వాతావరణం చల్లగా ఉన్నపపుడు అనగా ఉదయం గాని, సాయంత్రం గాని వేయించాలి.
- వ్యాధిగ్రస్తమైన పశువులకు ఎట్టి పరిస్థితుల్లోనూ టీకాలు వేయించకూడదు, కేవలం ఆరోగ్యవంతమైన పశువులకు మాత్రమే వేయించాలి.
- ఒక టీకా వేసిన 10-15 రోజుల తర్వాత మాత్రమే ఇంకో టీకా వేయించాలి.

## ఈ కోడి మాంసం కిలో 1200 రూపాయలు..!



కరోనా తర్వాత అందరూ ఉద్యోగం కన్నా వ్యాపార చేసుకోవడమే మేలు అన్ని అనుకుంటున్నారు. సొంత గ్రామంలో ఉండి అక్కడే వ్యాపారం చేసుకోవడానికి అందరూ ఇష్ట పడుతున్నారు. గ్రామంలోనే ఉంటూ లక్షల్లో లాభాలిచ్చే బిజినెస్ ఐడియాలతో వ్యాపారం చేయాలి అనుకున్న వారికి కడక్‌నాథ్ కోళ్ల వ్యాపారం మార్కెట్లో ఈ మధ్య కాలంలో బాగా సందడి చేస్తుంది. కడక్‌నాథ్ కోళ్లు నలుపు రంగులో ఉండి, వాటి రక్త మాంసాలు కూడా నల్లగానే ఉంటాయి.కడక్‌నాథ్ కోళ్ళలో కొలెస్టరాల్ తక్కువగా ఉండటం వల్ల హార్ట్, షుగర్ పేషెంట్ల ఈ కోళ్లను తిన్నడం ఆరోగ్యానికి మంచిది. ఈ కడక్‌నాథ్ కోళ్ళలో ఐరన్, ప్రొటీన్లు ఎక్కువగా ఉంటాయి. కడక్‌నాథ్ కోళ్లను తిన్నడం వల్ల శరీరానికి చాలా పోషకాలు లభిస్తాయి. అందువల్ల మార్కెట్లో ఈ కోళ్ళకి మంచి డిమాండ్ ఉంది.మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో కడక్‌నాథ్ కోళ్లను ఎక్కువగా పెంచుతున్నారు. ఈ ప్రాంతాల్లో కోడక్‌నాథ్ కోళ్లను కాలీమాసీ అని అంటారు. ఈ రాష్ట్రాల్లో కోడక్‌నాథ్ కోళ్ళకి మంచి డిమాండ్ ఉండటంతో కృషి విజ్ఞాన కేంద్రాలు కడక్‌నాథ్ కోడి పిల్లలను అందిస్తుంది. ఈ కడక్‌నాథ్ కోళ్లు మధ్యప్రదేశ్‌లోని ఝబువా జిల్లాలో పుట్టడం వల్ల ఆ కడక్‌నాథ్ కోళ్లుకు జిఐ ట్యాగ్ కూడా ఇచ్చారు.

ఈ కడక్‌నాథ్ కోళ్ల వ్యాపారాన్ని మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వాలు సబ్సిడీలు, పథకాలు ఇస్తున్నారు. ఛత్తీస్‌గఢ్‌లో కడక్‌నాథ్ కోళ్ల వ్యాపారానికి 53,000 పెట్టుబడి అవుతుంది. ఈ 53,000 పెట్టుబడిని ప్రభుత్వ అకౌంట్లో డిపాజిట్ చేస్తే, ప్రభుత్వమే 1000 కోడిపిల్లలు, 30 కోళ్ల జాలీ, 6 నెలల పాటు ఉచిత దాణాను ఇచ్చి టీకా, ఆరోగ్య సంరక్షణ బాధ్యతను కూడా ప్రభుత్వమే తీసుకుంటుంది. ఈ కోళ్ల మార్కెటింగ్ కూడా ప్రభుత్వం సహాయం చేస్తుంది.ఒక్క కడక్‌నాథ్ కోడిపిల్ల 70-100 రూపాయలు ఉంటుంది. ఈ కడక్‌నాథ్ కోడి గుడ్డు 20-30 అమ్ముతున్నారు.ఇతర రాష్ట్రలో 1000 కడక్‌నాథ్ కోడిపిల్లలతో వ్యాపారికి షెడ్ నిర్మించడానికి, కేజ్‌లల్లో పెంచడానికి, దాణా, ఇతర ఖర్చులు 4 లక్షలు వరకి పెట్టుబడి అవుతుంది. ఈ కడక్‌నాథ్ కోడిపిల్లలలు మూడు నాలుగు నెలల్లో అమ్ముకోవచ్చు.

ఒక్క కడక్‌నాథ్ కోడి రెండు కిలోల వరకి పెరుగుతుంది. ఒక కిలో కడక్‌నాథ్ కోడి 1000-1200 వరకు మార్కెట్లో అమ్ముతున్నారు. ఈ కోళ్ల వ్యాపారం ఆన్లైన్ ద్వారా కూడా చేస్తున్నారు. ఆన్లైన్లో ఒక కోడి 800 వరకి అమ్ముతున్నారు. 1000 కోడి పిల్లలతో వ్యాపారం చేస్తే 9 లక్షల వరకి లాభాలు వస్తాయి.

## పాడి పరిశ్రమ కలిగిన ప్రతి రైతు తప్పనిసరిగా తెలుసుకోవాల్సిన విషయం ఏమిటంటే? ఛాఫ్ కట్టర్ ప్రాముఖ్యత..

: వ్యవసాయ అనుబంధ రంగాల్లో ప్రథమ స్థానంలో ఉండి రైతుకు చేదోడు వాదోడుగా ఉంటూ ప్రథమ స్థానంలో వున్న లాభసాటి పరిశ్రమ పాడి పరిశ్రమ. ఈ పరిశ్రమ నిర్వహణలో 60-70% వ్యయం ఒక్క పోషణ కే అవుతుంది. పచ్చి మేతలతో పాటు ఎండు గడ్డి, దాణాలను కలిపి అందించగలిగితే పోషణ వ్యయం నియంత్రణలో ఉంటుంది. అయితే చాలా మంది రైతులు పచ్చి గడ్డి , ఎండు గడ్డిని ముక్కలు చేయకుండా డైరెక్ట్ గా అలానే మేత గా ఇస్తారు . దీని వల్ల పశువులు తిన్న దానికంటే వృధా చేసేదే ఎక్కువగా వుంటుంది.

కాండం లావుగా ఉండే మొక్కజొన్న, జొన్న, సజ్జ లాంటి గ్రాసాలను మేపినప్పుడు దాదాపు గా 50% కు పైగా తినకుండా అలానే వదిలేస్తాయి.అలా కాకుండా మేతలను పూర్తీ గా వినియోగించుకోవాలి అంటే వాటిని చిన్న చిన్న ముక్కలుగా అందిచడం వలన పశువులు సులభంగా తినగలుగుతాయి . అంతేకాక మేతలు వృధా కాక నూరు శాతం సద్వినియోగం అవుతాయి .పశు గ్రాసాలను ముక్కలుగా చేయటానికి ఛాఫ్ కట్టర్ అనే పరికరం అందుబాటులో ఉంది. రైతులు తమకున్న పశు సంఖ్యను బట్టి ఈ ఛాఫ్ కట్టర్ ను ఎంపిక చేసుకోవాలి.



ముఖ్యంగా ఈ ఎండుగడ్డి ని పశువుల కి మేత గా వేసినప్పుడు పశువుల కాళ్ళ క్రింద పడి వాటి మలముత్రాలతో కలిసి సుమారు 50% వృధా అయ్యే అవకాశం కలదు అలాగె మొక్కజొన్న లాంటి పచ్చి పశు గ్రాసాలు ముక్కలు చేయకుండా అదే విధంగా పశువుల కి మేత గా వేసినప్పుడు వాటి కాండం గట్టిగా వుండటం వలన అవి సరిగ్గా నెమర వేయకపోవడం వలన వృధా అయ్యే అవకాశం కలదు. కొన్ని సందర్భాలలో నోటి లోపల గాయాలు అయ్యే అవకాశం కూడా ఉంటుంది. అదేవిధంగా పళ్ళు కూడా బలహీన పడే పరిస్థితులు ఉంటాయి.గడ్డి వృధా కాకండా పశువులు మంచిగా తినాలి అంటే ఈ గడ్డిని ఛాఫ్ కట్టర్ ద్వారా ముక్కలగా చేసుకొని పశువులకు మేత గా ఇవ్వాలి. ఎక్కువ మొత్తం లో పశువుల ను పెంచే రైతులు ఈ ఛాఫ్ కట్టర్ ను తప్పని సరిగా వినియోగించాలి.దీనివలన లేబర్ ఖర్చు ఆదా చేయవచ్చు, అలాగె పశు గ్రాసాలు కూడా సమర్ధవతంగా వినియోగించవచ్చు. చిన్న చిన్న ముక్కలుగా చేసి పశువులకు మేత ఇవ్వడం వలన 90% పశు గ్రాసాన్ని సమర్ధవతంగా వినియోగించవచ్చు. ఈ ముక్కలు చేసిన పశు గ్రాసాన్ని పశువులు సులభంగా, ఇష్టంగా, మంచిగా నెమర వేసి తింటాయి. ఇలా తినడం వలన జీర్ణశక్తి ప్రక్రియ మెరుగుపడుతుంది. ఈ ముక్కలు గా చేసిన పశు గ్రాసాన్ని చాలా సులభంగా బస్తాలలో, తక్కువ స్థలంలో నిల్వ చేసుకోవచ్చు. రవాణా కూడా సులభంగా వుంటుంది. ఇలా ముక్కలు చేసి ఇవ్వటం వలన పశువులు కొంచెం ఎక్కువ గా తిని మంచి నాణ్యత కలిగిన పాలను ఇస్తాయి. పాల దిగబడి కూడా పెరుగుతది.